[టైటిల్ సాంగ్: మనిషికి బాధ్యతలు, బరువులు లేని బంగారు రోజులు చదువుకునే రోజులు. అందులోను యౌవన ప్రారంభ దశకూడా కలిసిన కాలేజి రోజులు కమ్మని రోజులు. అందుకనే ఈ రచనకు బంగారు రోజులని పేరు పెట్టాను. రేపు దీన్నే సినిమాగ్గా తీస్తే నిర్మాతలు మరో అచ్చివచ్చే పేరుకోసం వెతుక్కో అక్కర్లేదు. టైటిల్ సాంగ్ భావంకూడా చెప్పేశాను. —రచయిత]

నవల

# బంగారు రోజులు

కనకశర్మ

అవి 1956 కి 1960 కి మధ్య రోజులు. అప్పటి కింకా పల్లెలకు విద్యుత్సరఫరా, పరిశ్రమలకి పవర్ కట్లూ లేవు. అందుకని వీరయ్య చౌదరి ఊళ్లో చీకటి చిక్కగా పరుచుక్కూర్చుంది.

ఎన్నికల్లో బుఱ్ఱ బద్దలయిన హంగుదారుడి భార్య మనసులో భయంలా కరడుకట్టి ఉంది చీకటి. ఎసెంబ్లీ ముందు హరంచేస్తున్న ప్రతిపక్ష సభ్యుడిలా మొండిగా ఉంది చీకటి. అందుకని వీరయ్య చౌదరి పిల్లలందరు చీకటిపడేసరికి ఇల్లు చేరాలని ఆంక్ష పెట్టాడు.

అది అమలుపరచడంకోసం అతను పిల్లలందర్తోను కూచుని రాత్రి ఏడు గంటలకి భోంచేస్తాడు. ఇంటో అందరు ఊరికి కనీసం తమ ఇంటికి కరెంటు కావాలని గొణుస్తూ ఉంటే వచ్చే ఎన్నికలు గెలవగానే తెప్పిస్తానని ఊళ్ళో వాళ్ళకి చెప్పినట్లే ఇంట్లో వాళ్ళకి చెప్పాడు.

ఇంతకు ఆరోజున ఏడు గంటలైనా వీరయ్య చౌదరి భోజనానికి కూర్చోలేదు. అప్పటికింకా బెనర్జి ఇంటికి రాలేదు. బెనర్జి వీరయ్య చౌదరి మూడో కొడుకు, బెనర్జి భోజనానికి ఆలస్యం అవటం పరిపగా ఇ



# వీరయ్య చౌదరి

మూడో రోజు. వీరయ్య చౌదరికి క్రమశిక్షణ అంటే వల్లమాలిన ఇష్టం. అతను అసలు సిసలైన కాంగ్రెసువాడు. స్వాతంత్ర్యోద్యమ సమయంలో నిజంగా జైలుకు వెళ్ళాడు. అప్పుడు తనకి పెద్ద పెద్ద వాళ్ళతో పరిచయం ఏర్పడింది. అతని దేశభక్తి పిల్లల పేర్లలో కూడా కనిపిస్తుంది. పెద్దవాడు గాంధీ, రెండోవాడు నెహ్రూ. మూడోవాడు బెనర్జీ. స్వతంత్రానికి ముందు వీరయ్య చౌదరి నిస్వార్థంగా దేశసేవ చేశాడు. ఆ రోజుల్లో నాయకత్వం అటువంటిది. స్వతంత్రం వచ్చాక ఎన్నికల రాజకీయాల్లో ఆరితేరాడు. ఇప్పటి నాయకత్వం ఇటువంటిది. పంచాయితీ ప్రెసిడెంట్ గిరి చెయ్యి జారిపోకుండా చూసుకుంటున్నాడు. కొడుకుల్ని విద్యార్థి నాయకులుగా తీర్చి దిద్దుకున్నాడు. కెన్నెడీ, నెహ్రూ వంశాలలో లాగా తన వంశంలో కూడా రాజకీయాలు, పదవులు వారసత్వపు ఆస్తిగా ఉండాలని కోర్తాడు. అందుకే రాజకీయాలు కుటుంబ వ్యవహారం చేశాడు.

ఆ రోజు చీకటిపడ్డా బెనర్జీ ఇంటికి రాలేదు. అంతకు ముందు రెండుసార్లు అల్లా బెనర్జీ ఆలస్యం చెయ్యటం, చౌదరి కేకలు వెయ్యటం జరిగింది. ఎప్పుడైనా చౌదరి కేకలు వేస్తే బెనర్జీ ఇకిలిస్తాడు. బెనర్జీ ఇకిలింపు అవతలవాళ్ళకి హేళనలా అనిపిస్తుంది. ఆ కారణంచేత స్కూల్లో కొత్త మేష్టరు వచ్చి, ఆ కొత్త మేష్టరు బెనర్జీ క్లాసుకు వచ్చినప్పుడల్లా బెనర్జీ శిక్ష పొందుతూ వచ్చాడు. చిన్నప్పుడు బలెక్కడం. పెద్దయ్యాక ఇంపోజిషన్లు వ్రాయటం లాంటివి చౌదరికి కొన్ని పాత వాసనలు పోలేదు. అందుకని పిల్లల్ని కోప్పడ్డ మేష్టరని కోప్పడక గౌరవంగా చూసేవాడు. ఇంతకు ఆ రోజు బెనర్జీ రాలేదు. గాంధీ నెహ్రూ వచ్చేశారు.

చౌదరి, గాంధీ, నెహ్రూ వీధరుగు మీద మౌనంగా కూర్చున్నారు. మాట్లాడటానికి ఏమి లేదు. ఎన్నికలు రెండు మూడేళ్ళ దాకా రావు. ఎన్నికలు వచ్చినప్పుడు చౌదరి ఇంటికి పెళ్ళికళ వచ్చేస్తుంది. అందరు కూర్చుని ప్రతిపక్షం వాళ్ళని చిత్తుచేయటానికి ఎత్తులాలోచిస్తారు. బెనర్జీ ఇకిలిస్తూ కూర్చుంటాడు. బెనర్జీని చూస్తే, చౌదరికి బెంగ. వీడికి చదువు అబ్బుతోందేమో అని అబ్బురపడ్డాడు. గాంధీ రెండేళ్ళ బియ్యే అయిదేళ్ళలో అయిందనిపించి చదువు నా పట్టాన వదిలేసి ఎన్నికల్లో నెగ్గి ఎమ్మెల్యే అయ్యాడు. అతనంటే ఆ ఊరి చుట్టుపట్ల బాలా గురి ఉంది. ఉపన్యాసాలు అవి బాగా ఇస్తాడు. ప్రమాదం లేని సమయాలలో ఉద్యమాలకి ముందుండి నడిపిస్తాడు. అతనెప్పుడో మంత్రి అవుతాడని అప్పుడే చుట్టుపట్ల గ్రామాలకీ, హైస్కూళ్ళు, ఆస్పత్రులు వస్తాయని అందరు నమ్ముతారు. అతను ఎమ్మెల్యే అవగానే ముందర దేరా సినిమా వచ్చింది.

"చిన్నాడింకా రాలేదు. వెధవకి భయం లేకుండా పోతోంది" అని విసుక్కున్నాడు వీరయ్య. "అవును నాన్నా" అని వంత పాడాడు నెహ్రూ. నెహ్రూకి బెనర్జీ అంటే చిన్నచూపు.

నెహ్రూకి జీవితంమీద–అందులోను–రాజకీయ జీవితంమీద కొన్ని నిర్దిష్టమైన అభిప్రాయాలున్నాయి. చదువు ఎంత తక్కువ అబ్బితే అంత పెద్ద పదవులు పొందవచ్చునని, చదువు బాగా వంటబట్టేవాడికి రాజకీయాలు వంటబట్టవని, అందుకని రాజకీయాల్లో పైకి రావలనుకున్నవాళ్ళు చదువులో వెనకబడాలని. ఇలాంటివే మరికొన్ని అభిప్రాయాలున్నాయి. బెనర్జీకి చదువు వంటబట్టింది. అందుకని ఆ కుటుంబంలో తప్పు పుట్టాడని నెహ్రూ నమ్మాడు. నెహ్రూ ప్రయత్నంమీద బియ్యే రెండుసార్లు తప్పి యూనివర్సిటీలో మూడేళ్ళలా చదువుతున్నాడు. నెహ్రూకి తన పేరే పెట్టుకుని దేశం ఏలుతున్న జవహర్‌లాల్ లా చదవటంవల్ల లా అంటే మాత్రం కొంచెం గౌరవం ఉంది. కాని లెక్కలు, సైన్సు అంటే మాత్రం గౌరవం లేదు. బెనర్జీ ఎమ్. పి. సి. తీసుకున్నాడు. పైగా ఫస్టు క్లాసులో పాస్ అయ్యాడు. గ్రూపులో మంచి మార్కులు వచ్చాయి. నెహ్రూకి తన కళ్లాంటి తమ్ముడుండటం నచ్చలేదు. మంచి మార్కుల్తో పాసయ్యేవాడు పనెలా చేస్తాడు? ఎలా చేయిస్తాడు? పనేలైనా చేయించనివాడు రాజకీయనాయకుడెల్లా అవుతాడు? బెనర్జీకివన్నీ చేతకావు అనే నిర్ణయానికి నెహ్రూ ఎప్పుడో వచ్చాడు. ఐతే నెహ్రూకి అర్థంకాని విషయాలు బెనర్జీకి, తండ్రి చౌదరి అన్నా భయం లేకపోవడం. తండ్రి ఏమన్నా అంటే నిశ్చింతగా ఇకిలించగలగడం. తల్లికి బెనర్జీ అంటే ఇష్టం. అందుకే నాన్న వాడినేమీ అనడు అనుకుంటాడు నెహ్రూ.


చౌదరి మరోసారి 'చిన్నోడింకా రాలేదు' అనుకుంటుండగా బెనర్జీ వచ్చాడు.

"ఏరా? ఎక్కడ తగలడ్డావింత సేపు?" అంటూ వీరయ్య చౌదరి గద్దించాడు.

"నేనే తీసుకెళ్ళాను బావా" అంటూ గుమ్మంలో నీడలా నిలబడివున్న రామయ్య చౌదరి అన్నాడు.

"నీకు మరేం పనుందిలే అల్లుడిని వెంటేసుకు తిప్పటం తప్ప" అని విసుక్కున్నాడు వీరయ్య చౌదరి.

"నీ పనుక్కేంగాని, ఇవాళ మాపల్లెలో మీటింగ్ అయింది. అందులో వాళ్ళ కామందులందర్ని కలిపి తిడుతుంటే మనవాడు ధైర్యంగా మైకిటుకుని జవాబు చెప్పాడు. ఆ ధైర్యం చూస్తుంటే నీ చిన్నతనం గుర్తొచ్చింది బావా." అని రామయ్య కాస ఉబ్బేశాడు. అందరు బెనర్జీకేసి చూశారు. బెనర్జీ ఇకిలించాడు. రామయ్య చౌదరి "నే వెళ్తా బావా, ఆలస్యం అయితే



# బెనర్జీ

నీ చెల్లెలు అన్నం పెట్టదు" అన్నాడు లేచి నిలబడి.

"నేను అసలు అన్నం పెట్టడమే ఉండగా నీలాగే మా చిన్నోణ్ణి కూడా ఎందుకు పనికి రాకుండా తయారు చేస్తున్నావ్" అన్నాడు వీరయ్యచౌదరి.

"నేను చెప్తున్నాను గుర్తుంచుకో. బెనర్జి నీ కొడుకు లందరోకి తెలివైనవాడు. మీలా చచ్చు, పుచ్చు రాజకీయాల్లో వేలెట్టడు. కేంద్రంలో చేపడ్తాడు. ఘరానా రాజకీయాల్లో ఉంటాడు. దానికి మీ కెవరికీ తాహతులేదు. అందుకని మీకు బెనర్జి గొప్పతనం తెలియదు" అంటూ రామయ్యచౌదరి కదిలాడు.

వీరయ్య చౌదరి రామయ్య చౌదరి పింతల్లికి అలుడు. అందుకని రామయ్య చౌదరి. వీరయ్య చౌదరికి బామ్మర్ది వరస. రామయ్య చౌదరి స్వతంత్రం వచ్చాకే రాజకీయాలో దిగాడు. ఈ రెండు కారణాలచేత వీరయ్య చౌదరికి, రామయ్యచౌదరి అంటే లోకువ. వీరయ్య చౌదరి గాంధి చక్రం తిప్పుతున్నారు కనుక రామయ్య చౌదరి పదవులకెగబడలేదు. వడ్డించేవాడు మనవాడే కదా అని నిబ్బరంగా ఉన్నాడు. పదవిలేని వాడుపనికిరానివాడికిందేలెక్క అనిఅందుకని అట్లాంటి రామయ్య చౌదరితో తిరిగి బెనర్జి పనికిరాకుండాపోతున్నాడని వీరయ్య చౌదరి బయటికి అంటూ ఉంటాడు. నిజానికి రామయ్య చౌదరి అతగాడికి కుడిభుజం. ఇతని సహాయం లేకుండా అతను పదవిలో ఉండలేడు.

రామయ్య చౌదరికి కేంద్రం మీద దృష్టి ఉంది. కేంద్రంలో నెగ్గుకురావటానికి చచ్చు రాజకీయాల్లో నెగ్గుకు రావటానికి పనికొచ్చే చిట్కాలు పని చెయ్యవు. దానికి స్వతోముఖమైన ప్రతిభ కావాలి. అది బెనర్జి దగ్గర ఉంది అని రామయ్య అభిప్రాయం. "సంతోషించాం" అన్న వీరయ్య చౌదరి మాటలు విని మరీ కదిలాడు రామయ్య చౌదరి.

వీరయ్య చౌదరి కొడుకులతో భోజనానికి కూర్చున్నాడు. పంక్తికి మొదట్లో చౌదరి. ఆ పక్కన గంధి, అతగాడి పక్కన నెహ్రూ కూర్చున్నారు. తల్లి వడ్డనకి వచ్చి "చిన్నోడా" అని పిల్చింది. ఖాళీ విస్తరిలో ఆమె అన్నం వడ్డించదు. బెనర్జి వడ్డిస్తేగాని రాడు. కుక్కపిల్లతో ఆడుకుంటూ కూర్చుంటాడు. తల్లి పిలిచాక ఆలస్యంగా వచ్చి చివర పీటమీద కూర్చుని "గోంగూర" అన్నాడు. పూట పూట గోంగూర వేసేగాని భోంచెయ్యడు. ఆ గోంగూర అడగటంలో తను ఆలస్యంగా వచ్చాననిగాని, తనకోసం అందరు ఎదురు





చూస్తున్నారన్న గుర్తింపు లేదు. క్షమాపణ ధోరణ అసలేలేదు. "గోంగూర" అన్న మాట అన్నాక అందరికేసి చూసి ఇకిలించాడు. ఆ ఇకిలింపు చూస్తే నెహ్రూకి మండుకొచ్చింది. తల్లికి ప్రేమ ముంచుకు వచ్చింది. ఆ ఇకిలింపే వయస్సుతోపాటు చిరునవ్వుగా మారుతుందని. కేంద్రంకి పోయేవాళ్ళకి చిరునవ్వు ముఖ్యమని రామయ్యచౌదరి అభిప్రాయం. నవ్వగలగటం. అమాయకత్వానికి చిహ్నమని తన కొడుకు అమాయకుడని తల్లి అభిప్రాయం తండ్రి పెద్ద అన్నయ్య వాళ్ళ అభిప్రాయాలు తేల్చి చెప్పరు. రాజకీయాలో అభిప్రాయాలు తేల్చి చెప్పకపోడం అలవాటై, వాళ్ళు ఇంటి విషయాల్లో కూడా మౌనంగా ఉంటారు. బెనర్జి ఇకిలించి తన పనిపూర్తయిందని ఇంక చెయ్యటానికి ఏమి లేదన్నట్టు తల వంచుకుని భోంచెయ్యటం మొదలు పెట్టాడు.

ఉన్నట్టుండి వీరయ్య చౌదరి "ఏం చదువుతావురా ఈపైన చిన్నోడా?" అని ప్రశ్నించాడు. చిన్నోడు సరిగ్గా ఆ సమయంలో. గోంగూర కలిపిన ముద్ద ముందర నోట్లో పెట్టుకుని ఆ పైన ఉల్లిపాయ కొరకాలా లేక ఉల్లిపాయ ముందరకొరికి ఆ తరువాత ముద్ద నోట్లో పెట్టుకోవాలా అని ఆలోచిస్తున్నాడు. నిజానికి ఆ క్రితం ముద్దకి, దాని ముందర ముద్దకికూడా ఇదే ఆలోచించాడు, అతను ఏదో ఒకటి ఆలోచిస్తూ భోంచేస్తాడు. అందుకని అయ్యతో కూర్చున్నవాడు అమ్మతో లేస్తాడు. తండ్రి ప్రశ్న అడగటంతో బెనర్జి ఆలోచనలో పడ్డాడు. ముద్దముందర జవాబు చెప్పటమా? ముందు ముద్ద నోట్లో పెట్టుకుని తరువాత జవాబు చెప్పటమా, అని. ఎందుకైనా మంచిది ముందర చేతిలో ఉన్న పని పూర్తి చేద్దాం అని నోట్లో ముద్దపెట్టుకుని ఆ పైన ఉల్లిపాయ కొరికి ఆపైన జవాబిస్తామని ప్రయత్నించాడు. సాధ్యపడలేదు. కొడుకు ఆలోచిస్తున్నాడు అనుకున్నాడు తండ్రి. ఆలోచిస్తున్న మాటైతే నిజమేకాని ఆలోచిస్తున్నదానికి, తండ్రి అడిగినదానికి సంబంధం లేదు.

"ఇంజనీరింగ్ చదువుతాను" అన్నాడు తాపీగా బెనర్జి.

"ఇంజనీరింగా?" అని పెద్దలు ముగ్గురు ఆశ్చర్యపోయారు.

"ఏం నాకు మంచి మార్కులు వచ్చాయి. మంచి మార్కులు వచ్చిన వాళ్ళకి రికమెండేషన్లు లేకుండా ఇంజనీరింగ్ సీటొస్తాయి. మా ఫ్రెండ్ విశ్వనాధం కూడా ఇంజనీరింగే చదువుతాడుట" అని చెప్పదల్చుకున్నది చెప్పి మళ్ళీ దృష్టి భోజనంమీదకు మరల్చాడు అతని దృష్టిలో అప్పుడు బెండకాయ కూర మాత్రమే ఉంది.



"ఏ ఊళ్ళో చదువుతావురా చిన్నోడా?" అని అడిగాడు తండ్రి తెప్పరిల్లాక.

"విశాఖపట్నంలో" అని జవాబిచ్చాడు బెనర్జి.

నెహ్రూ కంగారు పడ్డాడు. ఈ బెనర్జి గాడిని వెంటేసుకుని విశాఖపట్నం వెళ్తే తను నవ్వులపాలవుతాడు. విశాఖపట్నంలో చదువు చాలా డిగ్నిఫైడ్ చదువు. వీడిదంతా హైస్కూలి కుర్రాడితత్వం. నిజానికి ఇంటర్మీడియేటు పాస్ అయినా వీడికి కుర్రతనం పోలేదు అనుకున్నాడు నెహ్రూ. నెహ్రూ తనకి విశాఖపట్నంలో చాలా పరువుందని నమ్ముతాడు. తనే సరిగా కాలు నిలదొక్కుకోలేకపోతున్న విశాఖపట్నం వాతావరణంలో తమ్ముడేం నెగ్గుకొస్తాడని విశాఖపట్నం వస్తానంటున్నాడో, అనుకున్నాడు.

నెహ్రూకి బెనర్జితో కలిసి విశాఖపట్నం ప్రయాణం అవక తప్పలేదు. బెనర్జికి ఇంజినీరింగులో సీటువచ్చింది రైలెక్కిన దగ్గర్నుంచి బెనర్జి చందమామ చదవటంలో మునిగిపోయాడు. రైలు తునిలో ఆగింది. "సామాన్లుచూస్తూ ఉండు" అని నెహ్రూ దిగి ఆడవాళ్ళ పెట్టెలకేసి నడిచాడు. మరి కాస్సేపటికి నల్లగా, పొడుగ్గా, సన్నగా వున్న ఓ అబ్బాయి సిగరెట్టు కాలుస్తూ వచ్చి బెనర్జి దగ్గర ఖాళీగా వున్న సీట్లో సామాన్లు సర్దిం చేసి బెనర్జితో 'సామాన్లు చూస్తూ ఉండండి' అని చెప్పి సిగరెట్లు కొనుక్కోటానికి దిగాడు. మరి కాస్సేపటికి ఘరో బుంగ మీసాల మనిషి వచ్చి సిగరెట్లు కొనుక్కోడానికి వెళ్ళిన అబ్బాయి సామాన్లు సీట్లోంచి తీసి క్రింద పెట్టి న్యూస్ పేపర్ తో సీటు తుడుచుకుని కూర్చున్నాడు. బెనర్జి ఒకసారి చందమామలోంచి తలెత్తి చూశాడు. సిగరెట్ల అబ్బాయి సామాన్లకేం ప్రమాదం లేదని, అవి సురక్షితంగా ఉన్నాయని గుర్తించి ఘుళ్ళీ రాక్షసుడు రాజకుమారుడిని ఏం చేశాడో తెల్సుకోడంలో మునిగి పోయాడు.

ఇంతలో సిగరెట్ల అబ్బాయి సిగరెట్లతో సహా వచ్చి పరిస్థితి చూశాడు. సామాన్లయితే ఉన్నాయిగాని సీటులేదు బుంగమీసాలాయన కూర్చుని ఉన్నాడు. "ఇది నా సీటండి" అన్నాడు కోపంగా సిగరెట్లబ్బాయి. బుంగ మీసాలాయన్తో.

"మరి నువ్వెందుకు కూర్చోలేదు?" అని అడిగాడు బుంగమీసాలాయన.

"మీరు కూర్చున్నారు కనుక"

"నీ సీటయితే నేనెందుకూర్చుంటాను."

"అదే అడుగుతున్నాను."

"ఏది అడుగుతున్నావ్?"

"మీరు నా సీట్లో ఎందుకూర్చున్నారని"

"నీ సీటయితే నేనెందుకూర్చుంటాను?"

సంభాషణ మొదటికి వచ్చింది. సిగరెట్ల అబ్బాయి గొంతు పెంచాడు. బెనర్జీకి రాక్షసుడికీ, రాజకుమారుడికి జరుగుతున్న యుద్ధం కంటే బుంగమీసాలాయనకి, సిగరెట్ల అబ్బాయికి జరుగుతున్న వాగ్యుద్ధమే బాగున్నట్టు అనిపించి తలెత్తాడు. సరిగా అదే సమయంలో సిగరెట్ల అబ్బాయి దృష్టి బెనర్జిమీద పడింది.

"ఏమండి మిమ్మల్ని సామాన్లుచూస్తూ ఉండమని చెప్పాను గదండీ?" అన్నాడు బెనర్జితో.

"సామాన్లు పోయాయా అండీ?" అని తిరిగి ప్రశ్నించాడు బెనర్జి కంగారుగా.

సిగరెట్ల అబ్బాయి తల పట్టుకున్నాడు.

"ఏమండి పోయాయా?" మరోసారి బెనర్జి అడిగాడు.

"పోలేదు. థాంక్స్" అన్నాడా అబ్బాయి విసురుగా.

"పోన్లెండి పోయాయేమో పాపం ఈయన నాకు సామాను అప్పచెప్పే సామాను పోయాయేం కర్మరా బాబూ అనుకుంటున్నాను. పోలేదంటే మనస్సు కుదుట పడింది. మరి నిలబడ్డారేం కూర్చోండి" అన్నాడు బెనర్జి ఆదరంగా.

సిగరెట్ల అబ్బాయి "ఈయన నా సీటో కూర్చున్నాడు" అని బుంగమీసా లాయనను ఉద్దేశించి అనబోయి అది తన సీటైతే ఆయనెందు కూర్చున్నాడో ఆయనకి చెప్పాల్సి రావచ్చునని జంకి "అబ్బే నాకు నిలబడటం చాలా సరదా. ఒకొక్కప్పుడు క్రికెట మాచ్ ఆడుతుంటే, ముఖ్యంగా టీమ్‌నిండా పెద్దవాళ్ళ మేనల్లుళ్ళు బౌలర్లుగా ఉన్నప్పుడు రోజంతా ఫీల్డ్ చేస్తూ నిలబడటం నాకు అలవాటు. పైగా అలవాటు తప్పుతుందని రైళ్ళలోకూడా నిలబడతాను" అన్నాడు.

"మరిందాక ఇది నీ సీటనీ, ఇక్కడ కూర్చుంటానని అన్నావేం?" బుంగమీసాలాయన కల్పించుకున్నాడు.

"నేనలా అనలేదు" అని మాట తప్పించబోయాడు సిగరెట్ల అబ్బాయి.

"నువ్వలా అనకపోతే నేనెందుకలా విన్నాను" అని తిరిగి ప్రశ్నించాడు బుంగమీసాలాయన.

"భగవంతుడా," అని దేవుడిని తల్చుకున్నాడు సిగరెట్ల అబ్బాయి. ఇంతలో దేవుడిలా వచ్చాడు నెహ్రూ. వస్తూనే "ఏరా, సుబ్బారెడ్డీ, నువ్వు ఇవాళే ఈ పెట్టెలో నే వస్తున్నావా?" అంటూ పలకరించాడు,




ఆపైన తన సీటుకోసం చూసుకున్నాడు. అది ఖాళీగా లేదు అందులో ఓ బుంగమీసాలాయన కూర్చుని ఉన్నాడు. నెహ్రూ ఆయన్తో:

"ఇది నా సీటండి" అన్నాడు.

"అయితే మరి నువ్వెందుకు కూర్చోలేదు?" అని అడిగాడు ఆయన. సుబ్బారెడ్డి ఆ లైనాఫ్ ఆర్గ్యుమెంటు లాభంలేదన్నట్టు నెహ్రూకేసి చూశాడు. నెహ్రూ అటుకేసి చూడలేదు.

"మీరు కూర్చున్నారు కనుక"

నీ సీట్లో నువ్వు కూర్చోక నేనెందుకూర్చున్నాను"

"నేను బయటకు వెళ్ళానుకనుక."

"నువ్వు నీ సీట్లో కూర్చోకి బయటకెందుకు వెళ్ళావ్?"

"పనుండి"

"మరెందుకొచ్చావ్?"

"పనైంది కనుక"

"మరెందుకూర్చోవ్?"

"మీరు కూర్చున్నారు కనుక"

"నీ సీట్లో నేనెందుకూర్చుంటాను?"

నెహ్రూ తలపట్టుకున్నాడు. బెనర్జికేసి చూశాడా పైన ఇంతసేపు సీరియస్‌గా ఆర్గ్యుమెంటును వంటున్న బెనర్జి. అన్నను చూడగానే ఆనందం ప్రకటిస్తూ ఇకిలించాడు నెహ్రూకి వళ్ళు మండిపోయింది. "నిన్ను నాసీటు చూస్తూ ఉండమని చెప్పలేదుట్రా?" అని అరిచాడు.

---

* కొత్తగా చిత్ర లేఖనం నేర్చుకునే వారు. ముందర పేరుపొందిన చిత్రకారుల చిత్రాల నకళ్ళు గియటం అభ్యాసంలో ఒక భాగంగా పెట్టుకుంటారు. రాచకొండ విశ్వనాథశాస్త్రిగారు మరోచోట నడిపిన సంభాషణను అనుకరించి, ఇక్కడ వ్రాయటం అటువంటి గౌరవంతో చేసిన పని అని మనవిచేస్తున్నాను.


"నువ్వు ఇతన్నే చూస్తూ ఉంటున్నావ్" బాగుంది ఇది నీ పటని తెలియక నేను నా సామాను పెట్టి సిగరెట్లకోసం వెళ్ళాను. నా సామాను తీసేసి ఈ పెద మనిషి కూర్చున్నాడు. పైగా మన్నే "పసిపైతే నేనెందుకూర్చుంటాను" అని అడుగుతాడు. ఇంతకూ ఈ తమ్ముడు నీకేమైనా అవుతాడా మావా" అని ప్రశ్నించాడు సుబ్బారెడ్డి.


సరిగ్గా ఇల్లాంటి పరిస్థితులేమవుతాయనే నెహ్రూ భయపడాడు. బెనర్జీ తన తమ్ముడని చెప్పుకోక తప్పని పరిస్థితులు చాలా భయంకరమైనవి తన పరువేంకావాలి! కేంద్రంలో ప్రధాని నెహ్రూ అడ్డమైన వాళ్ళని కాంగ్రెసువాళ్ళుగా ఒప్పుకుని బాధపడ్డట్టుగా తను బాధపడాలి.

"మా తమ్ముడే మావా!" అన్నాడు సిగ్గుగా తల వంచుకుని. బెనర్జీ అన్నకి కోపం వచ్చిందని తెలిసి తల వంచుకొని చందమామ చదవటంలో మునిగిపోయాడు

రైలు నెమ్మదిగా విశాఖపట్నం చేరింది.

ఇంజినీరింగ్ విద్యార్థులకింకా హాస్టల్స్ కటలేదు. నిజానికి అప్పటికింకా కాలేజీయే కట్టలేదు. మేష్టర్లుకూడా ఎంతోమంది లేరు. మొత్తం ఎంతోమంది లేరుకదా అని మెయిన్ హాస్టల్లోనే వీళ్ళని సర్దుకోమన్నారు. బెనర్జీ వాళ్ళకి సీనియర్స్ వున్నారు. ఆ సీనియర్స్‌కి బెనర్జీ వాళ్ళు జూనియర్స్. చిన్నవాళ్ళెప్పుడు పెద్దవాళ్ళ మాట వినాలి! వినడం వినకపోవడం జూనియర్స్‌కి వదిలేయటం కంటే వినేటట్టు భయపెటడం మంచి పద్ధతి. అందుకని సీనియర్స్. కాస్త జూనియర్స్‌కి భయం చెప్దామని ఆలోచించారు రాగింగ్ లేకపోతే ఇంజినీరింగ్ కాలేజీలు పాడైపోవూ!



మైసూరు బృందావన్ గార్డెన్స్

ఫొటో : కె. కుసుమ మోహనరావు, విజయవాడ

వాళ్ళల్లో అప్పారావు అనే శాలీకి మేషరు వేషం వేసి జూనియర్స్ ఉంటున్న రూములన్నింటికి తీసుకు వెళ్ళారు. ఆ కుహనా ఉపాధ్యాయుడు ఇంజినీరింగ్ విద్యార్థులు ఎల్లా మసులుకోవాలో అందరికి బోధించాడు. అతగాడు వెళ్ళిపోయాక సీనియర్స్ వెళ్ళి అతనికి చాలా కోపం అని అతనికి కనిపించిన చోటల్లా విష్ చెయ్యకపోతే నరసింహస్వామిలాగా ఉగ్రుడైపోతాడని భయపెట్టారు. కొత్తవాళ్ళు నమ్మారు. మర్నాడంతావాళ్ళు అప్పారావుకి నమస్కారాలు పెడుతూనే ఉన్నారు.

అంతవరకు కార్యక్రమం ప్రమాదకరం కాకుండా జరిగింది. ఆ సామంత్రానికి ఉత్సాహం పుంజుకుని సీనియరు కుర్రాళ్ళని మేష్టర్లకి భయపడితే చాలదని సీనియర్లకికూడా భయపడాలని చెప్పినమాట వినకపోతే చమడాలెక్కదీస్తామని భయపెట్టారు. పరిగెత్తినవాళ్ళ వెంటపడి పట్టుకుని చన్నీళ్ళు పోశారు. పేడనీళ్ళు జల్లారు. రైస్తలో నిలబెట్టి పది గంటలు దాటాక చొక్కాలు విప్పించి మార్చ్ చేయించారు. పచ్చి మిరపకాయలు కొరికించారు. జూనియరు. పెద్దవాళ్ళని కష్టపెట్టడం ఎందుకని సీనియర్లు చెప్పిన పన్ని చేశారు. చెయ్యలేని ఒకరిద్దరు చదువు మానుకుని షట్టిళ్ళకు వెళ్ళిపోయారు.

ఇదేదో సరదాగా ఉందని పెద్దగా పనీపాటలేని కొందరు 'లా' విద్యార్థులు ఇంజనీరింగ్ సీనియర్లతో చేరి రాగింగ్‌లో ఉత్సాహంగా పాల్గోటం మొదలుపెట్టారు. అలాంటి గుంపొకటి బెనర్జీ, విశ్వనాథం ఉంటున్న గదికి వచ్చింది. వాళ్ళను చూడగానే బెనర్జీ ఇకిలించాడు. విశ్వనాథంకి వళ్ళు మండింది. బెనర్జీతో చిన్నప్పటినుంచి పరిచయమున్న విశ్వనాథంకి బెనర్జీ ఇకిలింపు కొత్తకాదు. అయినా ఆరోజు వళ్లు మండింది. ఏమిటి సమయం సందర్భం లేకుండా ఈ నవ్వు అనిపించి మొహం చిట్లించాడు.

ఆ గుంపు లోపలికి తోసుకువచ్చింది. అందులో సర్కస్‌లో పులులాడించే వాడిలా ఒకడు బెత్తం పుచ్చుకున్నాడు. విశ్వనాథం. బెనర్జీలను ఉద్దేశించి "నిలబడండి" అన్నాడు. ఇద్దరు నిలబడ్డారు. నిలబడ్డాక వచ్చిన వాళ్ళందరికేసి తరుబడిగా చూసి ఆ పైన బెనర్జీ ఇకిలించాడు. వచ్చిన వాళ్ళకది కొత్త అనుభవం. వాళ్ళను చూసి భయపడ్డవాళ్ళే గాని హేళనగా నవ్వినవాళ్ళు లేరు. అందుకని ఆ బెత్తం అబ్బాయి అనుచరుల్ని ఉద్దేశించి "ఆ సినిమా పుస్తకం తియ్యండ్రా" అన్నాడు. వాళ్లు తెరిచారు. అందులో హిడింబిలాంటి ఆడమనిషి బొమ్మ ఉంది.

"ఈ బొటిక ఎల్లాఉంది తమ్ముడూ" అని అడిగాడు బెత్తం అబ్బాయి. బెనర్జీ నవ్వాడు.

"అంటే నీ కిష్టమా?" అని ప్రశ్నిం

చాడు. అవును అన్నట్టు తలాడించాడు బెనర్జీ. నిజానికి ఆ తార అంటే బెనర్జీకి చాలా ఇష్టం. చాలా అద్భుతంగా నటిస్తుంది ఆవిడ వేసిన సినిమాలన్నీ చూస్తూ ఉంటాడు.

"మరి పెళ్ళిచేసుకుంటావా?" అని అడిగాడు బెత్తం అబ్బాయి ఈసారి బెనర్జీ ఆశ్చర్యపోయాడు.

"ఏం చెప్పు పెళ్ళిచేసుకుంటావా?" అని తిరిగి ప్రశ్నించాడు బెత్తం ఆడిస్తూ.

అతగాడడిగిన ప్రశ్న బెనర్జీకి గిలిగింతలు పెట్టింది. ఇకిలించాడు. నోరంతా తెరిచి ఇకిలించాడు.

"చేసుకుంటావన్న మాట. అయితే ముద్దు పెట్టుకో!" ఆజ్ఞాపించాడు గుంపులో ఇంకొకడు ఆ బొమ్మ తెచ్చి బెనర్జీ నోటికి తగిలేలాగా అంటించాడు అందరు గొల్లుమన్నారు. బెనర్జీ ముంద కాయ్యబారిపోయాడు. ఆ పైన అదేదో పెద్ద జోక్‌లాగా ఇకిలించాడు.

ఆ గుంపు బెనర్జీని వదిలిపెట్టి విశ్వనాథం కేసి తిరిగారు. "పడుకో" అన్నాడు బెత్తం అబ్బాయి.

"పడుకోను" అని విసురుగా జవాబిచ్చాడు విశ్వనాథం.

వళ్ళు కొవ్వెక్కిందా?" గుంపులో ఎవరో అడిగారు.

"ఎందుకు పడుకోవు?" అని అడిగాడు బెత్తం అబ్బాయి.

"అడ్డమైన వాళ్లు చెప్పిన పనులు నేనెందుకు చెయ్యాలి?"

ఇందులో అడ్డమైన వాళెవరు, పలువైన వాళ్ళెవరు."

"అడ్డమైన వాళ్ళు, 'లా' వాళ్ళు. చెట్టుకింద ప్లీడర్లు. పలువైన వాళ్ళు ఇంజనీరింగ్ వాళ్ళు. లా వాళ్ళకిక్కడేం పని?" కావాలంటే పోయి మీ జూనియర్స్‌ని రాగ్ చేసుకోండి. మీ ప్రొఫెసర్‌గారు తిడ్తారని భయమైతే గాజుల్తొడుక్కుని కూర్చోండి అంతేగాని చెట్టుకింద ప్లీడర్లంతా వచ్చి మమ్మల్ని రాగ్ చేస్తే ఊరుకునేది లేదు.' అని నిర్భయంగా జవాబు చెప్పాడు. వచ్చిన వాళ్ళలో ఇంజనీరింగ్ సీనియర్లు ఆలోచించారు. వాళ్ళకి విశ్వనాథం చెప్పింది సబబుగానే ఉంది అందుకని "ఒరేయ్ రాజూ! నువ్వు వెళ్ళిపోరా!" అన్నారు. బెత్తం అబ్బాయితో.

"మరి ఈ 'లా' వాళ్ళు మనతో జేరాక రాగింగ్ అసహ్యంగా తయారయింది' అన్నాడు మరొకడు.

రాజు గాలి ఎదురు తిరిగింది అని గ్రహించాడు. "పోతాను లెండ్రా! పెంటల్దొర్లూ," అంటూ వెళ్ళిపోయాడు. పర్వే చేసేటప్పుడు పెట్టుకునే కార్కు హాట్‌లవల్ల ఆ పేరు ఇంజనీరింగ్ విద్యార్థులకి 'లా' వాళ్ళు పెట్టారు సరిగ్గా అదే రోజున విద్యార్థులు "చెట్టుకిందవాళ్ళు" "పెంటల్దొరలు" అంటూ రెండు గుంపులుగా విడిపోయారు.

## "పెంటల్దొరలు"

## "చెట్టుకిందవాళ్ళు"

## 4

తరువాత వచ్చిన ఎన్నికల్లో ఈ రెండు సంఘాల్ని డి. యస్. యు, ఎస్. ఎఫ్. లతో పాటు విద్యార్థులు గుర్తించటం నేర్చుకున్నారు. అని పి. టి. డి, సి. కె. పి. లు ఎన్నికలో నెగ్గాలంటే రెండు గుంపుల సహాయం కావాలి. రాజు స్టూడెంట్ యూనియన్‌కి సెక్రెటరిగా పోటి చేశాడు. అయితే పి. టి. డి. ల సహాయం కోరలేదు. వాళ్ళంటే అతనికి కోపం. అందుకని మొదటి సంవత్సరం ఆనర్స్ చదువుతున్న వాళ్ళల్లో ఒకడిని జాయింట్ సెక్రెటరీగా ఉండమని అడిగాడు.

ఆ యేడు సుబ్బారెడ్డకూడా సెక్రెటరీగా పోటీచెయ్యాదల్చుకున్నాడు. అయితే రాజులా పౌరుషానికిపోయి వివేకాన్ని పోగొట్టుకోలేదు. ముందర విశ్వనాథాన్ని జాయింట్ సెక్రెటరిగా ఉండమని అడుగుదామనుకున్నాడు. కాని అప్పుడు సి. కె. పి. వాళ్ళెవరు తనకి ఓటు వెయ్యరు. అందుకని ఎవరినడగాలా అని ఆలోచించాడు. పోనీ బెనర్జీని అడిగితే అతనెవరో యూనివర్శిటీలో అందరికీ తెలుసు. రాజకీయాలు వంటబట్టించుకున్న వంశంలోంచి వచ్చాడు కాని రైలో పీటు చూస్తూ ఉండమని చెప్పే పరమానందయ్య శిష్యుడిలా చూస్తూ ఊరుకున్న బెనర్జీని ఆహ్వానించటం తెలివైన పనేనా? అని ఆలోచించాడు. ఓట్లు సంపాదించగలిగే వెట్టివాడు తనవైపు ఉంటె తను గెలవటమేకాక. గెలిచాక తన అధికారానికి ఎదురుండదు. ఇవన్ని ఆలోచించి బెనర్జీని తనతో పాటు పోటీ చెయ్యమని పిలిచాడు.

అది అందర్నీ ఆశ్చర్యపరిచింది.

లా వాళ్ళు ఇష్టపడ్డుతున్నా రన్నారు. లా వాళ్ళు వాళ్ళకి కి తెలుసుకుని భయపడ్డారన్నారు. అనడం ఏమన్నా అందరూ ఆశ్చర్యపోయారు. ఆనందించారు. అందరికంటె ఆశ్చర్యపోయింది వెంకట్రావు. అతను లా ఎసోసియేషన్‌కి వాళ్ళ కాన్‌స్టిట్యుయెన్సీ ప్రెజెంటెటివ్‌గా ఏక గ్రీవంగా ఎన్నికయ్యాడు. తనే యూనియన్ పాలిటిక్స్ కేసి వెళ్ళటానికి భయపడాడే! అలాంటిది వీడు బెనర్జీ. పోటీ చెయ్యటమా! సుబ్బారెడ్డిగ్గాని మతిపోలేదు గదా అనుకున్నాడు.

సుబ్బారెడ్డికి మతేం పోలేదు. రెడ్లని, మ్మల్ని కులాలు పేరుచెప్పి తన పక్షానికి లాక్కున్నాడు. "ఇంజనీరింగ్ వాడికి మీరు ఓటెయ్యకపోతే ఎవరు వేస్తారు? ఏదో బెనర్జీతోపాటు నాకు వెయ్యండి" అంటూ ఇంజనీరింగ్ వాళ్ళ సపోర్ట్ సంపాదించాడు.

"ఒరేయి మిమ్మల్నందర్నీ చూసుకుని ఎన్నికల్లో నిలబడ్డాను-నన్ను నిలబెట్టినా, పాలముంచినా మీరే" అని లా వాళ్ళని బతిమాలాడు.

"సుబ్బారెడ్డి శత్రువుల్తో చేతులు కలిపాడు. వాడు లా వాళ్ళ పరువు తీశాడు" అంటూ రాజు ప్రచారం చేశాడు.

"ఇప్పటికే పెరిగిపున్న వైరాన్ని తొలగించండి స్నేహ సౌభాత్రాలు పెంచండి" అన్నారు సుబ్బారెడ్డి గుంపు.

సుబ్బారెడ్డి ఆనర్స్ వాళ్ళ నుంచి ప్రెసిడెంట్‌గా నిలబడ్డ అతన్తో చేతులు కలిపాడు. ఆ విధంగా వాళ్ళ ఓట్లు సంపాదించటానికి పునాది వేసుకున్నాడు. రాజు లా నుంచి ప్రెసిడెంట్‌షిప్‌కి పోటీ చేస్తున్నవాడితో చేతులు కలిపాడు.

సుబ్బారెడ్డి రకరకాలుగా ప్రచారం చేయించాడు అందులో "విశాఖ జిల్లా వాళ్ళంతా సుబ్బారెడ్డికే ఓటు వేయాలి."

"సుబ్బారెడ్డి, మీరు ఒకే బాత్‌రూమ్‌లో స్నానం చేస్తారు. ఒకే డొక్కు వాడారు. ఒకే జోక్స్ రోజూ ల్చిబడి వేసుకుంటున్నారు- ఇవాళ అతను ఎన్నికలకి నిలబడి మీ ఓటు అర్థిస్తున్నాడు.'

"బెనర్జీ మీ మెయిన్ హాస్టల్‌వాడే,"

"సుబ్బారెడ్డి లోయర్ షెడ్స్‌లో వాడే."

"ఆ గుంపులో వాళ్ళలో ఎవరో ఒకరు మీకు తెలుసు"

"మీది, బెనర్జీది ఒకటే మెస్సు."

"ఇలా వీళ్ళు పాజిటివ్ ప్రాపగాండా చేస్తుంటె రాజు విషప్రచారం చేశాడు. అందుచేత ఓడాడు. సుబ్బారెడ్డి, బెనర్జీ గెల్చారు. బెనర్జీ రాజకీయాల్లో ఓనమాలు దిద్దాడు.

## 5

ఎలక్షన్ల గొడవలు సద్దుమణిగాయి. ఇనాగురల్ ఫంక్షన్లు ఘనంగా జరిగాయి. చదువులు ఆటలు మొదలయ్యాయి. మేష్టర్లు సెషనల్ వర్క్ ఇవ్వటం మొదలుపెట్టారు. ఇంజినీరింగ్ వాళ్ళు ఏడాదంతా గీసిన డ్రాయింగ్‌లు, చేసిన ప్రాబ్లెమ్స్ అన్నిటిని కలిపి సెషనల్ వర్క్ అంటారు. అవి సకాలంలో సవ్యంగా చేసిన వాళ్ళకి ప్రోత్సాహకరంగా ఉండటానికి ఈ వర్క్‌కి మార్కులు పెట్టి పెద్దపరీక్షల్లో వచ్చిన మార్కులకి కలుపుతూ ఉంటారు. వీటిని సెషనల్ మార్కులు అంటారు. అయితే వీటిని విద్యార్థులు "గుడ్ మార్నింగ్ మార్కులు" లేక "వినయ విధేయతల మార్కులు" లేక "బూదులు" లాంటి ముద్దుపేరతో పిలుస్తారు. మేష్టర్లు సెషనల్ వర్క్‌ని సరిగా పరీక్షించరని మార్కులు వెయ్యటం వాళ్ళ వాళ్ళ ఇంప్రెషన్స్ బట్టి వేస్తారని ఎక్కువసార్లు గుడ్ మార్నింగ్‌లు చెప్పిన విద్యార్థులు మంచి ఇంప్రెషన్ కలుగజేస్తారని అనుకుంటూ ఉంటారు. కొందరైతే పాఠాలు సరిగ్గా చెప్పలేని మేష్టర్లు "అయ్! నా క్లాసులో అల్లరి చేస్తే తోక కోసేస్తాను." అని సెషనల్ మార్క్స్‌ని విద్యార్థుల తోకల్తో పోల్చటం కూడా కద్దని అనుకుంటారు.

## "తోక కోసేస్తాను"

అయితే అన్ని సబ్జెక్ట్స్‌కి ఈ వరం ఉండదు. సెషనల్ మార్కులు లేని సబ్జెక్ట్స్ చెప్పడం మేష్టర్లకి గండం. అందుకని అలాంటి పాఠాలు చెప్పడానికి అందర్లోకి కొత్తగా జేరిన మేష్టర్లని తోలేవారు. అసలే ఉద్యోగానికి కొత్త. పైగా తోకలు కొయ్యటానికి కత్తుండదు. అలాంటి మేష్టరు పాఠం చెప్పడానికి వచ్చినపూట కుర్రాళ్ళకి పండగ. నొక్కిపెట్టిన స్ప్రింగులు వున్నట్లుండి వాటిని నొక్కిపెట్టిన బలం తీసేసినప్పుడు గెంతినట్టుగా విద్యార్థులు ఉత్సాహం పుంజుకుంటారు.

ఆ రోజున "బిల్డింగ్ మెటీరియల్స్" చెప్పడానికి కొత్త మేష్టరుగా రాస్తున్న 'రాచా' అని ఫస్టియరు స్టూడెంట్స్ ఉత్సాహం పుంజుకున్నారు. కాయితాల విమానాలు భారీగా తయారుచేసి పెట్టుకున్నారు. సుద్దముక్కలు పోగులు పెట్టుకున్నారు. కొత్త మేష్టరు వచ్చాడు. రాను రానే ఎటెండెన్స్ పిలిచాడు. అర జనం అందరు వచ్చారు. జీవితంలో మళ్ళీ అల్లాంటి రోజు రాదేమోనన్న భయం కొద్దీ అందరు వచ్చారు. కొత్తగా రిలీజైన సినిమా మొక్క మాటినీ షో మానుకుని కూడా వచ్చారు.

మేష్టరుకి క్లాసులో విద్యార్థులు బంగాళాఖాతంలో నీళ్ళలా కనిపించారు. కాంక్రీటులో కలపడానికి సిద్ధం చేసుకున్న ఇసుక బస్తాల్లో రేణువుల్లా కనిపించారు. ఇల్లు కట్టడానికి గుట్టలు పోసిన రాళ్ళకుప్పలా కనిపించారు. కంట్రాక్టరు గోడౌన్‌లో సిమెంటు బస్తాల్లా కనిపించారు. మేష్టరికి చెమటలు పోశాయి. క్లాసులోంచి దూకి ఎక్కడైనా పారిపోదామనుకున్నాడు. క్లాసు ఫస్టుఫ్లోర్‌లో ఉంది. కిటికీలోంచి దూకితే కాళ్లు విరుగుతాయి. తలుపుల్లోంచి పోదామా అంటే కార్యం రోజున పెళ్ళికూతుర్ని లోపలికి తోసి గొళ్ళెం పెట్టినట్టు, ప్రొఫెసర్‌గారు ఆయన్ని క్లాసుకు తీసుకువచ్చి పరిచయం చేసి అల్లరి చెయ్యకుండా బుద్ధిగా ఉండమని కుర్రాళ్ళకి బుద్ధిగరిపి, ఆ పైన బయటికి పోతూ క్లాసు తలుపులు మూసి మరీ పోయారు. ఈ తలుపులు మూయ్యటం క్లాసు డిస్టర్బ్ అవకుండా అని బయటికి చెప్పారు. నిజానికిది మొదట్లో మేష్టరు బయటికి పోకుండా తరువాత తరువాత విద్యార్థులు ఆయన్నెంత అల్లరి పెడుతున్నారో బయటివాళ్ళకి తెలియకుండా ఉపయోగపడుతుంది. లోపల అల్లరిపడి బయటకువచ్చి "ఇవాళ కుర్రాళ్ళమీద కోపంవచ్చి చెడామడా తిట్టేశాను" అని పరువు నిలుపుకునే అవకాశం ఇస్తుంది.

ఇంతకు కొత్త మేష్టరుకి ఏం చెయ్యాలో తోచలేదు. కాస్సేపు గంభీరంగా నిలబడ్డాడు. "డియర్ స్టూడెంట్స్" అని మొదలు పెడదాం అనుకున్నాడు నోట్లోంచి మాట రాలేదు. శత్రువు మొదటి ఎత్తును చూసి ఆ పైన పై ఎత్తు వేదామనుకున్న సైనికుల్లా విద్యార్థులు ఆశ్చర్యంగా కూర్చున్నారు. మేష్టరు ఇది లాభం లేదనుకుని బోర్డు కేసి తిరిగాడు. సుద్దముక్కలు కనిపించలేదు. కళ్ళు మసకలు కమ్మాయి. మొదటి బెంచీలోని ఆచారి లేచి సుద్దముక్క అందించాడు మేష్టరికి. "తెర్. తెర్" అన్న అరుపుల్తో క్లాసు హోరెత్తిపోయింది. మేష్టరు కేకలు వేదామనుకున్నాడు. మళ్ళీ గొంతు సహకరించదేమో అన్న భయంకొద్దీ మానుకున్నాడు. ఆ పైన బోర్డుమీద "బిల్డింగ్ మెటీరియల్స్" అని సుద్దముక్కతో చెక్కాడు. కాయితాల విమానాలు, సుద్దముక్కలు అతగాడిమీద పూలవర్షం కురిశాయి. కోప్పడామంటే నోరు పెగలలేదు మేష్టరికి. "మెటీయల్స్ స్పెల్లింగ్ తప్పుసార్!" అన్నాడు ఆచారి నిలబడి. ఆచారి తెలివైనవాడు. అల్లరివాడు అసలేకాడు. అతను కేవలం "చదువులో తప్పులు క్షమించలేని తత్వం" వల్ల మాత్రమే అలా అన్నాడు. అయితే కుర్రాళ్ళెవేమీ పట్టించుకోలేదు. "స్పెల్లింగ్ స్పెల్లింగ్" అని అరిచారు. మేష్టరు స్పెల్లింగ్ సరిద్దుదామనుకున్నాడు. కాని సరైన స్పెల్లింగ్ గుర్తుకువచ్చి చావలేదు. ఆచారి లేచి "ఎం. ఎ సార్! ఎం. ఇ కాదు!!" అని తప్పుదిద్దాడు.

"థాంక్స్" అంటూ మేష్టరు సరిదిద్దాడు. ఆ పైన ఆశ్చర్యపోయాడు. తన గొంతుకు పనిచేసోంది. తను సినిమాల్లో లాగ ఉన్నట్టుండి మూగవాడైపోలేదు!



గొంతుకు వచ్చింది కదా అని ధైర్యంగా పాఠం మొదలుపెట్టాడు. "ద పూ గానెస్ గోనెసప్" అన్నాడు మధ్యలో. గానెస్. గోనెస్ బావుంది అనుకుని మరోసారి అన్నాడు. కుర్రాళ్లు ఫెళ్లున నవ్వారు వాళ్ళకి సీనియర్లు ఇంజినీరింగ్ మేష్టర్ల ఇంగ్లీషు గురించి చాలా జోకులు చెప్పారు. అవన్నీ గుర్తుకు తెచ్చుకుని మరీ నవ్వారు. ఇంజినీరింగులో సీటివ్వటానికి లాంగ్వేజెస్‌లో వచ్చిన మార్కులు లెక్కపెట్టరు. "అలా భాషల్లో తక్కువ మార్కులు తెచ్చుకుని ఇంజినీరింగ్‌లో చేరి అది పూర్తి చేశాక పి. డబ్ల్యు. డి.ల్లాంటి వాటిలో బతికే తెలివి తేటలు లేనివాళ్లు ఇంజినీరింగ్ బళ్ళలో పంతుళ్లు అవుతారు. వాళ్లు ఇంగ్లీషులో పాఠం చెప్తుంటే వినటం బహు సొంపుగా ఉంటుంది. మాతృ భాషలో పాఠం చెప్తే నయం అన్న విషయం గాంధీగారు వీళ్ళను చూసే అన్నాడు." అనే ఒక 'ఆలోచనాబడి' ఉంది.

"ఎందుకు నవ్వుతున్నారు?" అంటూ మేష్టరు కోపంగా గాయి నడిగాడు.

'తమరి ఇంగ్లీషును చూసి" అన్నారు విద్యార్థులు ముక్తకంఠంతో.

'ఇది ఇంజినీరింగ్. ఇది ఇంగ్లీషుకాదు" అన్నాడాయన రెచ్చిపోయి. విద్యార్థు లందరు ఇకిలించారు. అందరు ఇకిలించటం అయిపోయాక కూడా బెనర్జి మరో నిముషం పాటు ఇకిలించాడు.

"సిగ్గు లేకుండా ఇకిలిస్తారేమిటి?" అన్నదానికి ఇంగ్లీషు అనువాదం చేసి మరీ అన్నాడు.

నవ్వ వద్దంటాడా ఈయన అని కోపం తెచ్చుకుని వెనక బెంచీనుంచి "ఉవ్వావ్! ఉవ్వావ్!" అంటూ చంటిపిల్లాడిలాగా కృష్ణారావు ఏడుపు మొదలు పెట్టాడు. పక్కవాళ్లు "అచ్చు చుచ్చు" అంటూ అతన్ని సముదాయించటం మొదలు పెట్టారు, కొందరు గచ్చు మీద ఉన్న ఇసక మీద జోళ్ళు పెట్టి రాయేడం మొదలు పెట్టారు. మరి కొందరు యథాశక్తి కుక్క కూతలు, పిల్లి కూతలు మొదలు పెట్టారు.

కొత్త మేష్టర్‌కి బొంగు వణుకు, దుఃఖం వచ్చాయి. వీళ్ళని ఎలాగైనా లొంగదీయాలనుకున్నాడు.

"మీ రిలా అల్లరిచేస్తే ప్రొఫెసర్తో చెప్పి మీ తోకలు కోయిస్తాను లేకపోతే వచ్చే యేడు మరో సబ్జెక్టులో నేనే మీ తోకలు కోస్తాను" అని ప్రతిజ్ఞ పట్టాడు. విద్యార్థులు నిశ్శబ్దంగా వింటున్నారు. కొత్త పంతు ఏం పెద్దామా అని అయిదు నిముషాల పాటు ఘడామడా కేకలువేసి "మీరు మరోసారి డత్స్ లాగా కాగ్స్‌లాగా ప్రవర్తిస్తే ఊరుకునేది లేదు" అంటూ ముగించాడు. కాక్స్ డాగ్స్ అనడానికి బదులు భయంతో మాటలు తడబడి కాగ్స్ డాత్స్ అన్నాడు. ఎవరిచేత మేష్టరయ్యాకనే మేకపోతు గాంభీర్యం వహించాడు అని విద్యార్థులు పోల్చుకున్నారు. కాని ఏమనాలో తెలియక ఒక్క క్షణంపాటు మౌనం వహించారు. సరిగ్గా ఆ సమయంలో "మేష్టరు గారూ! అలిసిపోయారు. షోడా కావాలాఅండి! షోడా బాబు! షోడా, షోడా" అన్నాడు కృష్ణారావు ధైర్యం పుంచుకుని కొత్త మేష్టరు క్లాస్ తలుపు తెరుచుకుని బయటకి పరిగెత్తాడు.

ఆ మరుసటి క్లాసుకి ప్రొఫెసర్‌గారు వచ్చి వీళ్ళ క్లాస్‌కి. ప్రత్యేకించి కృష్ణారావుకి సీరియస్‌గా వార్నింగిచ్చారు. ఆరోజుతో కృష్ణారావుకి ఓ ప్రత్యేకత ఏర్పడింది. అతన్ని విద్యార్థులు ఆరాధించటం మొదలు పెట్టారు.

## 6

అక్షరక్రమం బట్టి ఏర్పరిచిన సీట్లవల్ల డ్రాయింగ్ క్లాసులో కృష్ణారావు సీటు కృష్ణకాంత బెనర్జి సీటు పక్కన పడింది. కృష్ణారావుకి క్లాసులో డ్రాయింగ్ గీయటం ఇష్టం ఉండేది కాదు. చక్కగా కబుర్లు చెప్పుకోవాలని ఉండేది. అతని కబుర్లు పంచదార చిలకల లాగా తియ్యగా ఉండేవి. అందుకని అమ్మాయిలంతాచేరి అతని కబుర్లు వినేవాళ్లు. ఒక రోజు బెనర్జి కృష్ణారావుని అడిగాడు.

"గురువుగారూ! మీరు క్లాసులో డ్రాయింగ్ గియ్యరుకదా! మరి ఎల్లా గీస్తారు? ఎల్లా టైమ్‌కి సబ్మిట్ చేస్తారు"


కృష్ణారావు ఫెళ ఫెళా నవ్వాడు. "టైములో సబ్మిట్ చెయ్యటానికి క్లాసులోనే గియ్యాలా బెనర్జీ?" అని వేళాకోళం చేశాడు. కృష్ణారావు అందర్ని ఏకవచనం తోనే పిలుస్తాడు. అయితే తన్నెవరైనా ఏకవచనంలో పిలుస్తే ఏడుస్తాడు. ఆ విషయం బెనర్జికి తెలుసు. ఆ మాటే ఒక సారి బెనర్జి విశ్వనాధంతో అన్నాడు. దానికి విశ్వనాధం జవాబుగా "కృష్ణారావు సిమ్మజాతులకిచ్చే స్కాలర్‌షిప్ హోల్డర్. అందుకని తన్నెవరైనా ఏకవచనంలో సంబోధిస్తే తన కులాన్ని బట్టి అనుకుంటాడు. తను అందరితో సమానమని రుజువు చేసుకోడానికి తను అందర్నీ ఏకవచనంతో సంబోధిస్తాడు. అదో కాంప్లెక్స్" అన్నాడు. విశ్వనాధానికి కృష్ణారావంటే ఏవిధమైన సదభిప్రాయం లేదు.

"క్లాసులో గీస్తేనే టైముకి పూర్తవదు కదా! గియ్యకపోతే ఎలాగండి గురూగారూ" అని అడిగాడు బెనర్జి.

"అలా అడుగు చెప్తాను. ఈ పవిత్రమైన ఇంజినీరింగ్ కాలేజి చదువులో మనుష్యుల ప్రవర్తనలు వారి కర్మలననుసరించి ఉంటాయి. టైముకి సబ్మిషన్ మెంట్స్ చెయ్యటం కొందరి కర్మ. అవి శ్రమ లేకుండా కాపీ చెయ్యగలగటం మరికొందరి పూర్వజన్మ సుకృతం. మన పకోడి చారి లేడూ, అదేలే మన జనార్దనాచారి అతను మొదటకోవకి చెందిన మనిషి. నేను పూర్వజన్మ పుణ్యం ఎక్కువగా చేసిన వాణ్ణి. నాకున్న తెలివి తేటలు, ప్రాబ్లమ్స్ చెయ్యటానికి, డ్రాయింగ్స్ గియ్యటానికి కాక అవి కాపీ కొట్టేటప్పుడు మేష్టరు పోల్చుకోకుండా ఉండేందుకు వాడతాను" అంటూ కృష్ణారావు ఆగాడు.

కృష్ణారావు అందరికి పేర్లు పెట్టాడు. మేష్టర్లు ఏం చేసే అదే చేసే. ఆచారి వాళ్ళకి నేతి పకోడీలంత ఇష్టమైన కారణంగా అతనికి పకోడి ఆచారి అని. అతనికి జనార్దనాచార్ రాసిన పుస్తకంలో ఏ పేజీలో ఏనోటి లెక్కకి ఎంత ఆన్సరో నోటికి వచ్చిన కారణంగా జనార్దనాచారి అని పేరుపెట్టాడు.

"ప్రాబ్లెమ్స్ కాపీ చేసేటప్పుడు మనం ఏం జాగ్రత్తలు తీసుకొంటే మనం కాపీ కొట్టిన విషయం మేష్టరు పోల్చుకోలేక




పోతారు!' అని బెనర్జి కుతూహలంగా అడిగాడు.

"5.28 ని 1.32 చేత భాగారించగా వచ్చిన ఆన్సర్ 4 అని ఆచారి వేస్తాడనుకో నేను 5.25 ని 1.31 చేత భాగారించగా వచ్చిన ఆన్సర్ 4.01 వేసాను అంటే న్యూమరేటర్ ని, డినామినేటర్నికూడా కొంచెంతగ్గించాను. లేకపోతే 5.35ని 1.33 చేతభాగారించగా 3.98 వచ్చిందని వేస్తాను అంటే న్యూమరేటర్ ని. డినామినేటర్ ని కూడా కొంచెం పెంచాను. నాకు వచ్చిన మూడు సంఖ్యలు ఆచారికి వచ్చిన సంఖ్యల చుట్టుపట్ల ఉండటంచేత అవి రైటని మేషరు నమ్ముతాడు. ఆచారి వచ్చినా తప్పు చెయ్యడని మేషరు నమ్ముతాడు. అది నాకు తెలుసు కాని ఇక్కడ కొంచెం మనం జాగ్రత్త తీసుకోవాలి. ఆచారి 5.28 ని 1.32 చేత భాగారిస్తే వచ్చిన సంఖ్య 4 అని వేశాడు కదా అని నువ్వు 5.31 ని 1.29 చేత భాగారిసే. వచ్చిన సంఖ్య 3.97 అని వేశావు అనుకో మేషరు నువ్వు లెక్క చెయ్యలేదని పోల్చుకుంటాడు. ఎందుకని? నువ్వు తీసుకున్న న్యూమరేటర్ ఆచారి వేసినదానికన్నా ఎక్కువ డినామినేటర్ తక్కువ. నీకు వచ్చే ఆన్సర్ ఆచారికి వచ్చినదానికంటే ఎక్కువ రావాలి. ఈ విషయం సబ్మిషన్స్ దిదేటప్పుడు ఎల్లప్పుడు ఆచారి పేపర్లు పక్కన పెట్టుకుని దిద్దే మేషరు పోల్చుకుంటాడు. వాడికి ఇలాంటి అనుమానాలు రావు. కాని అంతే కాదు. ఒకే విధంగా కొట్టడం కాకుండా కొంచెం తేడాగా కొట్టటం అవసరం. ఇలాంటి సంఖ్యలు ఆయనకు పాటిపడి తేటలుంటాయి. డెసిమల్ పాయింట్ తరువాత వచ్చే నెంబర్లు అదో ఇదో మార్చే పద్ధతి కనుక దీన్ని డెసిమల్ పాయింట్ పద్ధతి అంటారు. దీన్ని మేషరు కూడా చదువుకునే రోజుల్లో వాడేవుంటాడు. అందుకని వాడికీ పద్ధతి సంగతి తెలియదని మనం అనుకోరాదు. తెలిసినా కాపీ కొట్టామని ఋజువు చెయలేడు. అయితే మేషర్లకు తెలియని విషయాలు నాకు చాలా తెల్సు. అమ్మాయిలు కావాల్సివస్తే ఈ ఊళ్ళో ఎక్కడికి వెళ్ళాలో నాకు తెల్సు. పెళ్ళాల దగ్గరకు వెళ్ళాలని మాత్రమే తెల్సు వాళ్ళకి" అని కృష్ణారావు ఉపన్యసించాడు.

ఉపన్యాసంలో మొదటి భాగానికి ఆశ్చర్యపోయిన బెనర్జి చివరిభాగం విని కిలకిలలాడాడు. గిలిగింతలు పెట్టినట్టయి ఇకిలించాడు.

"ఆహాం ఎం నవ్వు! ముత్యాలొలికిపోతున్నాయి ఇంతకు నీకు ఈ ఊళ్ళో ఏ వీధికి వెళ్ళాలో తెల్సా?" అని కృష్ణారావు బెనర్జిని ప్రశ్నిస్తున్నసమయంలో విశ్వనాథం అక్కడికి వచ్చాడు.

"ఇదిగో కృష్ణారావు...." అంటూ మొదలు పెట్టాడు విశ్వనాథం.




"మర్యాదగా మాట్లాడు విశ్వనాథం నీ కంటె వయసులో పెద్దవాణ్ణి".

నువ్వు నన్ను విశ్వనాథం అంటే నేను నిన్ను కృష్ణారావు అంటాను. నువ్వు నన్ను మన్నిస్తే నేను నిన్ను మన్నిసాను. అయినా కృష్ణారావూ! తాజెద్దకోతి వనమెల్ల చెరిచింది అన్నట్టు నువ్వు ఈ నాలుగేళు గడిచేసరికి క్లాసు క్లాసంతని చెరిచేటట్టున్నావు."

"నువ్వు దరిద్రుడివి. నీవి దరిద్రపు బుద్ధులు. నీకు లైఫ్ ని ఎంజాయ్ చెయ్యటం రాదు. ఎప్పుడు ఈ సురోమని ఏడుస్తూ ఉంటావు. పూర్వాని కెవరో మొగుడు చచ్చినదానికి దండం పెట్టిందిట. ఆ మొగుడు చచ్చినముండ "నాలాగా కలకాలం బతుకు" అని దీవించిందిట - అలాగా నువ్వు బెనర్జిని ఎందుకు పనికిరాకుండా చేస్తావు. రాజనులొచన సినిమాలు చూడాల్సిన వయస్సులో 'రామభక్త హనుమాన్' చూసేలా చేసావ్. అయినా నాకు తెలియక అడుగుతాను ఇంజనీరింగ్ స్టూడెంటువు కదా! కాస్త సుబ్బరంగా తయారవలేవూ? ఎప్పుడూ ఎమిటా మురికి గుడ్డలు - మా అందరి పరువుకూడా తీసేస్తూ."

"చూడు కృష్ణారావూ! నేను నీలాగా యూనివర్సిటీలో చదువుతున్న ఫ్రెండ్స్ అందరి దగ్గరకు వెళ్ళి నీలా ముష్టెత్తి వాళ్ళ బట్టలు అరువు తెచ్చుకుని కటుకోను. నాకుంటే కట్టుకుంటాను. లేకపోతే లేదు. పైగా నేను బ్రాహ్మణ్ణి. నా కందుకని ఏ స్కాలర్ షిప్స్ ఇవ్వరు. అందుకని దూబరా చెయ్యలేను అల్లా అని ఇతర్లని ముష్టెత్తను."

"ఆహాహా! ముష్టెత్తడట పెద్ద మనిషి. ప్రతినెల బెనర్జి దగ్గర ముష్టెత్తడం లేదా?" అని నిలదీశాడు కృష్ణారావు.

నిజానికి విశ్వనాథానికి సకాలంలో ఎప్పుడూ మనియార్డరు రాదు. అందుకని బెనర్జి దగ్గర అప్పుచేసి డబ్బు చేతికి రాగానే తీర్చేస్తాడు. అతనికి ఇంటి నుంచి అతని అన్న పంపే డబ్బు బొటాబొటి సరిపోతుంది. అందుకని హోటళ్ళకి, సినిమాలకి వెళ్ళడు. బెనర్జి నేను పెడానురా!" అని చెప్పొంచే పన్ వే ట్రాఫిక్ గా స్నేహం ఎన్నాళ్ళో కుదరదు అంటూ తోసిపుచ్చేవాడు. అందుకని విశ్వనాథానికి కృష్ణారావు మాటలు కోపం తెప్పించాయి.


"రాస్కెల్" అంటూ లేచాడు. ఇంతలో మేషరు వచ్చి, "ఏమిటీగోల ఇల్లా గోల చేసే ఐ షల్ గెట్ యూ ఔట్ ఆఫ్ ది క్లాస్" అన్నాడు. అంటే అతని ఉద్దేశం మమ్మల్ని క్లాసు బయటికి గెంటేసానని. అది విని ముందు బెంచీవాళ్ళు ఘొల్లుమన్నారు. దాంతో మేషరు వాళ్ళ సంగతి చూడ్డానికి అటు వెళ్ళాడు.

## 7

జీతాలు పుచ్చుకునే అప్పారావు హడావిడి పడుతున్నాడు. జీతాలు కట్టే సుబ్బారావులు కంగారు పడుతున్నారు ఆ రోజు చివరిరోజు. ఆ రోజు కట్టకపోతే ఫైను కట్టాలి. జీతం కట్టడానికే డబ్బులేని విశ్వనాథం ఫైను కట్టడానికి డబ్బు ఎక్కడనుంచి తేవాలో తెలియక మనియార్డరు అందక, బెనర్జిని అప్పడిగాడు. బెనర్జి డబ్బిచ్చాడు. "నీది కూడా కట్టనా?" అని విశ్వనాథం అడిగాడు.

"నేను చాలా రోజులైంది కట్టి" అన్నాడు బెనర్జి.

విశ్వనాథం వెళ్ళిపోయాడు. డ్రాయింగ్ క్లాసు మానుకుని మరీ వెళ్ళాడు. క్యా



చాంతాడు అంత పెద్దదిగా ఉంది. ఓపిగ్గా వెనకాతల వెళ్ళి నిలబడ్డాడు. అరగంట గడిచినా మొదటివాడు కట్టడం పూర్తవలేదు అతను వాళ్ళ ఫ్రెండ్స్‌వి, తనవి కలిపి ఓ పదిహేను కట్టాడు. రెండో మనిషి కట్టాల్సినవి రెండు కన్నా ఎక్కువలేవు. అతనా రెండూ కట్టి బయటపడబోతుంటే అతనో పాటు ఒకే మెస్సులో భోంచేసే పదిమంది వచ్చి "ఒరేయ్ సుబ్బారావు మావి కట్టి పెట్టరా" అంటూ అతని చేతుల్లో తమ జీతాలు పెటారు.

క్యూ విషయంలో కుర్రాళ్ళకి నీతెక్కువ. లేటుగా వచ్చి క్యూలో ముందర దూరితే వాళ్ళలో తెల్లచొక్కా కుర్రాడు బయటికి వచ్చి ఛడామడా చివాట్లేస్తాడు. అందుకని అంత గాత్ర ఒప్పుకోని పని చెయ్యరు. కాని క్యూలో వాళ్ళ ఫ్రెండ్సుంటే అతని చేతికి డబ్బిస్తే తెల్లచొక్కా కుర్రాడు ఏమనడు నోరు మూసుకుంటాడు. అసలు క్యూలో ముందరున్న వాడు వాళ్ళు ఒకేసారి బయలేరారు. అయితే వాళ్ళు సిగరెటు కొనుక్కుని వచ్చారు. అతను తిన్నగా వచ్చాడు. పైగా వాళ్ళకి అర్జెంటు పనులు క్లాసులు ఉన్నాయి. వాళ్ళ స్నేహితుడి వెనకాల క్యూలో ఉన్న వాళ్ళకెవరికిఅలాట అర్జెంటు పనులు క్లాసులు లెవు. ఉంటే వాళ్ళమాత్రం తమలాగా వాళ్ళ ఫ్రెండ్స్ చేతికివ్వరూ? లేకపోతే వాళ్ళకి ఫ్రెండ్స్ ఉండి ఉండకపోవచ్చు. నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుందని సామెత. మంచి వాళ్ళకెప్పుడూ స్నేహితులుంటారు. మంచి వాళ్ళు కానివాళ్ళకే స్నేహితులుండరు. కనుక అల్లాంటివాళ్ళు క్యూలో నిలబడి శిక్ష అనుభవించాల్సిందే!

క్యూలో మూడోవాడు మళ్ళీ ఓ పది మందికి కట్టాడు. కౌంటర్ మూసేసరికి విశ్వనాధం ఛాన్సు వచ్చింది. గుమాస్తా మధ్యాహ్నం మళ్ళీ రమ్మని తలుపులు మూసి వెళ్ళి పోయాడు. విశ్వనాధం కాళ్ళీడ్చుకుంటూ భోజనానికి వెళ్ళి, కౌంటరు తెరవటానికి అరగంట ముందరే వచ్చాడు. అప్పటికే పదిమంది దాకా క్యూలో ఉన్నారు. మరో పావుగంటకి విశ్వనాధం వెనకాతల మరో ఇరవై మంది నిలబడ్డారు. అందులో పొద్దున్నంతా క్యూలో నిలబడ్డవాళ్ళంతా ఉన్నారు. వాళ్ళెవరికీ ఓపిక లేదు.

కౌంటర్ తెరిచాక అలజడి మొదలైంది ఒక్కొక్కళ్ళ దగ్గర ఒకటే పుచ్చుకోవాలని ఎవరైనా సరే ఎక్కువ కట్టదల్చుకున్న వాళ్ళు మళ్ళీ వచ్చి క్యూ చివర చేరాలని పట్టు పట్టారు. అది అన్యాయం అన్నారు ముందు నిలబడవాళ్ళు. కాదు న్యాయమేనన్నారు వెనకాతల వాళ్ళు. విశ్వనాధం నాయకత్వం వహించాడు. అతను ఆలస్యంగా వచ్చి క్యూలో ముందున్న వాళ్ళకి జీతాలందించబోతున్న ప్రబుద్ధులతో అయ్యా! మాకూ పనులున్నాయి. మాకు తెలివిలేక మూర్ఖంగా క్యూలో నిలబడలేదు. మీరు క్యూలో ముందర దూరికినా ముందరవాళ్ళచేత జీతం కట్టించుకున్నా ఒకటే. ఆ కాడికి క్యూ ఎందుకు?" అంటూ దెబ్బలాడాడు.

క్యూలో అయిదో మనిషికి కోపం వచ్చింది. విశ్వనాధం అన్న మాటలు అతని స్నేహితుల్ని ఉద్దేశించినవి. అందుకని అతను వచ్చిపోయి నా ఇష్టం నేను కడతాను. నువ్వేం చేస్తావ్ అన్నాడు.

ఆ మాటలకి విశ్వనాధం జవాబు చెప్పలేదు. కాని క్యూలో నాలుగో వాడుగా ఉన్న పెదమనిషి విని కోపం తెచ్చుకున్నాడు. అందుకని క్యూలో ఆరోవాడి నుంచి వెనకయ్యోవాడిదాక ఉన్న జనాన్ని ఉద్దేశించి "మీరంతా వచ్చి మీ జీతాలు నాకయ్యండి నేకడ్తాను. అప్పుడు నా వెనకాతల ఉన్న పెద్దమనిషికి ఛాన్సెలా వస్తుందో చూస్తాను" అన్నాడు. అయిదోవాడు అప్రతిభుడైపోయాడు. అతను చూస్తుండగానే అందరు నాలుగోవాడికి డబ్బివ్వటం మొదలు పెట్టారు. అయిదోవాడు "అన్యాయం" అన్నాడు.

వీళ్ళంతా నా స్నేహితులు నేకడ్తాను. నా యిష్టం నువ్వేం చేస్తావ్?" అన్నాడు నాలుగోవాడు. జనం పకపకమని నవ్వారు. అయిదో వాడు చిన్నబుచ్చుకున్నాడు. ఇంత గొడవ జరిగాక, ఒక మనిషిదగ్గర ఒక జీతం మాత్రమే పుచ్చుకుంటానని గుమాస్తా ప్రెస్ స్టేట్‌మెంటిచ్చాడు.

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ క్లాసులో మేష్టారు పాజిటివ్ మరియు నెగెటివ్ ఎలెక్ట్రిక్ ఛార్జెస్ గురించి చెప్తుంటే, బెనర్జికి




తను చిన్నప్పుడు చదువుకున్న ఋణ విద్యుత్, ధన విద్యుత్ అని చదువుకోటం గుర్తుకు వచ్చింది. ధనం గుర్తువచ్చేసరికి స్నేహితుని దగ్గర నుంచి వంద రూపాయిలు తీసుకోవడం, అది క్రితం రోజు తిరిగి ఇవ్వటం గుర్తుకు వచ్చింది. జీతానికని దాచిన డబ్బు స్నేహితుడికిస్తూ 'వాడు తిరిగిచ్చాక జీతం కడితే పోలా!" అనుకోటం గుర్తుకు వచ్చింది. అంటే తను జీతం కట్టలేదు! నాలుగు గంటలకి యూనియన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మీటింగ్ ఉంది. అన్నట్టు విశ్వనాధం అక్కడే ఉన్నాడు. ఆలస్యం చేస్తే వెళ్ళిపోతాడేమో అనుకుని క్లాసవగానే రూముకి పరిగెత్తి, డబ్బుతీసుకుని జీతాల కౌంటర్ దగ్గరకు వచ్చాడు.

సరిగ్గా ఆ సమయంలో గుమాస్తా విశ్వనాధం దగ్గర డబ్బుతీసుకుని రసీదు వ్రాస్తున్నాడు. "విశ్వనాధం! నా జీతం కూడా కట్టెయ్! నేను కట్టటం మర్చిపోయాను" అన్నాడు బెనర్జి. విశ్వనాధం కంకర్తవ్యతా మూఢుడైపోయాడు. ఒక్క క్షణం క్రితం బెనర్జి వచ్చి ఉంటే తన జీతం మానేసి బెనర్జిదే కట్టుండేవాడు; ఇప్పుడెల్లా? తను రెండో జీతం కట్టలేడు. అందుకని బెనర్జి దగ్గర డబ్బుతీసుకుని క్యూలో వెనక్కి వెళ్ళి నిలబడ్డాడు, అది బెనర్జికి "ఆలస్యంగా వచ్చినవాళ్ళు క్యూలో వెనకాతల నిలబడాలి కాని ముందరి వాళ్ళ చేతికి డబ్బు ఇవ్వరాదు" అని బుద్ధి చెప్తున్నట్టుగా అనిపించింది. అందుకని వెనక్కివెళ్ళి విశ్వనాధం చేతిలో డబ్బు ఛరాల్న లాక్కుని ఆ చోటో తను నిలబడాడు.

"అదికాదు బెనర్జి!" అన్నాడు విశ్వనాధం.

బెనర్జి "ఏది కాదు?" అని విశ్వనాథాన్ని అడగలేదు. మౌనంగా ఉన్నాడు. పదిమందిలో గొడవపడటం ఎందుకని విశ్వనాధం మౌనంగా హాస్టల్‌కి వెళ్ళిపోయాడు.

బెనర్జి జీతం కట్టడం అయ్యేసరికి నాలుగూ నలభై అయింది. అంత ఆలస్యంగా కమిటీ మీటింగుకు వెళ్ళడం ఎందుకని బెనర్జి వెళ్ళలేదు. సుబ్బారెడ్డి బెనర్జి కోసం చాలా సేపు చూశాడు. మీటింగ్‌కి రాదల్చుకోనివాడు పొద్దున్న మెస్సులో కన్పించి వస్తానని చెప్పటం ఎందుకు? ఆ రోజు దానికితోడు సుబ్బారెడ్డి ప్రతిపాదనని ఎగ్జిక్యూటివ్ కమిటీ తోసిపుచ్చింది. సుబ్బారెడ్డికి బెనర్జి మీద చాలా కోపం వచ్చింది. రైలో తన పటు బుంగమీసాలాయన ఆక్రమిస్తుంటే బెనర్జి చూస్తూ ఊరుకున్నప్పటి కంటే కోపం వచ్చింది.

"ఈ లెఖ్ఖన మీ బెనర్జీ వస్తే యూనియన్

ప్రెసిడెంటవలేదు. కమిటీ మీటింగులకి రాడన్న పేరు తెచ్చుకుంటే మీ వాడు ఎంత బాగుపడాడు? నా పరువు తీశాడు వాళ్ళ యూనివర్సిటీ రాజకీయాలు అంటే ఏమిటి అనుకుంటున్నాడో గట్టిగా బుద్ధి చెప్పు" అన్నాడు సుబ్బారెడ్డి నెహ్రూతో. నెహ్రూకి తల కొట్టేసినట్టయింది. తమది రాజకీయనాయకుల వంశం. అల్లాంటి వంశంలో పుట్టిన బెనర్జీకి ఉండాల్సిన కనీసపు లక్షణాలు లేవు. అలాంటి వాడివల్ల వంశానికే తలవంపులు సుబ్బారెడ్డి కనుక తనతో చెప్పాడు మరొకడైతే హాస్టలంతా టాం టాం వేసును. బెనర్జి యూనివర్సిటీలో చదువుకి వస్తే ఏమౌతుందని తాను భయపడ్డాడో సరిగా అదే అయింది. బెనర్జితో మాటాడాలి. అది చాలా కష్టమైన పని. ఏ అన్నకు పట్టరాని దుర్గతి. కాని తప్పదు. తనకి కొన్ని విధులున్నాయి. తమ్ముడిపట్ల తనకి కొన్ని బాధ్యతలున్నాయి. వాటిని కష్టసుఖాలెల్ల ఉన్నా తను నిర్వర్తించాలి.

నెహ్రూ బెనర్జితో ఆ రోజు భోజనాలయ్యాక మాట్లాడటానికే నిర్ణయించుకున్నాడు. అందులో "ఇజ్జత్ కా సవాల్" "ఖాన్‌దాన్" అల్లాంటి మాటలు చాలా ఉన్నాయి. "నువ్వేం అనుకోకు సుబ్బారెడి నేను వాడితో మాట్లాడతాను. ఇంకెప్పుడూ అలా చెయ్యడులే. చిన్నతనంకదూ" అంటూ పెదరికం పెన వేసుకుని సుబ్బారెడ్డిని సముదాయించాడు.

తొందరగా భోజనం ముగించుకుని బెనర్జి రూమ్‌కేసి నడిచాడు నెహ్రూ.

బెనర్జి మౌనంగా ఉన్నాడు. యూనివర్సిటీలో చేరిన కొద్దినెలల్లోనే బెనర్జి ఇకిలించటం తగ్గించుకున్నాడు. గంభీరంగా ఉండటం నేర్చుకున్నాడు. అప్పుడప్పుడే వస్తున్న మీసాలు గంభీర ముద్రకి సాయపడుతున్నాయి నవ్వాల్సి వస్తే బెనర్జి ఓరునవ్వు నవ్వుతున్నాడు. విశ్వనాథం గదిలో లేడు. సరిగ్గా ఆ సమయంలో నెత్తిమీద వీశెలకొద్దీ బరువుగల బాధ్యతలు నెత్తిమీద పెట్టుకుని నెహ్రూ ఆ గదిలోకి అడుగుపెట్టాడు. బెనర్జి కేసి చూశాడు. బెనర్జి చిరునవ్వు నవ్వాడు. ఆ నవ్వు విరక్తిగా నవ్వినట్టుంది.

"నువ్వు ఎగ్జిక్యూటివ్ కమిటీ మీటింగ్‌కి వెళ్ళలేదట."

"వెళ్ళలేదు."

"ఎందుకు వెళ్ళలేదు?"

"కుదరలేదు".

"అంత కొంపలంటుకుపోయే పనేమి వొచ్చిందో?" తమ్ముళ్ళకి బుద్ధి గరపాల్సిన అన్నలు త్వరగా కోపం తెచ్చుకోరాదు.




ప్రతి అన్నకి ఎప్పుడో ఒకసారి స్వంత తమ్ముడితో ఇలాంటి విషయాలు ముఖాముఖి మాట్లాడాల్సి వస్తుంది. అలాంటి అవసరం రాకుండానే ఉండాలికాని వచ్చాక వెనకంజవేసి లాభం లేదు. 'అన్నలు నక్కా పుట్టి నాలుగు వారాలైనా కాలేదు'. లాంటి అమ్మా నాన్నా వాడే పదజాలం వాడటానికి అర్హులు కారు. అందుకని మాటాడేటప్పుడు శాంతంగా తూచి తూచి మాటాడాలి. ఇవన్నీ నెహ్రూకి తెలుసు. పగవాడికైనా అన్నగా తమ్ముడికి బుద్ధి చెప్పాల్సిన అవసరం రాకుండా ఉండాలి అనుకున్నాడు నెహ్రూ.

"జీతం కట్టాల్సివచ్చింది."

"ఎవరైనా స్నేహితుడిని అడిగలేక పోయావా?"

"అడిగాను."

"ఎవర్ని?"

"విశ్వనాథాన్ని."

"ఏమన్నాడు?"

"కటనన్నాడు."


"అతడికంత పొగరా? నీ సహాయం పొందుతూనే కట్టనన్నాడా? నీకు మీటింగ్ వుందని చెప్పలేకపోయావా?"

"చెప్పాను."

"కృతఘ్నుడు."

నెహ్రూ తనని కృతఘ్నుడు అని అంటున్న సమయంలో విశ్వనాథం ఆ గదిలో అడుగుపెట్టాడు. నెహ్రూ ఛీత్కరించాడు. బెనర్జి మాట్లాడలేదు. విశ్వనాథం తనపట్ల వాళ్ళ అభిప్రాయం తెలుసుకున్నాడు. ఆ పైన ఇల్లా మొదలుపెట్టాడు

"బెనర్జి ఈ రోజు జరిగింది నీకు జీవితంలో చాలాసార్లు జరగవచ్చు. నువ్వు పెద్ద రాజకీయ నాయకుడివి కావచ్చును. మంత్రివి కావచ్చును. నీ హితాభిలాషులు చెప్పిన పనులు కొన్ని నీకు కొన్ని సమయాల్లో నచ్చకపోవచ్చును. అది ఆధారంగా చేసుకుని కొన్ని గ్రహాలు నిన్ను ముఖస్తుతి చేసేవాళ్ళు, నీ హితుల్ని ఆడిపోసుకుని నీకు నీవారికి మధ్య పెద్ద అగాధం నిర్మించవచ్చు. హితులకి దూరమైన రాజకీయ నాయకుడు పదవిలో ఎక్కువరోజులుండలేడు. ఎందుకంటే నమ్మదగ్గ మనిషి ఒక్కడూ అతని పరంలో ఉండరు కనుక. అందుకని తెలి




పైన వాడెప్పుడు తనకీ, తన స్నేహితుడికి అంటే తన నిజమైన స్నేహితుడికి అభిప్రాయ భేదాలు అపార్థాలు వచ్చే ముఖాముఖి తేల్చుకుంటాడు. అన్నదమ్ము లిద్దరం నాకు కృతఘ్నుడు అని ముద్ర కొట్టే ముందు ఏం జరిగింది? ఎందుకిల్లా ప్రవర్తించావ్? అని అడిగితే బావుండేది" అని ఆగాడు విశ్వనాథం. విశ్వనాథం మాటలు వింటుంటే ఎవరో రచయిత వ్రాసిన మాటలు అతని నోటంట విన్నట్టుగా అనుకున్నాడు బెనర్జి. "పోనీ ఇప్పుడు చెప్పు" అన్నాడు నెహ్రూ అసహనంగా.

విశ్వనాథం జరిగినదంతా చెప్పి "బెనర్జి ఒక్క క్షణం ముందొచ్చినా అతని జీతమే కట్టి వాడి కట్టుకోడానికి మళ్ళీ క్యూలో నిలబడేవాడిని. అతను ఆలస్యంగా రావటంచేత అప్పటికే గుమస్తా నా రసీదు రాస్తూ ఉండటంచేత నేను బెనర్జిది కట్టలేదు. కాని అతని పట్ల నాకున్న అభిమానం కొద్దీ మళ్ళీ క్యూలో నిలబడే నరకం అనుభవించటానికి సిద్ధపడ్డాను" అని ముగించాడు.

బెనర్జి లేచి కూర్చుని "స్టూడెంట్ లీడరైనా క్యూ సరిగా పాటించాలన్న బుద్ధి నాకు లేకపోయింది. అందుకే నిన్ను కట్టమన్నాను. నువ్వు వెళ్ళి క్యూలో వెనకాతల నిలబడటంతో నా తప్పు ఎత్తి చూపించినట్టయి ఈ దెబ్బతింది. అంతే. నువ్వేం అనుకోకు విశ్వనాథం! ఇవాళే కాదు ముందెప్పుడూ కూడా నా అంతరంగికుల్ని జరిగిన విషయం అడిగి తెలుసుకోకుండా అభిప్రాయాలు ఏర్పరుచుకోను," అన్నాడు. మొత్తం సీను అసహజంగా తయారయింది అనుకున్నాడు. ఆ పైన ఇకిలించాడు.

తప్పుచేసి ఒప్పుకోగల బెనర్జి ధైర్యం చూసి నెహ్రూ చితయిపోయాడు. తమ్ముడు తన్ని మించి పెరిగిపోయాడు. తన తమ్ముడిని తను సుబ్బారెడ్డి మాటలు విని జడ్జి చేశాడు అభిప్రాయం ఏర్పరచుకున్నాడు. బుద్ధి చెప్పాలని వచ్చాడు కాని తను క్షమాపణ చెప్పుకోలేదు ఆ యిద్దరికీ. తను బెనర్జి అంత ఎత్తు ఎదగలేదు. "వెళ్తానురా" అని బెనర్జితో చెప్పి బయటకు నడిచాడు నెహ్రూ.




## 9

పరీక్షల సీజన్ వచ్చింది. ఎవడి మొహం మీద చూసినా దుబ్బులాగా మీసాలు గెడ్డాలు పెరిగిపోతున్నాయి కుర్రాళ్ళు ఆరోగ్యం గురించి విపరీతంగా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పరీక్షలు సరిగ్గా నెలరోజులు ఉన్నాయనగా మొదలైంది. బెనర్జి, విశ్వనాథం పాఠాలు గట్టిగా చదవటం మొదలుపెట్టారు. కృష్ణారావు మాత్రం హాయిగా సెకెండ్ షోలు చూస్తున్నాడు. ఏమన్నా అంటే నేను పున్నానుగా అంటాడు బెనర్జితో.

జునార్కరాచారి ప్రతి గదికి వెళ్ళి "మీకు రెండు ఏండ్ల దెబ్బ ఒకటవ పేజీలో అయినో ప్రాబ్లెమ్‌లో ఏ బిట్టు కావాలో తెలిసింది?" అని అడుగుతున్నాడు. రోజూ లైబ్రరీకి వెళ్ళి క్రితం మూడేళ్ళ పరీక్ష పేపర్లు వ్రాసుకొచ్చి ఆన్సరు చేస్తున్నాడు. బెనర్జి యూనివర్శిటీకి డబ్బు కట్టి కొన్ని సెట్ల పరీక్ష పేపర్లు కొన్నాడు. ఉన్నట్టుండి జునార్కరాచారి గొడవ చేయటం మొదలుపెట్టాడు. లైబ్రరీలోంచి ప్రశ్నాపత్రాలు ఎవరో చింపుకుపోతున్నారని, టెక్స్టు బుక్కులను తెలుగు పుస్తకాల మధ్య, జర్నల్స్ మధ్య దాచేస్తున్నారని.

ఒకరోజు బెనర్జి రూమ్‌లో విశ్వనాథం, కృష్ణారావులున్నప్పుడు ఆచారి వచ్చి "చూశారా ఇవాళేం జరిగిందో! మెకానికల్ ఇంజినీరింగ్ లెక్చరర్ చెప్పిన బొమ్మ కాపీ చేసుకుందామని లైబ్రరీకి వెళ్ళా. రిఫరెన్స్ పుస్తకంలోంచి ఆ కాయితం ఎవడో కొట్టేశాడు" అన్నాడు.

"అల్లాంటి వెధవలు దొరికితే తన్నాలి" అన్నాడు విశ్వనాథం. బెనర్జి చిరునవ్వు నవ్వాడు. కృష్ణారావు మాత్రం.

అందరు ఇంతో అంతో అల్లాంటి వెధవ పనులు చేసేవాళ్ళే. వాడెవరో చింపుకుని ఉండకపోతే చరే చింపేవాడు. ఏం ఆచారీ! అంతే," అన్నాడు.

ఆచారికి మాటాడలేదు అందరు అర్థమైన మాటలు అనుకున్నారు ఆ చింపిన వాడిని గురించి. ఒక రోజున బెనర్జి లైబ్రరీకి వెళ్ళి అక్కడ ఆచారి దొంగచూపులు చూస్తూ రెండు పుస్తకాల షెల్ఫుల మధ్యకు వెళ్ళి ఓ పుస్తకం తీసుకురావటం చూశాడు. ఆచారి ఏం చేస్తాడోనని బెనర్జి కనిపెడూ కూర్చున్నాడు. ఓ గంటసేపు ఆచారి ఆ పుస్తకం చదివి మళ్ళీ ఆ పుస్తకం ఈసారి మరో చోట దాచటం చూశాడు.

ఆ సాయంత్రం బెనర్జి ఈ విషయం విశ్వనాథంతో చెప్పాడు. విశ్వనాథం నవ్వి.

"ఆచారి కింకోళ్ళకి ఫస్టుమార్కు వస్తుందేమోనని భయం. అందుకని రిఫరెన్స్ పుస్తకాల్నింకోచోట దాస్తూ ఉంటాడు. అయితే కాయితాలు చింపడు. అది కృష్ణారావు పనే అయుండాలి. కాని కృష్ణారావు కాయితాలు చింపినా ఏ కాయితంలో ఏ ప్రశ్నకి జవాబుందో పరీక్ష హాల్లో వచ్చినా కృష్ణారావు పోల్చుకోలేడు" అన్నాడు.

పరీక్షలు మొదలయ్యాయి. కృష్ణారావు పరీక్షలో జేబులో పెట్టుకువచ్చిన కాయితాల్లోంచి కాపీ కొట్టడం, బెనర్జి గొడవ పెడుతున్నా వినిపించుకోకుండా బెనర్జి ఆన్సర్ షీటులాక్కుని, కాపీకొట్టటం చేసేస్తున్నాడు. గట్టిగా ఈమాటంటే ఇద్దరిని డిబార్ చేస్తారు. బెనర్జి ఏం చెయ్యాలేక ఊరుకున్నాడు.

వాచర్స్‌లో ఒకాయనకి యూనివర్శిటీలో యముడని పేరు. ఆయన వస్తూనే అందర్నీ హడలుపేస్తూ ఉంటాడు. "ఎవరు మాట్లాడుతుంటే బయటకి నడవాలి" అంటూ పరీక్ష గదిలోకి వస్తాడు. ఆ రోజు ముందుగానే విద్యార్థులకి యముడు వస్తున్నట్టు సమాచారం అందింది. బెనర్జి చెప్పాడు కృష్ణారావ్‌తో "ఇవాళ నా పేపర్ల జోలికి వస్తే ఊరుకోను" అని.

సరిగ్గా ఆ సమయంలోనే యముడు వచ్చి "ఏమిటా సంభాషణలు. బయటకి నడవండి" అంటూ బెనర్జి వాళ్ళ దగ్గరకువచ్చి హడావిడి చేశాడు.

దానికి బెనర్జి "మాకు ఆన్సర్ బుక్కులిచ్చారు. కాని క్వశ్చన్ పేపర్స్ ఇవ్వలేదు సార్" అన్నాడు.

"అయితే మాత్రం ఈ సారికి ఊరుకుంటున్నాను. ఇంకోసారి మాట్లాడితే ఊరుకోను" అంటూ వెళ్ళిపోయాడు.

పరీక్షలయ్యాయి. ఫలితాలు వచ్చిన రోజున చూస్తే కృష్ణారావు యముడు వాచర్‌గా వచ్చిన పరీక్షలు తప్పించి మిగిలినవన్నీ పాస్ అయ్యాడు. బెనర్జీ విశ్వనాథం. ఆచారి అన్ని సబ్జెక్ట్స్ పాస్ అయ్యారు.

## 10

పరీక్షల రిజల్ట్స్ వచ్చాయి. బెనర్జి క్లాసులో ఏ సబ్జెక్ట్ తప్పకుండా పాసైనవాళ్ళు ముప్ఫైమందే ఉన్నారు. తప్పిన వాళ్ళలో ఎగ్రిగేట్లు పోయిన వాళ్ళు పదిమందున్నారు. వాళ్ళు మళ్ళీ అన్ని పరీక్షలు వ్రాయాలి. బెనర్జి రిజిస్ట్రార్ ఆఫీసుకి డబ్బు కట్టి మార్కులు తెప్పించుకున్నాడు. ఫస్ట్‌క్లాసు మార్కులు వచ్చాయి. సెలవలయిపోగానే నెహ్రూ, బెనర్జి కలిసి బయలేరారు. ఈ సారి నెహ్రూకి బెనర్జితో బయ



ల్లేరటానికి అంతగా అభ్యంతరం లేకపోయింది. ముఖ్యంగా బెనర్జి ఇకిలింపు చిరునవ్వుగా రూపాంతరం పొందటం నెహ్రూకి ఉన్న అభ్యంతరాల్ని కొన్నింటిని తొలగించింది. నెహ్రూ బొటాబొటి మార్కుల్తో బి. ఎల్. ఫైనల్ సర్కోర్త వచ్చాడు.

రైల్లో బెనర్జిని నమ్మి కిందికి దిగటానికి నెహ్రూ కేమి జంకలేదు. తుని రాగానే "రండి సుబ్బారెడ్డిగారు" అంటూ బెనర్జియే పిలిచాడు. ఈసారి ప్రయాణంలో బెనర్జి చందమామ కొనుక్కోలేదు. ఆంధ్రపత్రిక కొన్నాడు. బుంగమీసాల వాళ్ళు వస్తే "లాభం లేదండి. ఆ సీటు మా అన్నయ్యది" అంటూ లేవగొట్టాడు. అతన్లో పెద్దరికం చోటు చేసుకుంది.

ఆ సంవత్సరం యూనివర్సిటి వార్డెన్ ఇంజినీరింగ్ వాళ్ళని, లా వాళ్ళని ఒక దగ్గరుంచితే గంధకం, పటాసు ఒక చోట ఉంచితే ఉన్నంత ప్రమాదం ఉందని, సిరిపురంలో కొటన స్టాఫ్ క్వార్టర్సుని ఇంజినీరింగ్ కాలేజి కుర్రాళ్ళకి హాస్టల్ గా చేశాడు. ఆ ఇళ్ళు కట్టడం ఇంకా పూర్తి కాలేదు. వసతులు. వీళ్ళు ఇంకా కల్పించలేదు. స్టాఫ్ అయితే ఆ ఇళ్ళల్లో ఇబ్బందులు పడలేరని ఆ యేడు అవి స్టూడెంట్స్ కిచ్చారు. ఇంటికి పదిమంది కుర్రాళ్ళని కుక్కారు. వాటికి మెయిన్ కాంపస్ మధ్య జీడితోటలు, పాముల పుట్టలు వున్నాయి. పొద్దున్న లేస్తే చెంబుచ్చుకుని తోటల్లోకి పోవచ్చునని కుర్రాళ్ళు జోక్స్ వేసుకున్నారు.

సుబ్బారెడ్డి ప్రెసిడెంటుగా నిలబడ్డాడు. బెనర్జిని సెక్రటరీగా ఉండమని కోరాడు. బెనర్జి "సరే" నన్నాడు. నామినేషను పూర్తయ్యాక పోటీకి వచ్చిన పేర్లు ప్రకటించారు. ఫస్టియర్ రిప్రజెంటెటివ్‌గా మాథమాటిక్స్ ఆనర్స్ అమ్మాయి నిలబడిందని తెలిసినప్పుడు యూనివర్సిటి అట్టుడికిపోయింది. "ఆడపిల్ల నిలబడింది కనుక ఏకగ్రీవంగా 'ఎన్నుకుంటే బావుంటుంది" అని కొందరు గలాంట్స్ అన్నారు. "ఛీ ఆడపిల్లకి యుద్ధపటం ఏమిటన్నారు" మరి కొందరు అయితే ఆ అమ్మాయితో పోటీ చేసిన వాళ్ళు గలాంట్స్ అందుకని వాళ్ళు విరమించుకోగా ఆ అమ్మాయి ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఆ అమ్మాయిపేరు రుక్మిణి. నెహ్రూ మూడో సంవత్సరం విద్యార్థులకి రిప్రజెంటెటివ్‌గా యూనియన్ కి నిలబడ్డాడు.

ప్రచారాలు ముమ్మరంగా సాగాయి. ఒక రోజు రాత్రి ప్రాపగాండా పూర్తి చేసుకొని బెనర్జి, విశ్వనాథం కరకచెట్టు వీధిలోంచి వస్తుంటే జుట్టు విరబోసుకున్న ఆడది "ఎవర్రా మీరు? ఆగండక్కడ?" అంటూ అడ్డు కొట్టింది. వాళ్ళిద్దరు బెదరిపోయి ఆగారు. ఆ పెన ఆ ఆడది "హిహి హి..." అంటూ నవ్వు మొదలు పెట్టింది. ఆ నవ్వు భయంకరంగా ఉంది. అడుగువేస్తే చేతిలో కర్ర పెట్టి కొడుతుందేమో అన్న భయం వేసింది. ఆరోడ్డుమీద దయ్యాలున్నాయన్న ప్రచారం ఉన్నా బెనర్జికి విశ్వనాథానికికూడా వాటిమీద అంతగా నమ్మకంలేదు. కాని ఏమో?

గురూ! దయ్యాలికి మనుష్యుల్ని బయపెట్టడానికి కత్తులు కావాలా?" అని అనుమానంగా విశ్వనాథాన్ని అడిగాడు. బెనర్జికి దయ్యాలున్నాయన్న నమ్మకం లేదుకాని, కాని చెట్టంతటి దయ్యం ఎదురుగుండా కనిపిస్తుంటే నమ్మక ఏం చెయ్యాలో తెలియటంలేదు. నమ్మి చెడినవాళ్ళు లేరు. నమ్మక పోతే చెడిపోతారు. ఎందుకైనా మంచిదని ఆంజనేయ దండకం సాంతం గుర్తుకు తెచ్చుకునే ప్రయత్నంలో పడ్డాడు.


"చెత్త మాట్లాడకు దయ్యాల్లేవు గియ్యాల్లేవు." అన్నాడు విశ్వనాథం. జుట్టు విరబోసుకున్న ఆడది మరోసారి "హిహిహి" అంటూ వికటాటహాసం చేసింది. తను చిన్నప్పుడు అంటే లాస్ట్ యియర్ వరకు ఇకిలిస్తే నెహ్రూ చాలా గొడవ చేసేవాడు. నెహ్రూ ఇప్పుడిక్కడ ఉండి ఈ నవ్వు వింటుంటే.... అన్న ఆలోచన వచ్చింది బెనర్జికి. బహుశహ నెహ్రూని దేవుడు కనిపించి" నువ్వు జీవితాంతం బెనర్జి ఇకిలింపు వింటావా? లేక ఈ భయంకరమైన నవ్వు వింటావా? ఏదో ఒకటి తప్పదు" అంటే బహుశహ నెహ్రూ తన ఇకిలింపే ఎన్ను



కుంటాడని తోచింది బెనర్జికి.

అమ్మాయి పళ్ళు నవ్వింది. ఈ సారి నవ్వుతోపాటు ఆ అమ్మాయి కర్ర ఝళి పించింది. బెనర్జి, విశ్వనాథం వెనకాల దాక్కున్నాడు. విశ్వనాథం బీదరికంలో పుట్టి పెరిగాడు. "డబ్బివేసేగాని ఒక్క అడుగు కూడా వెయ్యనియ్యను" అని పేచీ పెట్టే బూచుల్లాంటి కాబూలీ వాళ్ళను చూశాడు. అందుకని ప్రస్తుత పరిస్థితి అతన్ని అంతగా భయపెట్ట లేదు.

"మర్యాదగా అడ్డు లేస్తావా? లేవా? ... నీ చేతిలో కట్టె లాక్కుని నిన్నే వడ్డించ మన్నావా?" అని గర్జించాడు విశ్వనాథం.



చెట్ల వెనకాతల ఏదో జర జర పాకుని పోతున్న శబ్దం అయింది. డిటెక్టివ్ సిని మాలో అర్ధరాత్రి సీనులో నక్క అరుపు లాగా దూరంగా నక్క కుయ్యోమంది

"మెయిన్ హాస్టల్ కు పోయి మా అన్నయ్య గదిలో పడుకుందాం" అని సూచించాడు బెనర్జి

"ఇంత పిరికితనం ఉంటే నువ్వు విద్యార్థి నాయకుడివిగా పనికిరావు. ఒక వేళ నాయకుడనేవాడు కొన్ని పరిస్థితులలో భయపడ్డా భయపడటు బయటకి 'తెలపకు' అంటూ నాయకుడి లక్షణాలు బోధించాడు విశ్వనాథం.

ఆ సమయంలో కాకి నిక్కరు కట్టుకున్న ఓ మగ ఆకారం చెట్ల వెనకనుంచి బయ టికి వచ్చి "పదవే" అని ఆ ఆడమనిషి జబ్బ పట్టుకుని లోపలికి నడిపించుకుపోతూ ఆగి "పిచ్చిది బాబూ, అది రోడ్డు మీన మడుసుల్నేకపోయినా అటానే అరుసా ఉంటుంది. నానందుకనే ఎంటనే నెగిసి రాలేదు. మీగొంతుకిన్నాక ఓరో సదూకునే బాబులే అయ్యుంటారని పొరొచినాను. ఈ సందు మొగకాడ హెట్ట లెట్టినారంట కదా" అన్నాడు.

"అవును" అన్నారు విశ్వనాథం. బెనర్జి వాళ్ళకి దేవుడు ప్రత్యక్షమైనంత సంబ రంగా ఉంది.

'పోయి తొంగోండి బాబు పొద్దుపోనాది' అంటూ కదిలాడు ఆ కాకినిక్కరు అతను పిచ్చి మనిషితో.

# 11

కృష్ణారావు, బెనర్జి, విశ్వనాథం పున్న ఇంట్లోనె ఉంటున్నాడు. తను, ఆ క్రితం రాత్రి జరిగిన కథ బెనర్జినుంచి విన్నాడు. సాయంత్రం అప్పేసరికి టామ్ టామ్ వేశాడు సాయంత్రం వాలీబాల్ కోర్టు దగ్గర తమాషా జరుగుతుందని చెప్పాడు. అందు కని ఓ పదిమంది ఉత్సాహంగా తమాషా చూడ్డానికి వచ్చారు.

సిరిపురం ఇళ్ళమధ్య విద్యార్థులు ఆడు కోడంకోసం రెండు మూడు వాలీబాల్ కోర్టులు కట్టారు. కాలక్షేపానికి ఆట వచ్చినా రాకపోయినా చాలా మంది చేరేవారు. ఆ సాయంత్రం వాలీబాల్ దగ్గర ప్రేక్షకులు కబుర్లు చెప్పుకుంటున్నారు.

అప్పుడు కృష్ణారావు హఠాత్తుగా "మన ప్రవరులిద్దరూ రాత్రి వస్తుంటే ఓ జీడి తోటల వరూధిని అడ్డుకొట్టిందట" అన్నాడు.

"ఆ తరువాత?" ఉత్సాహవంతులు ప్రశ్నించారు.

"తన కోర్కె తీర్చి కదలమందిట" అని కృష్ణారావు పుంజుకున్నాడు.

"గురూగురూ! మీరు ప్రబంధాలుకూడా చదివారా?" అని ఆశ్చర్యంగా అడిగాడు బెనర్జి.

"తెలుగులోఅత్యుత్తమ సెక్స్‌సాహిత్యం మన ప్రబంధాలు అని అర్థం కాకపోతే టకా తాత్పర్యాలు ఉండనే ఉంటాయి. అందుకని పద్యాలుగో ఏపే చదివాను" అన్నాడు కృష్ణారావు.

"అప్పుడేమైందిట?" శ్రోతలు ప్రశ్నిం చారు ఉత్సాహంగా.

"ఏముంది. బెనర్జి ఇకిలించి, చేతులు పెట్టి ఆ పిల్లను వెనక్కి తోశాడుట. దాంతో ఆ పిల్ల ఇదిగో నీ గోళ్ళు ఎల్లా గుచ్చుకు న్నాయో చూడు ..." అంటూ అని చెప్పుకు పోతున్న కృష్ణారావుని అడ్డు కొట్టి.

"పాపం, ఆ అమ్మాయి పిచ్చిది. ఆపిల గురించి అసహ్యంగా మాట్లాడకు' అన్నాడు విశ్వనాథం.

"మదపిచ్చి" అన్నాడు కృష్ణారావు. అతనికి ఆడవాళ్ళమీద సదభిప్రాయం లేదు

'చిన్నప్పుడు నువ్వు తల్లిపాలు కాక ఏ వేశ్య పాలో తాగుంటావ్?" అన్నాడు విశ్వనాథం. ఆ దెబ్బ కృష్ణారావుకి సూటిగా తగిలింది. అతని తల్లి అతని రెండో ఏట లేచిపోయింది. ఆ విషయం తెలిసే విశ్వ నాథం అన్నాడనుకుని కోపంతో పిడికిళ్ళు బిగించి విశ్వనాథం మూతి మీద కొట్టాడు. విశ్వనాథం నోట్లోంచి రక్తం కారింది.

విశ్వనాథంకి విపరీతంగా కోపం వచ్చి ఎగిరి కృష్ణారావు డొక్కలో తన్నాడు. ఇద్దరు దాంతో కలియబడ్డారు. ప్రేక్షకులు విడదీశారు.

సాయంత్రం జరిగిన గొడవ ప్రసక్తి రాత్రి మెస్సులో భోంచేసుంటే వచ్చింది. అంతావిన్న వడ్డించే కుర్రాడు "ఆ గుంట శానా మంచిది బాబులూ, ఆ మంచితనం దాన్ని ముంచేసింది. దానికో స్టూడెంట్ బెమలు కలిపించి పాడుజేశాడు. దాంతో దీని మతి పోనాది. మదపిచ్చి దానికి కాదు బాబు. ఇంటికాడ నుంచి డబ్బులొస్తే తిన్నగా సదూకోక బలాదూర్లు తిరిగె మారాజులకి" అన్నాడు.

కృష్ణారావు వంచిన తల ఎత్తలేదు.




# 12

సుబ్బారెడ్డి గ్రూపు గెల్చింది. ఆ గ్రూపు లోవున్న బెనర్జి గెల్చాడు. నెహ్రూ కూడా మూడో సంవత్సరపు విద్యార్థుల రిప్రజెంటె టివ్‌గా గెల్చాడు. లా నుంచి రాజు పోటీ చేద్దామనుకున్నాడుగాని, అతను అంత క్రితం ఏడు ఎలక్షన్స్‌లో ఓడిపోవడం చేత అతనో నిలబడటానికి ఎవరూ ఒప్పుకో లేదు. అందుకని విద్యార్థులకి సేవజేసే అవ కాశం రాజుకి లేకపోయింది.

ఆయేడు గేమ్సుకి ఎగేమురాని రంగారావ్ జనరల్ కాప్టెన్ అయ్యాడు. రాజు "గురూ! నువ్వే గేమ్ ఆడ్తావేంటి?" అని అడిగాడు.

"చదరంగం" అన్నాడు రంగారావ్. రంగారావ్ చదరంగానికి ముందర కేప్టెన్ అయి ఆ పైన జనరల్ కెప్టెన్ అయ్యాడు. అంతవరకు చదరంగానికి కేప్టెన్ లేదు ఆ యేడు చదరంగానికి ఓ కేప్టెన్ కావల్సి వచ్చింది. ఎందుకంటే రంగారావుకి ఆ ఆట కొద్దిగావచ్చు. అతను కేప్టెన్ అవాల్సిన అవసరం కొందరికి చాలా ఉంది.

రంగారావ్ తండ్రి యూనివర్సిటీలో పెద్దవాళ్ళకి పెద్ద ఫ్రెండ్ అందుకని చిన్న పదవులంటే కిట్టవు నాటకాల సెక్రటరీగా ఉందా మనుకున్నాడు కాని, అప్పటికే

వాళ్ళ బాబయ్యా కొడుకు ఆ పదవి నిర్వహిస్తున్నాడు. మెస్సుకి నిలబడదామంటే వాళ్ళ అన్నయ్యా బామ్మర్ది అందులో సర్దుకున్నాడు. ఆడపిల్లల హాస్టల్‌కి నిలబడటం గురించి ఆలోచించాడు కాని దానికి తను ప్లాస్టిక్ సర్జరీకి విపరీతంగా గుర్రైతేకాని నమ్మకం కల్గించే అంతగా ఆడపిల్లగా కనిపించదు. అందుకని జనరల్ కేప్టెన్‌గా ఎన్నికయ్యాడు.


రాజుకి, రంగారావ్‌కి అందులో మంచి స్పర్ధలు రాలేదు. ఎందుకంటే రాజుకి పదవులగురించి ఉత్సాహపడే ధైర్యం తగ్గింది. కాని ఆ యేడు క్రికెట్ టీమ్‌లోంచి రాజుని తీసేశారు. అదిమాత్రం రాజు భరించలేకపోయాడు. అందుకని ఆటల విషయంలో చాలా అన్యాయాలు జరుగుతున్నాయని, రంగారావ్ కెప్టెన్‌గా ఉండతగడని కేవలం అధికారులకి కావలసినవాడవటంచేతే అతను పదవిలో వున్నాడని ఆటల విషయంలో పక్షపాతం పనికిరాదని సంతకాల సేకరణ మొదలుపెట్టాడు. వందలకొద్దీ విద్యార్థులు దానిమీద సంతకాలు పెట్టారు. రంగారావ్ సింహాసనం కదలటం మొదలుపెట్టింది. రాయబారాలు జరిగాయి. ఆ పైన ఆట వచ్చి దెబ్బలాట ఆడటంరాని ఓ విద్యార్థిని టీమ్ లోంచితీసేసి రాజుని టీమ్‌లో వేశారు.

రాజు తన ఆరోపణలను విరమించుకున్నాడు. సంతకాలు పెట్టిన విద్యార్థులకి ఆ ఉద్యమం బుస్సుమని లేచి తుస్సుమని ఆగిపోవటం నచ్చలేదు. వాళ్ళలో ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులున్నారు. వాళ్ళు "అందుకనే చెట్టు కింద ప్లీడర్‌ని నమ్మి ఎవరు నడవరాదు" అన్నారు. ఆరిపోతోందనుకున్న నిప్పుమళ్ళీ రాజుకుంది.

దీపావళి వచ్చింది. ఇంజనీరింగ్ విద్యార్థులు లా విద్యార్థులని తారాజువ్వల యుద్ధానికి ఆహ్వానించారు. లా విద్యార్థులు ఆనందంగా ఒప్పుకున్నారు. రెండు హాస్టల్స్‌కి మధ్య ఉన్న బీడు తోటలు కురుక్షేత్ర భూమికింద నిర్ధయించుకున్నారు. సాయంత్రం అయ్యేసరికి వందలకొద్దీ తారాజువ్వలు, తూటాలు ఇరుపక్షాలవాళ్ళు పోగేసుకున్నారు. మైకులు పెట్టారు. గ్రామఫోన్ రికార్డులు వేశారు. సీనారేకు డబ్బాలు బాదారు.

"చెట్టుకింద ప్లీడర్లు చెట్ల వెనకాతల దాక్కోకుండా ముందుకొచ్చి మగాళ్ళలాగా యుద్ధం చెయ్యాలి."

"పెంటల దొరలూ! నోటి వాగుడు కట్టిపెటండి సాయంత్రం జరగబోయే యుద్ధంలో ధైర్యంగా మీరు నిలబడినప్పటి మాటకదా!"



హైకోర్టు భవనం (హైదరాబాద్)

ఇల్లా పరస్పరం తెలుగు సినిమాల్లో యుద్ధానికి ముందు పద్యాల్లో ఎత్తిపొడుచుకునే విధంగా ఎత్తిపొడుచుకున్నారు. సాయంత్రం అయినకొద్దీ ఉత్సాహం పుంజుకుంది. మిగిలిన కోర్సుల్లో వాళ్ళు వాళ్ళ అభిమానాలకొద్దీ ఇటూఅటూ జేరిపోయారు. దీపాల వేళకి ఇటు బెనర్జి, కృష్ణారావ్ విశ్వనాధంవాళ్ళు, అటు, నెహ్రూ, సుబ్బారెడ్డి. రాజు నిలబడ్డారు. నెహ్రూని. సుబ్బారెడ్డిని చూడగానే బెనర్జీకి అలనాడు అర్జునుడికి కలిగిన సమస్యలాంటిదే కలిగింది.

"బెనర్జీ! తారాజువ్వల యుద్ధంలో, అన్నా నాస్తి, ప్రెసిడెంటూ నాస్తి! కాగినవళ్ళే శిస్తి! విజృంభించు" అన్నాడు కృష్ణారావ్.

మొదట యుద్ధం. తమాషాగానే జరిగింది. కాని కొంతసేపు అయ్యేసరికి ఎవరో కావాలని తారాజువ్వలు నిజంగా మనుషుల మీదకే తిన్నగా వదుల్తున్నారని కొందరికి అనుమానం వచ్చింది. ఆ స్టూడెంట్ల గుంపులో ఊళ్ళోనుంచి వచ్చి ఏదో రౌడీమూక చేరినట్టు రెండు పార్టీల వాళ్ళకి అనుమానం వేసింది.


లా వాళ్ళు వెనక్కి తగ్గారు. "ఆడవాళ్ళలాగా లా వాళ్ళు పారిపోరాదు. ఢుం.... ఢుం...ఢుం" అని ఇంజనీరింగ్ వాళ్ళ మైకులు అరిచాయి దాంతో వర్గ పోరాటం తిరిగి ఉధృతంగా సాగింది.

ఉన్నట్టుండి ఎవరివో ఇంజనీరింగ్ విద్యార్థి బట్టలు అంటుకున్నాయన్న గొడవ బయల్దేరింది ఇంజనీరింగ్ కుర్రాళ్ళు యుద్ధం ఆపారు. లా వాళ్ళ మైకులు "ఉత్తర కుమార ప్రజ్ఞలు ఏమయ్యాయి!" అని వేళాకోళం ఆడాయి. ఇంజనీరింగ్ కుర్రాళ్ళు ఆవేశం తెచ్చుకుని యుద్ధం చెయ్యటం మొదలుపెట్టారు. అవతలవాళ్ళు విసుర్తున్న తారాజువ్వలు అగ్నిదేవుడి కోపంతో ... ఆ పైన తమ జువ్వలు గురిగా వదలటం మళ్ళీ మొదలుపెట్టారు ఇంజనీరింగ్‌వాళ్ళు.

"ఒక విషాద సంఘటన. ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థి ప్రసాదరావ్‌కి, బట్టలు అంటుకుని ఒళ్ళుకాలింది. అందుకని యుద్ధ విరమణ ప్రతిపాదిస్తున్నాం" అన్నాయి ఉన్నట్టుండి ఇంజనీరింగ్ మైకులు.

వెంటనే యుద్ధం ఆగిపోయింది.

బెనర్జి, విశ్వనాథం, కృష్ణారావ్ అక్కడ



డకు చేరారు. ఇంజినీరింగ్ కుర్రాళ్లు కొందరు చిన్న మంట వేసుకుని చలి కాగుతున్నారుట. కాని ఇంతలో ఒక తారాజువ్వ వాళ్ళ మీదకి రావటంతో అందరు హడావిడిగా తప్పుకున్నారట. ప్రసాదరావ్ తప్పుకోబోగా బట్టలు అంటుకున్నాయిట. హడావిడి తగ్గి అందరికి తెలివి వచ్చేసరికి ప్రసాదరావ్ బటలు అంటుకున్నటు అతను బాధతో అరుసున్నట్టు తెలుసుకున్నారుట. వెంటనే అతన్ని ఇసకలో పొర్లించి మంట లారేశారు.

డక్టరు, వార్డెనువచా రు-వ్యవధిలేకుండా కె జి. హెచ్. లో జేర్చారు. ప్రసాదరావ్ మూడోరోజున ఈ లోకాన్ని విడిచిపెట్టాడు ప్రసాదరావ్ హరిజనుడు, అతని తల్లిదండ్రులు దరిద్రులు ఇతను ఒక్కడికే చదువు అబ్బింది. స్కాలర్ షిప్‌లతో చదువుకుంటున్నాడు. ఇతను చదివి తలకెత్తుతాడని వాళ్ళు ఆశిసున్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులందరు చందాలు వేసుకుని టి. యమ్. ఓ. పంపారు. ప్రసాదరావ్ అన్న వాళ్ళ పల్లెటూరు నుంచి వచ్చాడు. మంచగదిలోంచి తమ్ముడి శవం అప్పచెప్పుకున్నాడు. ప్రసాదరావ్ ఇంజినీరింగ్ విద్యార్థులు వెనకాతల నడుస్తుండగా ఘనంగా శ్మశానానికి ప్రయాణం చేశాడు. అతన్ని పాతిపెట్టి తలా గుప్పెడు మన్ను జల్లారు. దాంతో నే ప్రసాదరావు తాలూకు కుటుంబపు ఆశలు పూడ్చి పెట్టారు.

## 13

ఆదివారంపూట మెస్సులో దండిగా భోం చేసి కూర్చున్నారు: బెనర్జి, విశ్వనాథం, కృష్ణారావు. బెనర్జికి కళ్లు మూతలు పడుతున్నాయి. విశ్వనాథం కృష్ణారావు మళ్ళీ స్నేహంగా నే ఉంటున్నారు.

"ఎప్పుడు పసపిల్లాడిలాగ నిద్రేనా!" అంటూ విసుక్కున్నాడు కృష్ణారావు.

"నిద్రను మించిన సుఖంలేదు. నిశ్చింతగా వుండగలిగిన వాళ్ళే నిద్రపోగలుగుతారు" అన్నాడు విశ్వనాథం.

బెనర్జి నవ్వాడు.

"నిద్రను మించిన సుఖాలు, నిద్రను వదులుకుంటేనే దొరుకుతాయి" అన్నాడు కృష్ణారావు. బెనర్జి నవ్వాడు.

నీ మాట లెప్పుడూ కవిత్వం లా వుంటాయి" అన్నాడు బెనర్జి

"అందుకనే స నంటే అమ్మాయిలు పడిచస్తారు అంటూ కృష్ణారావు కాలరెత్తాడు.

లక్ష్మీటాకీసు దగ్గర అమ్మాయిలా!' విశ్వనాథం వేళాకోళం చేశాడు.

"వాళు మాత్రం అమ్మాయిలు కారా!" ప్రశ్నించాడు కృష్ణారావు.

"వాళ్ళు ఎవరు దబ్బిస్తే వాళ్ళనే పొగుడ్తారు' జవాబిచ్చాడు విశ్వనాథం.

బెనర్జి మాటలో పాల్గొనలేదు. వింటున్నాడు. అతనికి ఈ విషయాలు వినడంలో ఉత్సుకత అప్పుడప్పుడే ఏర్పడుతోంది.

"నువ్వయ్యా! నిన్ను పొగుడ్తారేమో చూడు!" సవాలు చేశాడు కృష్ణారావు

"నేను వెళ్ళను. నాకా ఖర్మ పట్టలేదు"

'చాతకాదను. అస్ఖలిత బ్రహ్మచారులుగా పెళ్ళాల్దగ్గరికి వెళ్తే మీకు మొదటి రాత్రంతా "రసాభాసే."

"పోనీలే."

"బెనర్జి. చూడు! ఈ విశ్వనాథం దరిద్రుడు. నువ్వు మహారాజా ఓడ్డవి. మన హాస్టలుచుటూ ఇళ్ళు కట్టడానికి సాయపడుతున్న అప్పలమ్మలనుచూడు. ఎంత బాగున్నారో! అంతమంది అప్పలమ్మల్నిచుట్టూ ఉంచుకుని నుప్వూరుకోడం బాగాలేదు' అని బెనర్జికేసి తిరిగాడు కృష్ణారావు.

నువ్వు అప్పలమ్మలు. అప్పలమ్మలు అంటూ ఆ మాట వాడటం చాలాసారు విన్నాను. అప్పలమ్మ అనేది ఓ జాతా?" అని ప్రశ్నించాడు విశ్వనాథం.




"మా వూళ్ళల్లో తూర్పునుంచి వచ్చి ఇళ్ళలో పాచి పని చేసే ఆడవాళ్ళను అప్పలమ్మలంటారు. వాళ్ళకి నీతి జాతి ఉండదు."

"తూర్పునుంచి వచ్చి పనిచేస్తున్న ఆడ వాళ్ళ అందరి పేర్లు అప్పలమ్మలేనా?"

"చాలామందికి అప్పలమ్మ. అప్పలకొండ అంటూ పేర్లుంటాయి. అందుకని అల్లా అంటారు.

"మీ బెజవాడలో చాలా మందికి దుర్గమ్మ, దుర్గి, దుర్గాలు పేర్లుండవా! తిరుపతి దగ్గర వాళ్ళకి వెంకమ్మ. వెంలాంటి పేరుంటాయికదా! మరి మీ ఊరు నుంచి వెళ్ళి ఇంకో ఊళ్ళో పాచిపనులు చేసేవాళ్ళని దుర్గమ్మలు అనాలా?"

"దురమ్మ అన్న పేరు అన్ని వర్ణాలవారు పెట్టుకుంటారు."

"ఇక్కడా అంతే. బెనర్జి నాయనమ్మ పేరు అప్పలమ్మ మా పిన్ని అప్పల లక్ష్మీ నరసమ్మ. అంతదాకా ఎందుకు? డాబా గార్డెన్సులో ఉన్న మీ చుట్టాలావిడ పేరు అప్పల నరసమ్మ కాదా!" అని విశ్వనాథం అనేసరికి కృష్ణారావుకి జవాబుతోచలేదు. జవాబు చెప్పలేనప్పుడు అందరు చేసేటట్టే కృష్ణారావు మొండికేశాడు.

"నేనుచెప్పేవాళ్లు అలగా జనం. వాళ్ళకి నీతి జాతి ఉండదు. అందుకని అలగా జనం అనటానికి అప్పలమ్మ లంటారు."

"మీ ఊళ్ళలో మాత్రం నీతిజాతి లేని వాళ్ళుండరా? ఆర్థికంగా వెనకబడిన వారిని, వళ్లు కొవ్వెక్కిన వాళ్ళు ఏదో ఒకటి అంటూనే ఉంటారు."

"ఈ ఊళ్ళో అప్పలమ్మలకి నీతుండదు. రూపాయికూడా కక్కుర్తి పడ్తారు" అన్నాడు కృష్ణారావు. అతని మాటల్లో చిన్నప్పటినుంచి వాళ్ళ ఊళ్ళలో విన్న మాటల ప్రభావం కొట్టవచ్చినట్టు కన్పిస్తోంది. అది తప్పవటానికి వీల్లేదన్న ఆత్మవిశ్వాసం కృష్ణారావుకుంది.

"డబ్బున్నవాళ్ళే డబ్బుకు కక్కుర్తి పడుతున్న ఈరోజుల్లో పేదవాళ్ళు పడటంలో ఆశ్చర్యంలేదు. దాని మాటకేం గాని నువ్వు ఇక్కడ పనిపాట్లు చేసుకునే ఆడవాళ్ళకి నీతి తక్కువని రుజువు చెయ్యగలవా?" విశ్వనాథం సవాల్ చేశాడు. బెనర్జికి కుతూహలం పెరిగిపోయింది. అది తెలిసి తెలియని తనం. అవినీతిపట భయం, కుతూహలం రెండూ ఉన్నస్థితి.

"సరే విశ్వనాథం! నేనన్నది కాదనటమే నీకు ముఖ్యోద్దేశం. ఎప్పుడో అక్కర్లేదు. ఇప్పుడే రుజువు చేస్తాను. చూడు అక్కడ చెట్టుకింద కూర్చుని పాలిస్తోంది. దాన్ని పిలుస్తాను. దాన్ని ఎంచుకోడానికి కారణం దానికి పెళ్ళయింది. పిల్లాడున్నాడు. అయినా అది డబ్బుకు పరిగెత్తుకొస్తుంది చూడండి" అన్నాడు సవాలు స్వీకరిస్తూ కృష్ణారావు.

పక్క గదుల్లో కుర్రాళ్లుకూడా పోగయ్యారు. కృష్ణారావు పర్సులోంచి రెండ్రూపాయిల నోటు తీశాడు. బెనర్జి ఆ నోటు చూసి దిగ్భ్రమ చెందాడు. ఆ నోటు. మూల నల్ల ఇంకు చుక్క ఉన్ననోటు తను నిన్న పోగొట్టుకున్న నోటు. అది కృష్ణారావు చేతిలోకి ఎలావచ్చింది! విశ్వనాథం చెవి కొరికాడు బెనర్జి. "ఎర్రచీర కట్టుకున్న పిల్లా నా పెళ్ళామే అన్నాడట వెనక కడు" అంటూ విశ్వనాథం బెనర్జీని మందలించాడు. కృష్ణారావు ఆ నోటు తీశాడంటే విశ్వనాథం నమ్మలేకపోయాడు. విశ్వనాథానికి కృష్ణా

రావు అంటే గొప్ప అభిప్రాయంలేదు. కాని మరీ అంతనీచమైన అభిప్రాయమూ లేదు

కృష్ణారావు కిటికి దగ్గరకువెళ్ళి ఆ రెండు రూపాయల నోటు ఆ ఆడమనిషికి చూపిస్తూ చెయ్యూపాడు. నిజానికికృష్ణారావుమూడ్రోజులుగా ఆ మనిషికి సైగలు చేస్తూనేఉన్నాడు మొదటి రెండ్రోజులు ముభావంగాఉన్న ఆ మనిషి నిన్న కొంచెం చిరునవ్వు నవ్వింది. అందుకనే ఈ రోజు ధైర్యంగా కృష్ణారావు ఆ మనిషిని ఎంచుకున్నాడు.

ఆ మనిషి ఆ నోటు చూసింది. చుట్టూ చూసింది. దూరంగా మగవాళ్ళు చుట్ట కాల్చుకుంటున్నారు. వాళ్ళకేసి నిదానంగా చూసి, వెనక్కి తిరిగి కృష్ణారావుని చూసి నవ్వుతూ రమ్మన్నట్టు సైగ చేసింది ఆ తర్వాత పిల్లాణ్ని చీర ఉయ్యాలలో పడుకోబెట్టి జీడి తోటల్లోకి నడిచింది

కృష్ణారావు వెనకపడ్డాడు. విశ్వనాధానికి మొదటిసారిగ కృష్ణారావు అభిప్రాయం నిజమేనన్న అనుమానం కలుగజొచ్చింది కాని అయిదు నిముషాలు ఆగనిచ్చి ఆ మనిషి తాలూకు మగవాళ్ళు జీడి తోటల్లోకి వెళ్ళటం చూసి అనుమానం కలిగింది అందుకని బెనర్జి విశ్వనాథం వాళ్ళని కొంచెం ముందు పడనిచ్చి వాళ్ళ వెనక పడ్డారు.



వీళ్ళు వెళ్లేసరికి ఆ మగవాళ్ళు కృష్ణారావుని గొడ్డుని బాదినట్టు బాదుతున్నారు ఆ మనిషి కృష్ణారావుకి బుద్ధి చెప్పాలని ఉద్దేశిస్తున్నట్టు తెలుస్తూనేవుంది.

"ఎవడవ సచ్చినోడా! నీ బతుకు బుగ్గయిపోను. నీ అమ్మ మాతరం ఆడది కాదుట్రా! నాను నీ కాడదానినాగా కనిపించానా?" అంటూ బూతులు తిడుతోంది.

విశ్వనాథం కృష్ణారావుకి మతిస్థిమితం లేదని వాళ్ళతో అబద్ధం చెప్పి, క్షమాపణలు చెప్పుకుని కృష్ణారావుని బట్టలు చిరిగిన కృష్ణారావుని వీపు కమిలి కృష్ణారావుని హాస్టలుకు తీసుకువచ్చారు. పర్యవసానం




గా్యరా జూసిన బెనర్జీ ఉత్సాహం నీళ్ళు కారిపోయింది. అపసవ్య మార్గాల్లో ప్రయాణం చెయ్యరాదని ఒట్టు పెట్టుకున్నాడు ఇతర్ల అనుభవాలనుంచి నేర్చుకునేవి చాలా ఉంటాయి

హాస్టల్లో మిగిలినవాళ్ళు అయితే కృష్ణారావు వాళ్ళు తిప్పలమ్మలా! నిప్పులమ్మలా అంటూ వేళాకోళం చెయ్యటం మొదలెట్టారు. చచ్చిన పామునింకా చంపటం విశ్వనాధానికిష్టంలేదు అందుకని అందరికీ చెప్పనిచ్చి

"మంచివాళ్ళు, చెడ్డవాళ్ళు అన్ని తెగలలో అన్ని వర్గాలలో అన్ని ఊళ్ళల్లో ఉంటారు మనుషులు తాము చెందిన వర్గం తప్పించి మిగిలిన వర్గాలన్ని పుచ్చిపోయాయని, వాటికి నీతి జాతి ఉండవని అనుకుంటారు. అలా అనుకోవడం వాళ్ళ ఈగోకి చమ్మగా ఉంటుంది. ఆర్థికంగా ముందున్న వర్గాలు వెనకున్న వాళ్ళని వేళాకోళం చెయ్యటం. రాష్ట్రంలోనే ఒక ప్రాంతం వారికి మరొక ప్రాంతం వాళ్ళ మధ్య అనుమాన ద్వేషాలనే అగధాలు తవ్వుతుంది" అన్నాడు

కృష్ణారావు మాట్లాడలేదు. బెనర్జి తన రాజకీయ జీవితంలో గుర్తుంచుకోవాల్సిన సూత్రం ఆరోజు విశ్వనాధం నుంచి నేర్చుకున్నాడు. ఈ విశ్వనాధానికెన్ని తెలుగు తన భావాలు ఇంత స్పష్టంగా చెప్పగలగటం ఎక్కడ అభ్యసించాడో అనుకున్నాడు బెనర్జి.

## 14

రెండవ సంవత్సరం వాళ్ళకి సర్వేయింగ్‌లో లెవెలింగ్ నేర్పుతారు. సగటు సముద్రపు మట్టానికి ఏది ఎంత ఎత్తులో ఉందో నిర్ణయించటం చాలా సరదాగా వుంటుంది. సరదాగా ఉండనిది ఏడున్నర గంటలకల్లా కాంటిన్ షష్టిపూర్తి మహల్, ఆర్ట్స్ కాలేజీకి ఎదురుగుండా ఉన్న జాగాల్లో సిద్ధంగా ఉండటమే టైము కుండకపోతే టైముకి పూర్తికాదు. టైముకి పూర్తికాకపోతే మధ్యాహ్నం క్లాసులు పోతాయి. మొదటి సంవత్సరం సర్వేయింగ్ శనివారం ఉంటే రెండో యేడు గురువారానికి మార్చారు వర్క్‌షాప్ శనివారం పెట్టారు.

మొదటి సంవత్సరం సర్వేయింగ్‌కి వచ్చిన మేష్టరు బద్ధకిస్టుడు. ఆయన లేటుగా వచ్చి లేటుగా వచ్చిన వాళ్ళని క్షమించి వదిలిపెట్టేవాడు. రెండో యేడు, ఆ క్రితం సంవత్సరం బిల్డింగ్ మెటీరియల్స్ చెప్పిన మేస్టర్లు వాటాకి వచ్చింది సర్వేయింగ్. సర్వేయింగ్‌కి సెషనల్ మార్కులున్నాయి. అందుకని ఆ మేషరికి కసితీర్చుకునే అవకాశం వచ్చింది. పైగా ప్రాక్టికల్స్‌కి ఎటెండెన్స్ ముఖ్యం. అది ఉదారంగా చేసుకుని ఆ మేష్టరు ఏడుంపావుకల్లా వచ్చి కూర్చుని ఏడున్నరకి ఆలస్యంగా వచ్చిన వాళ్ళందరికి ఆబ్సెంట్ వేస్తూ ఉండేవాడు. అందుకని ఆయన్ని ఆయన పెళ్లాం ఇంట్లో ఉండనివ్వదని అరిస్తేనే వీధిలోకి తరిమేస్తుందని విద్యార్థులు చెప్పుకుంటారు.

ఆరోజు ఇరవై మంది ఆలస్యంఅయ్యారు.

మేష్టరు విప్పులు తొక్కిన కోతిలా గెంతాడు. అందరికి అబ్సెంట్ వేశాడు, అయితేవాళ్ళు డేస్కాలర్స్. యూనివర్సిటీ బస్సు రావటం ఆలస్యం అయిందని అబ్సెంటువేసే డ్రైవర్‌కి. కండక్టర్‌కి. రిజిష్ట్రార్‌కి వెయ్యాలని. తమకి వెయ్యటానికి వీల్లేదని దెబ్బలాడారు.

మేష్టరు ఒప్పుకోక తప్పలేదు అందుకని ఆరోజు ఆయన మూడ్ పోయింది.

టైము తొమ్మిదిన్నరవుతోంది. ఇంగ్లీషానర్స్ అమ్మాయిలు. ఎకనామిక్స్ ఆనర్స్ అమ్మాయిలు. ... ఆర్ట్సు కాలేజీ అమ్మాయిలు, సైన్సు కాలేజీ అమ్మాయిలు వచ్చే టైమవుతుంది. ఆడపిల్లల హాస్టలునుంచి బస్సులు వచ్చే వేళయింది. ఇంజినీరింగ్ విద్యార్థులు. టెలిస్కోపులు సర్దుకున్నారు, బెనర్జికి ఆ క్రితంరోజు కృష్ణారావు అన్న మాటలు గుర్తుకు వచ్చాయి.

* * *

కృష్ణారావుకున్న బుద్ధి పుట్టుకతో వచ్చింద పుడకలతో గానిపోదు. తన్నులు తిన్న వారం రోజుల్లో మనిషి పుంజుకున్నాడు. ఆ క్రితంరోజు బెనర్జితో.

"మనం సర్వేయింగ్ చేస్తుంటే, ఆడపిల్లలు క్లాసుల్లోకి వెళ్ళకుండా మనకి వరండాలో నిలబడి బలే పోజులు కొడుతూ ఉంటారు చూశావా గురూ!" అన్నాడు.

ఛ ఛ" అన్నాడు బెనర్జి అది ఛీత్కారం కాదు. అందులో "ఇంకా చెప్పు" అన్న కోరిక వుంది.

"నిజం గురూ, నేను మొన్న టెలిస్కోప్ షష్ఠిపూర్తి మహల్ (ఆడపిల్లల విశ్రాంతి గృహం) కిటికీగుండా లోపల కూర్చున్న ఇంగ్లీషానర్స్ అమ్మాయికి ఫోకస్ చేశాను. దాన్నంప తెగ అది అసలు సిసలైన రకం గురూ! అది నేను చూస్తున్నానని తెలిసి ఒంటె పమిట సర్దుకోడం."

"నువ్వు మరను. అల్లా ఎవరూ చెయ్యరు"

"నువ్వు మరీ సత్తెకాలపువాడివి బెనర్జి! నువ్వు ఆర్ట్స్ కాలేజీ మేడమీదకు ఫోకస్ చేసి చూడు. మనం చూస్తున్నామని తెలిసి వాళ్ళు వాళ్ళెలా విరుచుకుంటారో తెలుస్తుంది".

"ఆ విషయం వాళ్ల ప్రిన్సిపాల్‌కో, మన ప్రొఫెసర్‌కో. రిపోర్టుచేస్తే లేక మనం చేస్తున్నప్పుడు మన మేష్టరు చూస్తేనో" అంటూ అనుమానం వ్యక్తపరిచాడు బెనర్జి.

"నీ కాడపిల్లల విషయం బొత్తిగా తెలియదు. వాళ్లు వాళ్ళకేసి ఎవరు చూడటం లేదంటే చాలా బాధపడ్తారు చూస్తున్నారని తెలిస్తే బోల్డు గర్వపడ్తారు. అందుకని రిపోర్టిచ్చే దెవరు! మనం చూస్తున్నప్పుడు ఒకొక్కత్తికి ఎంత కులుకొస్తుంది! ఎన్ని ఎయ్యారాలు పోతుంది! ఇంక మేష్టరంటావా! ఆయనా అంతే మనకి హెల్పు చేస్తున్నటు చేస్తూ ఆయన అటుకేసే చూస్తాడు. వాళ్ళుమాత్రం ఉప్పుకారం తింటున్న మనుషులుకారూ! డే స్కాలర్స్ చెప్పటం వినలా. మన కాంక్రీటు మేష్టరు ఎప్పుడూ బస్సులో ఆడపిల్లలకి ఎదురుసీట్లలోనే కూర్చుంటాడని అంటూ కృష్ణారావు బెనర్జికి సంశయ నివృత్తి చేశాడు.

* * *

బెనర్జి మెదడులో ఇదంతా, సినిమాలో చిరంజీవి శేఖర్‌కి మతివచ్చే ముందు గతం అంతా గిర్రున కళ్ళముందు తిరిగినట్టు గిర్రున తిరుగుతోంది. ఒక్కసారి టెలిస్కోపుతిప్పి షష్ఠిపూర్తి మహల్ కేసి చూడాలనిపించింది. ఇటూఅటూ చూశాడు. మేష్టరు దరిదాపుల్లో లేరు. టెలిస్కోపు ఎడం పక్కని, ఆడపిల్లల విశ్రాంతి గదికేసి తిప్పాడు. బెనర్జి టెలిస్కోపు కెదురుగా పెద్ద మాటిక్స్ ఆనర్స్‌లో కొత్తగా చేరిన రుక్మిణి వచ్చింది. కదులుతున్న రుక్మిణి పాత్ ఆ టైముకి టెలిస్కోప్ ఆక్సిస్‌ని కట్ చేసింది. అదికేవలం కాకతాళీయం. బెనర్జి షార్ప్‌గా ఫోకస్ చేశాడు. నిజానికి బెనర్జి ఆ క్షణంలో ఫోకస్ చెయ్యగలిగినంత షార్పుగా అంతవరకు ఫోకస్ చెయ్యలేకపోయాడు. అవసరంబట్టి నేర్పు పెరుగుతుంది. రుక్మిణి తన్ని ఎవరో పట్టి లాగినటయి ఆగిపోయింది. అంతే టెంపరరీగా రెయకి వచ్చింది.

ఆపైన రుక్మిణి వెనక్కి చూసింది. వెనకాతల నడుస్తున్న అమ్మాయిచెప్పు రుక్మిణి చీరను తొక్కిపట్టి ఉంచింది. ఆ అమ్మాయి చెప్పు ఎత్తగానే రుక్మిణి చీరమీద స్టెప్పిన్సిల్ స్ట్రెస్ ఎక్ట్ చెయటం మానేశాయి. వెనకాతల అమ్మాయి "సారీ" అంది. "పరవాలేదు" అంటూ రుక్మిణి తియ్యగా నవ్వింది.

టెలిస్కోపులో మాటలు వినపడవు. అందులో కనపడిందల్లా రుక్మిణి వెనక్కి తిరగటం. అది తన "చూపుల తూపులు" తగిలి అన్న నిర్ణయానికి వచ్చాడు బెనర్జి. లేకపోతే రుక్మిణి వెనక్కి తిరిగి అంత తియ్యగా ఎందుకు నవ్వుతుంది అనుకున్నాడు.

సరిగ్గా ఇది జరుగుతున్న సమయంలో మేష్టరు, మూడ్ బాగాలేని మేష్టరు. ఎవరి మీదైన విరుచుకు పడదామని చూస్తున్న మేష్టరు. టైమ్‌తో పొజిషన్ మార్చుకుంటూ, రుక్మిణి నవ్వే వేళకు బెనర్జి దగ్గరకు వచ్చాడు.

"బెనర్జీ!" అన్నాడు గట్టిగా. పిల్చింది కృష్ణారావనుకున్నాడు బెనర్జి. అందుకని,

"ఆగ్గురూ!" అన్నాడు. గురువు ఆగలేదు.

"ఏమిటిదంతా?" అని ప్రశ్నించాడు.


"రుక్మిణి నన్ను చూసి నవ్వుతోంది గురూ! తియ్యగా ఉందా నవ్వు. వెన్నెలలా చల్లగా ఉంది" అన్నాడు బెనర్జి టెలిస్కోపుకి కన్నతికించి తల తిప్పకుండా.

విద్యార్థులంతా నిలబడిపోయి తమాషా చూసున్నారు.

"బెనర్జి, ఐ టెల్ యూ, స్టాప్ ఇట్."

అని అరిచాడు గురువు.

బెనర్జి రుక్మిణి నవ్వుల వెన్నెలలో తియ్యదనం జుర్రుకోడం. చల్లదనం అనుభవించటం మాని తలెత్తాడు. లెక్చరర్‌ని చూసి కంగారుపడ్డాడు.



"అబ్బే ఏం లేదు సార్. నేను లెవెల్ తీసుకుంటున్నా సార్" అంటూ అబద్ధంఆడాడు. ఈ గందరగోళంలో విశ్వనాథం లెవెల్‌బద్ద తీసుకుని వెళ్ళి టెలిస్కోపుకి అడ్డం నిలబడ్డాడు. అందుకనే లెక్చరర్ టెలెస్కోపులోంచి చూసేసరికి అందులో నవ్వులులేవు. వెన్నెల లేదు. 1.23 అనే పొడి అంకెలు కనిపించాయి. ఆయన ఏమనలేక మరోసారి "మాడ్ రోల్స్ (పిచ్చివేషాలు) వేస్తే ఊరుకోను" అని వార్నింగ్ ఇచ్చి వెళ్ళిపోయాడు.

బెనర్జీ బుద్ధిగా సర్వేచెయ్యడం మొదలుపెటాడు. కృష్ణారావు మాటలు వింటే తాను నష్టపోతాడన్న అనుమానం కలిగింది. కృష్ణారావు, అతను టెలిస్కోపు



పి. ఓ దొంగలు ఇంజనీర్లు గెలుస్తే కళ్ళల్లో నిప్పులు పోసుకుంటారు' అన్నారు అందులో కొందరు. "చెట్టు కింద వాళ్ళ దంతా లిటిగేషన్" అన్నారు ఇటు వాళ్ళు. ఆటగాళ్ళు. ఆటగాళ్ళ ఆదర్శం మరిచి పోయి తిట్టుకున్నారు.

ఆ సాయంత్రం ఏ సంఘటనా లేకుండా గడిచిపోయింది. చీకట్లు కమ్ముకున్నాకే ఏం జరిగినా జరిగింది. విశ్వనాథం. బెనర్జీ. కృష్ణారావు, రామకృష్ణ మిషన్ నుంచి నడుచు కుంటూ పామ్ బీచికేసి వచ్చారు. రాజు మరికొంతమంది లా వాళ్ళు వెన్నెల అనుభవించాలని చిన్నవాల్తేరు మీదుగా బీచ్‌కి వెళ్తున్నారు వీళ్ళువాళ్ళు రోడ్డుమీద ఎదురుపడ్డారు.

"ఒరేయి రాజూ! ఇవాళ సముద్రంలో నీళ్ళెక్కువ ఉన్నట్టు ఉన్నాయిరా! ఇంజనీరింగ్ వాళ్ళు వెళ్ళి ఏడ్చినట్టున్నారు." అన్నాడు అందులో ఒకడు బెనర్జీ వాళ్ళని చూపిగానే.

"అల్లాగే ఉండిరోయ్" అన్నాడు రాజు. గెలుపును మించిన తలకెక్కే నిషా లేదు!

"చెట్టు కింద వాళ్ళు యూనివర్సిటీలో చుట్టూ ఉన్న మురికి చెరువులనీళ్లు తాగి చాలక సముద్రంకేసి వచ్చారు. ఈ నీళ్లు దాహం తీర్చవు సుమా విశ్వనాథం!" అన్నాడు కృష్ణారావు.

"కన్నీళ్ళకైనా, ఉప్పగా ఉంటాయి" అన్నాడు రాజు.

"మీకు నీళ్లు చాలవేమో అని ఉచ్చ కూడా పోసివచ్చాం" అన్నాడు కృష్ణారావు. మాట మాటా పెరిగింది.

రాజు కృష్ణారావు చొక్కా పట్టుకున్నాడు. విశ్వనాథం. బెనర్జీ విడిపించ బోయారు. మిగిలిన లా వాళ్లు, బెనర్జీ, విశ్వనాథంతో కలియబడ్డారు. కలియబడ్డారు గాని నిజానికి కృష్ణారావుకిగాని, రాజుకుగాని దెబ్బలు తగిలే దెబ్బలాటంటే ఇష్టంలేదు! వాగ్యుద్ధాలైతే ఎంతసేపైనా వేసుకుంటారు. అయితే కలియబడ్డాక వెనక్కి తగ్గడం ఎలా! సరిగ్గా పరిస్థితి ఇల్లా ఉనప్పుడు చినవాల్తేరు సబ్ ఇన్‌స్పెక్టర్ అటుకేసి మోటారు సైకిల్ మీద షికారు వచ్చాడు.

స్టూడెంట్స్ అని తెలిస్తే తన దారిన తను అడేపోవును. కాని ఎవరో పెదవాల్తేరు సరుకనుకొని "ఏటది!" అంటూ మోటారు సైకిల్ ఆపాడు. దానికి తాపీగా స్టాండు వేశాడు. చొక్కా బెలుకిందకి సరిగ్గా లాక్కుని "ఇప్పుడు చెప్పండి" అన్న ధోరణిలో చూశాడు.

"ఏటీ లేదు ఆసిహాలాడుకుంటున్నాం" అన్నాడు రాజు, అతని యాసలో కావాలని అసలేమీ. వెక్కిరింపు అలవాటు కొద్దిఅనుకో కుండా వచ్చింది

పిళ్ళది పెద్ద వాల్తేరే మనం ధైర్యంగా రంగంలోకి దిగవచ్చు అనుకున్నాడు చిన్న ఇన్‌స్పెక్టర్ ఆ యాస విన్నాక.

"పొండి" అన్నాడు ధైర్యంగా. గుంపు పోలేదు. ఎవరు ముందు కదిలితే వాళ్ళు ఓడి పోయినట్టుకదా!



"కదలకపోతే కొట్టి మెట్టేస్తాను" అంటూ మీదకు వచ్చాడు.

ఉన్నట్టుండి "పోలీసుల దౌర్జన్యం" అని ఎవరో అరిచారు. అరిచింది లా వాళ్ళో, ఇంజనీరింగు వాళ్ళో తెలియదు. కాని రెండు వర్గాలవాళ్లు "నశించాలి" అరిచారు. సబిన్‌స్పెక్టర్ బాంబు తన కాళ్ళో పేలినట్టు భయపడాడు. గంభీర ముద్ర వహించి మోటారు సైకిల్ కేసి నడిచాడు. అదిచూసి రోడ్డుమీద తమాషా చూస్తున్న పనిపాటా లేని కుర్రాళ్ళల్లో ఒకడికి ఉత్సాహం వచ్చింది. "ఈ ఇన్‌స్పెక్టర్ బాబు మేకనా గున్నాడు" అనుకుని ఆ సైకిల్ తీసుకుని, తీసుకుంటూ పరిగెత్తాడు. సబ్ ఇన్‌స్పెక్టర్ వెంట పరిగెత్తబోతుంటే. సైకిల్ తీసుకువెళుతున్న వాడి స్నేహితులు అడ్డుపడ్డారు. ఆ గొడవలో సబ్ ఇన్‌స్పెక్టరు పెళ్ళి ఎర్గానున్న మురికిగుంటలో పడ్డాడు. అది చూసి ఆట చాలాదూరం వచ్చిందని గ్రహించిన, పెదవాల్తేరు జట్టు పారిపోయారు. యూనివర్సిటీ విద్యార్థులు మోటారు సైకిల్‌ని సరిగ్గా నిలబెట్టి. సబ్ ఇన్‌స్పెక్టర్ని లేవదీసి సానుభూతి చూపించారు సరిగ్గా అదే సబ్ ఇన్‌స్పెక్టర్‌కి పుండు మీద కారం జల్లినట్టయింది. మొదట్లో అతను స్టూడెంట్స్‌ని పెదవాల్తేరు గుంపుగా పొరపడ్డాడు. ఆతరువాత తన్ని మురికి గుంటలోకి తోసిన పెదవాల్తేరు జట్టుని విద్యార్థులుగా పొరబడ్డాడు. దగ్గరలో ఉన్న పోలీసు స్టేషన్‌నుంచి పోలీసులు వచ్చారు. అప్పుడు సబిన్‌స్పెక్టరు బాబు

"వీళ్ళందర్నీ కొట్టి మెట్టేయండి" అన్నాడు తన భటుల్తో.

"సార్! మేము స్టూడెంట్లం"

"నాకు తెలవదు."

"మీమీద డి. యస్. పి. కి రిపోర్టు చేస్తాం."

"ముందర బయటపడాలిగా సూద్దాం.

ఈ సంభాషణ ఇల్లా జరుగుతున్న సమయంలో, గుంపులోంచి తప్పించుకు పోయిన ఒక లా విద్యార్థి అర్జెంటుగా ప్రిన్సిపాల్‌ని వార్డెన్‌ని కలుసుకుని జరిగిన సంగతిచెప్పి వాళ్ళని బయల్దేర దీశాడు.

"కమిన సార్స్!" అని ఆహ్వానించాడు సబిన్‌స్పెక్టర్.

"ఏమిటి మీరు మా కుర్రాళ్ళని పట్టుకున్నారుట" అన్నాడు ప్రిన్సిపాల్.

"చూడండి. మీకు తెలుసుగదా! నేను స్టూడెంట్స్ అంటే ఎలా ఉంటానో! ఇయ్యాల ఈ కుర్రాళ్ళు నా మీదనే పడ్డారు. పైగా పోలీసుల దౌర్జన్యాలు నశించాలంటూ నన్ను మురిగ్గుంటలోకి నెట్టేశారు. నా సైకిల్ ఎత్తేశారు, నాక్కోపం వస్తే మనిషిని కాను" అని చిందుల్తొక్కాడు సబిన్‌స్పెక్టర్,

"ఏదో కుర్రతనం" అన్నాడు ప్రిన్సిపాల్.

"బాబోయి! అవన్నీ మేం చెయ్యలేదు. అలవాటుకొద్ది నినాదాలు చేశాం" అన్నారు లాకప్పులో వాళ్ళు.



"అన్నీ మీరే చేశారు" అన్నారు తలుపులకి తాళాలు వేసినవాళ్లు"

"మీరే చేసుకుంటారు" అన్నాడు వార్డెన్.

"వదిలి పెట్టండి" అని బతిమాలాడు ప్రిన్సిపాల్.

"ఈసారి వొగ్గేస్తాను. కాని నాజోలికింకోమారొస్తే యస్పిగారొచ్చినా కొట్టి ఏసేస్తాను" అంటూ వాళ్ళని వదిలిపెట్టమని అనుచరులకి చెప్పాడు సబిన్‌స్పెక్టర్.

బెనర్జీ ఆరోజు చాలా నేర్చుకున్నాడు. విద్యార్థులు వాళ్ళలో వాళ్లు ఏం గొడవలు పడ్డా అందులోకి ఊరివారు జేరకుండా చూసుకోవాలి. దీపావళి ప్రమాదానికి కూడా బయటి వాళ్ళే కారణం.

# 18

పరీక్షలు వచ్చాయి. ఎండలూ వచ్చాయి. బజారలో మామిడికాయలు వచ్చాయి. ఇళ్ళల్లో పెళ్ళిళ్ళు వచ్చాయి. పెళ్ళిళ్ళతో పాటు ఉళ్ళకు బంధువులు వచ్చారు. వారితో పాటు సందళ్ళు వచ్చాయి. సందళ్ళతో పాటు మైకులు వచ్చాయి. హాస్టలుకు దగ్గరగా ఉన్న ఇంట్లో పెళ్ళి అవుతోంది. పెళ్ళిగోలలో పాటలు వినపడటంలేదని మైకులు గట్టిగా పెట్టారు. బలవంతంగా అందరికీ పాటలువినిపించి తిరాలన్న పట్టుదలతో.

ఇంజినీరింగు విద్యార్థులు చాలామంది అప్పుడే కొత్తగా పుస్తకాలు తెరిచారు అయ్యో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ పుస్తకానికి అట్ట బాగుందే అని ఆశ్చర్యపోయారు. మరికొంత మంది మెకానికల్ ఇంజినీరింగ్ పుస్తకం తెరచి లేత్‌లాంటి మెషీను ఎల్లా పనిచేస్తాయో అని ఆసక్తిగా చదవటం మొదలుపెట్టి "అయ్యో! ఈ సబ్జెక్టు చాలా ఇంటరెస్టింగ్‌గా ఉందే" అనుకుంటూ ఆపకుండా చదువుకుంటూపోతున్నారు. మిగిలిన పుస్తకాలు పక్కనపెట్టి. జునార్కరావారి జునార్కర్‌ని పిండికొడుతున్నాడు. కృష్ణారావు ఏ పుస్తకంలో ఏ పేజీలో ముఖ్యమో అవి చింపకుని ఒక వరుసలో పెట్టుకొంటున్నాడు. లైబ్రరీలో పుస్తకాలు మాయమౌతున్నాయి. ఉన్న పుస్తకాలలో కొన్ని పేజీలు మాయమౌతున్నాయి. ఇలా అవతల పెళ్ళివారు హడావిడి పడుతున్నప్పుడే ఇవతల ఇంజనీరింగ్ వాళ్ళుకూడా పడటం మొదలుపెట్టారు. అయితే వాళ్ళు పెళ్ళి హడావిడిపడుతుంటే వీళ్ళు పరీక్షల హడావిడి పడుతున్నారు.

పొద్దున్ననుంచి హోరెత్తిన మైకులు రాత్రయ్యేదాకా హోరు తగ్గించలేదు విద్యార్థులు చదువుకి అడ్డమైనా ఆ మైకులమీద వాళ్ళకి కోపం రాలేదు. కాని నిద్రకి అడ్డమయ్యేసరికి కోపం వచ్చింది. పరీక్షలు ప్రాయాలా వద్దా నిద్ర లేకపోతే ఆరోగ్యం పాడవదూ!" రాత్రి పదైనా బలాత్కార సంగీత వినోదం ఆగలేదు. విద్యార్థులింక ఆగలేకపోయారు. బారులు బారులుగా పెళ్ళి వారింటికి వెళ్ళారు. "అయ్యా మైకులు కట్టెయ్యండి" అన్నారు. వాళ్ళు "భలేవారే!" అన్నారు.


"మీరు మంచివారు" అన్నారు విద్యార్థులు.

"కాము" అన్నారు పెళ్ళివారు. "పైగా మీరే మంచివాళ్ళు అల్లరి చెయ్యకండి" అని ఎదురు అన్నారు.

"న్యూసెన్సు కేసు పెడతా" మన్నారు విద్యార్థులు.

"పెట్టుకోండి" మన్నారు పెళ్ళివారు.

చిన్నవాడేలేరు సబిన్‌స్పెక్టర్ పిలిచినా రానన్నారు. ప్రిన్సిపాల్‌కి, వార్డెన్‌కి కబురు



వెళ్ళింది. అంతవరకు విద్యార్థులు పెళ్ళి వారి ప్రహరీ గోడమీద బారులు తీర్చి కోతులా కూర్చున్నారు. పెళ్ళికి వచ్చిన వాళ్ళలో ఏ అమ్మాయి బాగుందో తేలుస్తున్నారు. అది పెళ్ళివారికి నచ్చలేదు.

"పొండి" అన్నారు.

"పోము" అన్నారు వీళ్లు.

"రిపోర్టు ఇస్తాం" అన్నారు వాళ్ళు.

"ఇవ్వండి. మాక్కావల్సింది అదే" అన్నారు వీళు.

"ఇది మర్యాదస్థులు చెయ్యాల్సిన పని కాదు" అన్నారు వాళ్లు.

"ఇంత గోలచేయడం మర్యాద కాదు" అన్నారు వీళ్లు.

"మీ చెల్లెళ్ళ నింకోళ్ళు ఇలా ఎగబడి చూస్తే" అని సవాలు చేశారు వాళ్లు.

"ఇదే మీ అబ్బాయికి పరీక్షలైతే మీరింత గొడవచేస్తారా?" అని జవాబిచ్చారు వీళు.

"ఇల్లాంటి వాళ్ళతో మాట్లాడటం మనదే తప్పు" అని తప్పుకున్నారు అవతలివాళ్ళు. వీళ్ళు విజయ దుందుభులు మోగించారు. కాని వాళ్ళ మనస్సులో ఎక్కడో ఓ మూల ఈ సారి మన ఇళ్ళల్లో పెళ్ళిళ్ళకి మైకులు పెట్టి పక్కిళ్ళ వాళ్ళని బోర్ కొట్టనీయాలి అని శపథాలు పట్టారు.

కృష్ణారావు ఒక చిన్న కుర్రాణ్ణి పిలిచి "చూడు బాబు! మీ వాళ్ళు శోభనం గదిలో మైకు పెట్టడం మరిచిపోయి నట్టున్నారు గుర్తుచేసిరా!" అని చెప్పాడు.

వాడు వెళ్ళి గుర్తుచేశాడు. మళ్ళీ మొదలైంది.

"మీకిది మర్యాదకాదు. చదువుకునే వాళ్ళు అనాల్సినమాటలుకావు" అన్నారు వాళ్ళు.

"మీకిది మర్యాదకాదు చదువుకునే వాళ్ళున్నచోట చెయ్యాల్సిన గొడవకాదు" అన్నారు వీళ్ళు

పోలీసులు, ప్రిన్సిపాల్, వార్డెను అంటూ వచ్చారు. సబిన్‌స్పెక్టరు.

"ఏటి గొడవ!" అన్నాడు.

"ఏటీ లేదు ఆసికాలు ఆడుకుంటున్నాం అన్నాడు కృష్ణారావు. సబిన్‌స్పెక్టర్ ఇళ్ళీ సంభాషణ పూర్వం తను ముగ్గుంటలో పదరోజులలాగా నడవటం గమనించి జారుకున్నాడు.

ఇరుపక్షాల వారి వాదనలు విని మరో గంటలో మైకులు చిన్నగా పెటటు రాజీచేసి వెళ్ళి పోయారు ప్రిన్సిపాలు, వార్డెను.

రెండో సంవత్సరం అలాగా ముగిసింది. ఆ వేసవికాలంలో బెనర్జీకి ఇంటికి వెళ్ళాలనిపించలేదు. పరీక్షలైనప్పటి నుంచి బెనర్జీకి రుక్మిణి నవ్వే గుర్తుకువస్తోంది. అయితే రుక్మిణి కూడా సెలవల కింటికి వెళ్ళిపోతుంది కదా! తనేం చెయ్యాలి. తప్పనిసరిగా ఇంటికి వెళ్ళాడు.

ఇంటిదగ్గర గోంగూర పచ్చడిలోకి ఉల్లిపాయ అడగని కొడుకుని చూసి తల్లి ఆశ్చర్యపోయింది. ఇకిలించడం పూర్తిగా మానేసిన కొడుకుని చూసి ఆశ్చర్య పోయాడు తండ్రి వీరయ్య చౌదరి. అంతకంటే అందర్నీ ఆశ్చర్యపరిచిన విషయం నెహ్రూ, బెనర్జీ స్నేహితుల్లాగా ప్రవర్తించడం.

వీరయ్య చౌదరి "మా చిన్నోడు మారి పోయాడు బావా!" అన్నాడు పక్కింటి రామయ్య చౌదరితో.

"నే చెప్పలా! మీ చిన్నోడు చాలా గొప్పోడవుతాడు". అన్నాడు రామయ్య చౌదరి.

అయితే భోజనానికి మాత్రం బెనర్జీ సైము రాకపోవడంలో పెద్ద మార్పేమీ లేదు ఊళ్ళో రాజకీయాలు చక్కబెట్టుకు వచ్చేసరికి ఆమాత్రం ఆలస్యం తప్పటం లేదు. పూర్వంలా బెనర్జీ రామయ్య మావతో తిరిగినా మనస్సు మాత్రం రుక్మిణి చుటూ తిరుగుతోంది రామయ్యచౌదరి బెనర్జీలో ఏదో పెద్ద మార్పు వచ్చిందని గుర్తించాడు

బెనర్జి ప్రేమలో పడితే తన కోరిక నెరవేరు తుందో లేదో; జరగకపోతే తునిలో తన అన్నయ్యకి కోపం వస్తుందని కూడాను. "అందరూ నీ మాట వింటారని గొప్పలు పోతావే! ఏమిటిట్టా అయింది" అని నిలదీస్తాడు.

## 19

మూడో యేడులో చేరటానికి బెనర్జి బయలేరాడు. నెహ్రూ తండులేడు లాపూర్తి చెయ్యటానికి సెప్టెంబరు పరీక్షకి వెళ్ళాడు. సుబ్బారెడ్డి లాపూర్తి చేశాడు. బెనర్జికి నెహ్రూ వాళ్ళ ఊళ్ళో రైలెక్కించాడు సుబ్బారెడ్డి. బెనర్జిని చూడటానికి తుని స్టేషన్‌కి వచ్చాడు. బెనర్జికి మొదటిసారి తను యూనివర్శిటీకి ఒంటరిగా పోతున్నాడని బెంగవేసింది. అన్నలనే వాళ్ళు ఊళ్ళో ఉండే కిదా సలహాలు ఇచ్చేది. వాళ్ళు సలహాలు ఇచ్చి, మనం పెడచెవిని పెట్టి నప్పుడు కదా, మనం బోల్డంత పెద్దవాళ్ళం అయ్యామన్న భావం వస్తుంది! పెద్దవాళ్ళంటూ లేకపోతే సలహాలూ ఉండవు. పెడచెవిని పెట్టడం ఉండదు, ఏమిటో!

సుబ్బారెడ్డితో మాట్లాడి రైలెక్కాడు. ఎవరో బుంగ మీసాలాయన బెనర్జి సీట్లో కూర్చుని ఉన్నాడు. "ఇది నా సీటండీ" అన్నాడు బెనర్జి.


"మరి నువ్వెందుకు కూర్చోలేదు?"

"మీరు కూర్చున్నారు కనక"

"నీ సీటయితే నే నెందుకు కూర్చుంటాను?"

ఈ సంభాషణ జరగలేదు. బెనర్జికి గుర్తుకు వచ్చింది. అప్పుడు అన్నయ్యా నెహ్రూ, సుబ్బారెడ్డి ఉన్నారు. ఇప్పుడు తను ఒంటరి.

"అల్లాగా బాబూ, కూర్చో" అంటూ ఆ బుంగమీసాల ఆయన లేచాడు.



"పరవాలేదు. పెద్దవారు మీరే కూర్చోండి" అన్నాడు బెనర్జి అన్నాక ఆశ్చర్యపడ్డాడు. తనకి పెద్దరికపు మాటలు వస్తున్నాయని. మీరంటే నువ్వనుకున్నాక



ధవళేశ్వరం వద్ద గోదావరి నదిపై ఆనకట్ట
ఫొటో : పుల్లి వెంకటేశ్వరరావు, ధవళేశ్వరం

ఇద్దరు ఆ సీట్లో సరుకు కూర్చున్నారు. కూర్చున్నాక ఇదరూ కబుర్లలో పడ్డారు. "మా ఊరివాళ్ళ రమ్మాయి మీ కాలేజీలోనే చదువుతోంది" అన్నారాయన.

"ఎవరండీ?" అని అడిగాడు బెనర్జి.

"రుక్మిణి. కమ్మారమ్మాయి" అన్నాడాయన. ఆ మాటలు బెనర్జి చెంగను పోగొట్టాయి. యూనివర్సిటీలో తను ఒంటరి కాదు విశ్వనాథంలాంటి స్నేహితు లున్నారు రుక్మిణిలాంటి ఆకర్షణ లున్నాయి పైగా ఆ అమ్మాయి కమ్మా రమ్మాయి! ఆ విషయం బెనర్జికి చాలా ఉత్సాహం కలిగించింది. ఈ సంవత్సరం రుక్మిణితో పరిచయం పెంచుకోవాలి కాని నాన్న! ఫరవాలేదు. అమ్మ చూసుకుంటుంది.

ఈ యేడాది ఇంజినీరింగ్ వాళ్ళకి పిఠాపురం హాస్టల్ దగ్గర కట్టిన మేడ ఇచ్చారు. సిరిపురం క్వార్టర్స్ మెస్టర్లకిచ్చారు కొత్తగా కట్టిన పిఠాపురం క్వార్టర్స్‌కి అన్ని సదుపాయాలు ఏర్పడలేదు పైగా సముద్రానికి దగ్గరా ఉన్నాయి పూర్వం ఎప్పుడూ మనుషులు నివసించకపోడంలో చుట్టూతా అన్నిపాముల పుట్టలు. అందులో పాములు. అందుకని అవి స్టూడెంట్స్‌కిచ్చారు.

బెనర్జి వెళ్ళేసరికే కృష్ణారావు, విశ్వనాథం ఉన్నారు. ముగ్గురు ఒక మేడలోనే చోటు సంపాదించారు. విశ్వనాథం, బెనర్జి ఒక రూములోను, కృష్ణారావు మరో రూములోను గదుల్లోకి సముద్రపు గాలి విపరీతంగా వస్తోంది. అంతవరకు పిఠాపురం హాస్టలుగా వ్యవహరిస్తున్న ఇంటిని నాన్ వెజిటేరియన్ మెస్ చేశారు. ఆ పక్కనే ఒక షెడ్‌ని వెజిటేరియన్ మెస్ చేశారు.

పొద్దున్నే పుస్తకాలు తీసుకుని విశ్వనాథం, కృష్ణారావు, బెనర్జి మెయిన్ కాంపస్ లోని లెక్చర్స్‌కు బయలేరారు. స్టాఫ్ క్వార్టర్స్ మీదుగా నడుచుకుంటూ పోవాలి. అవన్నీ స్టాఫ్ మెంబర్స్ ఉండే ఇళ్ళు అందుకని విద్యార్థులంతా తలలు వంచుకుని నడుస్తున్నారు. ఉన్నట్టుండి కృష్ణారావు ఈల పాటందుకున్నాడు.

"ఛ ఈలా పెయ్యి! బావుండదు ఎవరైనా చూస్తే" అన్నాడు విశ్వనాథం.

"ఎవరూ చూడకపోతే బావుండదు. చూస్తేనే బ్రహ్మాండంగా ఉంటుంది" అన్నాడు కృష్ణారావు. ఆ రోజు దానిమీద మరి చర్చ జరగలేదు.

ఆ పైన రోజూ ఆ స్థలానికి వచ్చేసరికి కృష్ణారావు ఈలపాట వెయ్యటం మొదలు పెట్టా ఉంటటంతో మిగిలిన ఇద్దరికీ అనుమానం వచ్చి చుట్టు పక్కల పరిశీలించటం సాగించారు. ఒకోసారి ఓ కిటికీ అవతల ఓ మెరుపు మెరిసి మాయమైనట్లు అనుమానం కలిగేది. నెల జరిగే సరికి ఆ మెరుపు మాయమై పోకుండా దృష్టిలోకి వచ్చి నిలబడేది. ఆ మెరుపు అప్పుడే ఓణీలు వేసుకుంటోంది. అప్పుడే ఆ మెరుపు ప్రపంచాన్ని కళ్ళు విప్పి పరికిస్తోంది. ఆ మెరుపుకి అబ్బాయిలంటే ఆసక్తి, అబ్బాయిలు తనని చూసే ఆనందం కలిగే వయసు వచ్చి చాలా కొద్ది రోజులైంది.

"శ్రుతిమించి రాగానే పడింది" అన్నాడు కృష్ణారావు

"మరీ శ్రుతిమించితే వీపు చిట్లుతుంది"

అని హెచ్చరించాడు విశ్వనాథం.

రుక్మిణి గురుకువచ్చి బెనర్జీ మాట్లాడ లేదు. తను ఈలపాట పాడితే రుక్మిణి ఆడ పిల్లల హాస్టలు గేటు దగ్గరకు వచ్చి నిల బడ్డట్టు ఊహించుకున్నాడు. ఆపైన తనకి ఈలపాట కాదుకదా పాటకూడా రానట్టు గుర్తుకువచ్చి బాధపడ్డాడు.


బెనర్జీ, విశ్వనాథం సివిల్ బ్రాంచి తీసుకున్నారు. కృష్ణారావు మెకానికల్ కావా లన్నాడు. అయితే ఆయేడు ఆబ్రాంచికి చాలా పోటీ ఉండటం చేత కృష్ణారావు రెండో సంవత్సరపు సబ్జెక్ట్సు కొన్నింటిలో ఇంకా పరీక్షలు వెళ్ళాల్సి ఉండటంచేత అతనికి సివిల్ ఇంజనీరింగే గతైంది. కృష్ణారావు రోజూ గుర్తుచేసేవాడు. సర్వేయింగ్‌లో కొత్త బాచెస్ చేశారు. విశ్వనాథం, బెనర్జీ జూనా ర్కరావులకి ఒక బాచ్‌లో ఉండటం వ్రాసి.

"గుర్నూ, నన్నూ మీ దాంట్లోకి తీసు కోండి. ఏదో మీ పేర్లెప్పుకుని కాపీ కొట్టైనా పాసవుతాను" అంటూ కృష్ణారావు బతిమా లాడు. సరే మొత్తం నలుగురు ఓబాచ్ అయ్యారు. ఆయేడు థియోడలైట్‌లో అప్లికేషన్ సర్వేయింగ్ చేయాలి.

ఆ సబ్జెక్ట్ చాలా కష్టం. అందుకని ఎవ రైనా కొత్త మేష్టరు జేరగానే ఆయనకిం తంటగిస్తారు. విద్యార్థులకి, మేష్టర్‌కి ఒకే సందేహాలు!

కృష్ణారావుకి సర్వేయింగ్ అంటే సరదా. అతని ఉద్దేశంలో సర్వేయింగంటే థియోడ లైటుతో అమ్మాయిల్ని చూడటం అని ప్రాక్టిస్‌కోసం ఆరోజు లెవెలింగ్ చెయ్యా మన్నాడు మేష్టరు. వీళ్ళ బాచ్‌ని స్టాఫ్ క్వార్టర్సు వైపు పంపించాడు. సర్వే చేసు కుంటూ బాచ్ అంతా మెరుపింటి దగ్గరకు వచ్చారు. అక్కడికి రాగానే కృష్ణారావు "గురూ ఇక్కడ నుంచి కాసేపు నేను రీడింగ్స్ తీసుకుంటా"నంటూ థియోడలైట్ దగ్గరికి జేరాడు.

"గురూ స్టాఫ్ తీసుకువెళ్ళి మబ్బుల మెట్లమీద పెట్టు" అంటూ ఆజ్ఞ జారీ




చేశాడు. ఆ పిల్లపేరు తెలియదు. అందుకని ఆ పిల్లపేరు మెరుపు పెట్టారు. ఆ పిల్ల ఇంటికి మబ్బులు అని పేరు పెట్టారు. ఆ పిల్ల తండ్రి మబ్బులా ఉంటాడుకూడా. అని జోక్ వేసుకుంటారు. అందుకని ఇంజ నీరింగ్ వాళ్ళు వాళ్ళకి నచ్చనివాడిని "వాడో మబ్బుగాడు" అని అనటం మొదలు పెట్టారు. వాళ్ళకి మెరుపులు నచ్చుతాయిగాని మబ్బులు నచ్చవుట. మబ్బుల చాటున మెరుపు సరిగ్గా కనపడదుట. మబ్బులు సమయంచూసి మరీ అడ్డునస్తాయిట. బ్రహ్మ చారుల పాలిట మబ్బులు విలనుట.

కృష్ణారావు తాపీగా నిలబడ్డాడు. తొమ్మి దైతే మెరుపు స్కూలుకి పోతుంది. అందాక అక్కడే తచ్చాడాలి. ఇంకా ఎని మిదింపావే అయింది. "ఎంతకీ సెం ట్రింగు కుదిరి చావటంలేదు" అంటూ చాలా సేపు థియోడలైటు అడ్జస్టు చేస్తూ నిల బడ్డాడు.

ఆ తరువాత మబ్బుల మెట మీది రీడింగ్ చాలా సేపు చేశాడు. అయినా ఎనిమిదిన్నరే అయింది.

"చెక్ రీడింగ్స్ తీసుకుందాం గురూ" అంటూ ఇటు ఇంటి మెట్లమీద అటు ఇంటి మెట్లమీద రీడింగ్ తీసుకున్నాడు... ఎని మిదీ నలభై అయిదు.

మబ్బుల మధ్య మెరుపులు మొదల య్యాయి. ఇంకో అయిదు నిముషాలో, పది నిముషాలో కృష్ణారావుకి ఉత్సాహం పెరిగి పోయింది.

"ఏదీ మీ సర్వే బుక్కు చూపించండి" అంటూ లెక్చరర్ వచ్చాడు. బెనర్జీ అబ్జర్వే షన్ నోటు బుక్కు చూపించాడు. "ఇన్ని రీడింగులెందుకిక్కడ. ఇంకా చాలా దూరం పోవాలి కదా మీరు! కృష్ణారావు థియోడ లైటు స్టేషన్ మార్చు" అన్నాడు అట్నుంచి ఆయన.

థియోడలైటు మోసుకుంటూ. విధిని తిట్టుకుంటూ కృష్ణారావు ముందుకు పోయాడు. అక్కడ్నుంచి మాత్రం చూడలేడా థియోడలైటులో. పక్షతాళ్ళే చూడచ్చుకదా అనుకున్నాడు. లెక్చరర్ కదిలాడు "నేను చూస్తుండగా సెంటర్ చెయ్యి" అన్నాడు. పైగా కృష్ణా రావు థియోడలైటునే చూస్తూ సెంటర్ చెయ్యటం మొదలుపెట్టాడు. అది పూర్తి చేశాక లెక్చరర్ మరొకరిదగ్గరకిపోయాడు. కృష్ణారావు కంగారుగా ప్రశ్నార్థకంగా మిగి లిన వాళ్ళకేసి చూశాడు.

"వెళ్ళిపోయింది" అన్నాడు బెనర్జీ సాను భూతిగా.

సర్వేపూర్తిచేసేసరికి పన్నెండున్నరైంది సర్వే ఇన్‌స్ట్రుమెంట్స్ తిరిగి ఇచ్చేసి, నోట్ బుక్‌లో లెక్చరర్ చేత సంతకం చేయించు కుని మళ్ళీ పోలోమంటూ పిఠాపురం హాస్ట ల్స్‌కి పోయి భోజనానికి కూర్చునేసరికి ఒంటి గంటంపావైంది. మెస్సులో అన్నీ చల్లారిపోయాయి. మెస్సులో 'అడుగులు' తినాల్సి రావటం నిజంగా ఓ శిక్ష. ఆరోజు అసలే కృష్ణారావు ఆకలిమీదున్నాడు. పైగా మెరుపు కనపడలేదని నిరాశచెంది ఉన్నాడు. సరిగ్గా అలాంటి రోజున వడ్డించిన మొదటి గరిటెడు అన్నంలో ఓ రెండు పురుగులు వచ్చాయి. "నాకు పురుగులు వచ్చాయి" అన్నాడు కృష్ణారావ్. మాకూ వచ్చాయి అన్నారు అందరు


"నా ఎటి పెయ్యను బియ్యం అల్లగు న్నాయి" అన్నాడు వంటవాడు. బుభుక్షః కింనకరోతి పాపం? ఆకలి వేసినవాడు ఏ పాపం చెయ్యడు? అనగా అన్ని పాపములు చేయుటకు సిద్ధపడును అని అర్థం. అల్లా అని శ్రీపండిట్స్ వ్రాసిన గైడులో ఉంది. ఆగైడు చిన్నప్పుడు చదువుకున్న కృష్ణా రావు తను ఏమైనా చెయ్యవచ్చునని దానిని పండితులు సమర్థిస్తారని తెలిసి ఓ గిన్నెలో అన్నం తీసుకుని వార్డెనింటికి బయల్దేరాడు. అతని వెంట బెనర్జీ. బెనర్జీవెంట విశ్వనాథం బయల్దేరాడు. రానంటుంటే వినకుండా జూనార్కరావుని కూడా లాక్కుపోయారు.

వార్డెను అప్పుడే భోంచేసి తాంబూలం వేసుకుంటున్నాడు. ఆ రోజు వాళ్ళింట్లో కూతురు కూతురికి బారసాల.

"ఇవి చూడండి సార్!" అంటూ కృష్ణా రావు అన్నం గిన్నె ఆయన ముందుంచాడు.

ఆయన అందులో ఏ వజ్రవైఢూర్యాలు కనిపిస్తాయనుకున్నాడో ఏమోగాని ఆత్రంగా చూశాడు. చూశాక ఆయనకి కడుపులో తిప్పింది. ఆయన అన్నంలో పురుగు వచ్చినపూట భోంచెయ్యడు. అందు కని అన్ని పురుగులు చూడగనే కడుపులో తిప్పింది. గబగబా ఇంత వక్కపొడి నోట్లో పోసుకుని —

"సరేసరే! అదవతల పెట్టండి... ఇంతకు ఎందుకు వచ్చారు?" అని అడిగాడు. ఆయన నకు నోరు విప్పితే వాంతవుతుందే



అన్న భయంకొద్ది. తూచితూచి మాటాడాడు. కృష్ణారావు ఆ గిన్నెలో అన్నం దూరంగా పలబడ్డ కుక్కకి వేశాడు. అది అన్నాన్ని వాసన చూసి దూరంగాపోయింది. వాళ్ళు చెప్పాల్సిన అవసరం లేకుండానే వార్డెన్‌కి తెలిసిపోయింది.

"పూర్వం ఎప్పుడైనా వారానికోసారి పురుగులు వచ్చేవి. ఈ మధ్య రోజూ వస్తున్నాయి. పూట పూట వస్తున్నాయి. పూర్వం అన్నం అంతటికి ఒకటో రెండో ఉండేవి ఇప్పుడు ముద్దకొకటో రెండో వస్తున్నాయి. మేము మనుషులమా? కామా?" అన్నాడు కృష్ణారావు. అంతకంటే ఆక్రోశించాడు అటం ధర్మం. ఈ లోపల వార్డెన్ సర్దుకున్నాడు.

'కృష్ణారావ్! ఇట్చూడమ్మా! నువ్వు చెప్పింది నిజమేకాని బియ్యం కొనేది నేను కాదు మీరు ఎన్నుకునే సెక్రెటరీలే! వాళ్ళు బజారంతాతిరిగి వెధవ బియ్యం కొంటారు. కాదంటే "వార్డెన్ని తీసెయ్యాలి ప్రజాస్వామ్యం వర్థిల్లాలి" అంటూ అరుస్తారు." ఇంకా కొందరు వార్డెన్‌కి, ఫలానా కొట్టు వాడికి లావాదేవీలున్నాయంటారు. వార్డెన్ కొత్తసూటు ఆ డబ్బుతోనే కుట్టించుకున్నాడంటారు. మనవాళ్ళకి బేరసారాల చెయ్యటానికి, వార్డెన్‌కి డబ్బెక్కడిది అంటారు! అందుచేత వార్డెన్ ఏం చెయ్యలేక ఊరుకుంటాడు. ఇంకిపోతే మీ సెక్రెటరీలు మీబోటి వాళ్ళు ఇల్లా దెబ్బలాటకి వస్తే మరుసటి సారి మంచి బియ్యం కొంటారు. ఆ నెల మెస్సు బిల్లు తాటి చెట్టెక్కనుంది సెక్రెటరీ మీద విశ్వాస రాహిత్య తీర్మానం పెడారు. వాడి ఆయుష్షు గట్టిదైతే నిలదొక్కుకుంటాడు. నిలదొక్కుకున్నాక చెంపలు వేసుకుంటాడు ఇంకెప్పుడూ అల్లాంటి తప్పుడు పను చెయ్యనని. అందుచేత కృష్ణారావ్. మీకు ఎల్లాంటి భోజనం కావాలో నిర్ణయం చేసుకుని దానికైన బిల్లు కట్టాలి. లేదా ఎంత బిల్లు కట్టగలరో నిర్ణయించుకుని. దానికి వచ్చే భోజనం చెయ్యాలి. నన్నడిగితే నేనేం చెప్తాను! బియ్యం బాగుచేసే వెంకమ్మకి నేనోసారి గట్టిగా చెప్తాను. సరేనా?" అంటూ అవతల వాళ్ళకి అవకాశం ఇవ్వకుండా మాట్లాడి పంపేశాడు.

## 21

కృష్ణారావు, విశ్వనాథం, బెనర్జీ, జూనార్కరాచారి [illegible] ఆలోచించారు. "హాస్టల్‌ని ఎలా బాగుచెయ్యాలి?" అని. పని చెయ్యటానికి స్టూడెంట్ యూనియన్‌లో కంటె హాస్టల్లోనే ఎక్కువుంది అనుకున్నారు. బెనర్జీని మెస్‌కి జనరల్ సెక్రటరీగా నిలబెట్టాలనుకున్నారు. సరే నన్నాడు బెనర్జీ బెనర్జీ పోటీలేకుండా గెల్చాడు.

మొట్ట మొదటగా అతను బియ్యానికి, కూరలకి, పాలకి, నెయ్యికి కొటేషన్‌లు పిలిచాడు. అందులో అతనికి ఆశ్చర్యపరిచింది అన్నింటోకి తక్కువ కొటేషన్ బసా ఎనభై రూపాయలుంది, విశ్వనాథాన్ని తీసుకొని కొటేషన్‌లు ఇచ్చిన కొట్లన్నింటికి వెళ్ళాడు. ఎక్కువ కోట్ చేసినవాళ్ళు "ఖరీదులు పెరిగిపోయాయండి. మంచి బియ్యం చాలా ఖరీదు" అన్నారు. అందులో ఓ గుమాస్తా షావుకారు లేకుండా చూసి "వీళ్ళంతా ఒకటేనండి. యేడాదికొకళ్ళు చొప్పున కంట్రాక్ట్ తీసుకుంటారండి. ఒకోసారి స్టూడెంట్స్ వచ్చి మీరు ఫలానా కొట్టు కంటే ఎక్కువ కోట్ చేస్తే ఎక్కువ కోట్ చేసినందుకుగానుమీకింతిస్తాం అంటారండి. స్టూడెంట్స్ అందర్లోకి తక్కువ కోట్ చేసే కొట్టునుంచి డబ్బు తీసుకుని చెయ్యి తడుపుకుని దాంట్లో కొంత పెట్టి పోటీదార్లను పోటీ నుంచి తప్పిస్తారు. అందర్లోకి తక్కువ కోట్ చేసినాయన రేటు బజారు రేటుకి ఎక్కువ వుంటుంది. స్టూడెంట్స్ ఇల్లా చెయ్యకపోతే కంట్రాక్ట్ పుచ్చుకోదల్చుకున్న షావుకారే మిగిలిన షావుకార్లకి తలా కొంచెం పారేసి, వాళ్ళచేత ఎక్కువ కోట్ చేయించి ఆ కంట్రాక్ట్ తనకి వచ్చేలా చూసుకుంటాడండి" అని చెప్పి ఆ పైన చేతులు నలుపుకున్నాడు. బెనర్జీ అతని చేతిలో రెండ్రూపాయలుంచాడు.

అందర్లోకి తక్కువ కోట్ చేసిన షావుకారు దగ్గరకు వెళ్ళి బియ్యం చూపించమన్నాడు. షావుకారు మంచి బియ్యం చూపించాడు. బెనర్జీ బియ్యంబాగా నేతిన్నాయి కదా అనుకుని హాస్టల్‌కి వచ్చేశాడు. కాని షావుకారు ఆ తరువాత సప్లయి చేసిన బియ్యం, కొట్లో చూపించిన బియ్యం ఒకటి కావు. బెనర్జీ ఆ బియ్యంతిప్పిపంపించేశాడు. ఆసాయంత్రం షావుకారు పరుగెత్తుకువచ్చి బెనర్జీని కలుసుకుని తనషాపుకి తీసుకుపోయాడు. అక్కడ ఒక సూటుగుడ్డ ఇచ్చి "ఏయుంచండి" అంటూ బతిమాలాడు. బెనర్జీ ఆ సూటుగుడ్డఇచ్చేసి "మీరు ముందు చూపిన బియ్యం పంపించండి చాలు" అన్నాడు.

"అంత నిక్కచ్చి యాపారం మేం చెయ్యలేం" అని నిష్ఠూరాలు ఆడాడు షావుకారు (?) బెనర్జీ కంట్రాక్ట్ కాన్సిల్ చేసేశాడు.

ఆ రోజు పొద్దునే కూరలు సప్లై చేసే పచ్చటి మనిషికి కబురు చేశాడు. ఆ అమ్మి వచ్చింది. నలభై యేళ్ళ మనిషి. మెడ నిండా బంగారం వేసుకుని వచ్చింది పిల్లోళ్ళ దగ్గరెక్కడా వెళ్ళేది అని.

"నీకు హాస్టల్నుంచి కెంత వస్తోందో తెలుసా?" అని అడిగాడు బెనర్జీ.


"తెలియదేటి బాబు!" అంది.


"ఎంత"

"మీకు తెలవదా బాబు."

"చెప్పు"

"అదేందా ఇప్పుడెందుకు బాబు సువ్వేం





దుకు పంపనావ్ సెప్పనావ్ కావ్"

"నీకు హాస్టల్ నెలకు ఎనిమిది వేల రూపాయలిస్తోంది."

"పోనీ అలాగే అనుకోబాబు."

"అనుకోడం కాదు నిజం."

"నాను కాదన్నా నేటి. నాకు సెక్కలెలవ వన్నాను గాని."

"నువ్వెలాంట కూరలిస్తున్నావో తెల్సా."

"నాకేనేటి బాబు ఊరందరికి తెల్సు. బంగారం నాటి కూరల్తప్ప ఈ పైడి చేత్తో ముట్టదని."

నువ్వు మాకు అమ్మే వాటి మాట చెప్తున్నాను. బజార్లో తాజా కూరలమ్ముకుని మిగిలి పోయిన ముదురు కూరలు. కుళ్ళిపోయిన కూరలు గంపలకెత్తి మాకు పంపిస్తున్నావు."

"అంతమాట అనపోకు బాబు. అల్లాంటి పని నా పానం పోయినా సెయ్యను."

బెనర్జి పక్కనున్న బుట్టలొంచి కూరలు తీసిచూపించాడు.

"మంచోటివే బాబు. ఒకో రోజు వాన లేక బజార్నాకే కూరలు రావు. సూడెంటు మారాజులు కూరల్లేకపోతే కటకట్లాడిపోతారని నాను కట్టపడి ఉన్న వోట్లో యేరి అన్నటికి మంచియే పంపుకుంటాను నాసంగతా మేనేజర్ బాబు నడుగు."

"ధరమాట చెపున్నాను"

"పోనీ మొత్తం బిల్లులో అణాపో బేడో తగ్గించేసి."

"ఏడు వేల తొమ్మిది వందల తొంభై తొమ్మిది రూపాయల ఎనభై పైసలిచ్చినా?"

"నాతో నీకేటి ఆసికాలు బాబు? ముసలి ముండని."

"ఎంతివ్వను?"

"ఓ పది తగ్గించుకో"

"వెయ్యి తగ్గిస్తాను."

"కిట్టదు బాబు. నెత్తిన గుడ్డేసుకోవాల. పిల్లలుగలదాన్ని. అన్నాయిం అయి పోతాను. పెట్టుబడి యెట్టిన సోవుకారు తప్పేలాలు కొంప బయటడేస్తాడు."

"వంది తీసుకో."

"లాభం లేదు."

"ఈ మాత్తరం నాభంనేని యాపారం నా వల్ల కాదు" అని విసవిసా తిట్టుకుంటూ వెళ్ళిపోయింది. బెనర్జి ఆమె కేసి చూస్తూ కూర్చుండిపోయాడు. నెలకు పదిపేల రూపాయల వ్యాపారం చేస్తుంది. కనీసం వెయ్యి రూపాయల లాభం తీస్తుంది. పాకలో ఉంటుంది. గంజి తాగుతుంది. కూరలబుట్ట నెత్తిన పెట్టుకు నడిచిపోతుంది. ఇన్‌కమ్ టాక్స్ కట్టదు. వంటినిండా బట్ట కట్టదు. అవసరమైతే కాళ్ళు పట్టుకోడానికి కాకపోతే బూతులు తిట్టడానికి సంకోచం లేదు. లెక్క తెలియదంటూనే ఒక్కకానీ తక్కువైతే తీసుకోదు.

ఆ తరువాత పాలవాళ్ళు. ఇదే కథ వీళ్ళందరు హాస్టల్నాశ్రయించుకుని స్టూడెంట అమాయకత అనే పునాదులాధారం చేసుకుని మేడలు కట్టుకుంటున్నారు. పాలవాళ్ళకి వార్నింగ్ ఇచ్చి పంపించేశాడు.

ఆ తరువాత శనివారం బయల్దేరి వాళ్ళ ఊరు వెళ్ళాడు బెనర్జి. రామయ్య మావతో అన్ని మాట్లాడాడు. బస్తాకి అరవై అయినా ఇస్తే రైతులు కళ్ళకద్దుకుని బియ్యం అమ్ముతారు. లారీల్లో విశాఖపట్నం చేరేసరికి బస్తా డెబ్బై చిల్లర తేలుతుంది.

అల్లాగే కూరల బిల్లు అదుపేకి దింపవచ్చు.




"మావయ్యా నా పరువు నీమీద ఆధారపడి ఉంది" అన్నాడు బెనర్జి

"నే పంపుతాలేరా," మరీ పరువూ అవీ అంటున్నావ్ ప్రేమలోగాని పడావా? ఏ ఆడపిల్ల ముందైనా నీ సత్తా చూపించాల్సి వచ్చిందా," అని తమాషాకి అడిగినట్టు అడిగాడు రామయ్య చౌదరి. రామయ్య చౌదరి పెత్తండ్రి కొడుకొకడు తునిలో ఉన్నాడు. అతగాడికి పెళ్ళీడుకు వస్తున్న అమ్మాయికి బెనర్జి మీద ఆశలు ఉన్నాయి రామయ్యమీద ఆ పెళ్ళి జరిపించాల్సిన బరువు బాధ్యతలున్నాయి.

బెనర్జి కళ్ళ ముందు రుక్మిణి మెరిసింది. "ఛ, అదేం లేదు మావయ్యా," అన్నాడు.

ఆ మరుసటి నెల మెస్సుల్లో భోజనం బాగుండటమే కాకుండా మెస్సు బిల్లు ఓ పది రూపాయలు తగ్గింది. విద్యార్థులు బెనర్జిని ఆకాశానికి ఎత్తేశారు. విద్యార్థులంటేనే ప్రథమ కోపం, అల్ప సంతోషం కలవారని అర్థం. ఏది ఏమైనా పట్టలేని సెక్రటరీ అంతా నీలాగా ఉత్సాహంగా పన్చేస్తే వార్డెన్ కాలుమీద కాలేసుక్కూర్చోవచ్చు" అని వార్డెన్ ప్రశంసించాడు.

## 22

బెనర్జికి విమానం ఎక్కినట్టుగా ఉంది. అతనెప్పుడు విమానం ఎక్కలేదు. కాని ఎక్కితే ఇప్పుడున్నట్టే ఉంటుంది అని అనుకున్నాడు. ఆడ పిల్లల హాస్టల్ నుంచి డిన్నర్‌కి జనరల్ సెక్రటరీ అయిన బెనర్జికి ఆహ్వానం వచ్చింది. దాంతో అతనికి బోల్డు హుషారు అంతకు మించిన హుషారు వచ్చాయి పులుల్ని సింహాల్ని శాంక్చువరీస్‌లో సహజ వాతావరణంలో చూడటం చాలా బావుంటుందట. అల్లాగే ఆడపిల్లలని లేడీస్ హాస్టల్లో చూడటం బావుంటుందట. ఆడపులుల్లాగా, సివంగులులాగా గంభీరంగా తిరిగే యజమాయిషీ చేసే అమ్మాయిలూ, లేళ్ళలాగా బెదురుగా తిరిగే హరిణేక్షణలు ఏనుగులా నడిచే గజగమనలు, నెమళ్ళలా ఆడే ఆడపిల్లలూ అంతా ఉంటార్ట... బెనర్జికి చాలా ఖుషీగా ఉంది. ఏ చొక్కా లాగు వేసుకుని డిన్నర్‌కి వెళ్ళాలన్నది తేల్చుకోలేకపోయాడు. అవన్నీ వేసుకుని చూసుకున్నాడు. ఏదీ నచ్చలేదు. ఆఖరికి ఓ తెల్లచొక్కా, తెల్లలాగూ వేసుకున్నాడు.

ఇదంతా గమనిస్తూనే ఉన్నా విశ్వనాథం మాట్లాడలేదు. పక్క గదిలో ఉన్న కృష్ణారావుకి బెనర్జి హడావిడి అంతా వినిపిస్తూనే ఉంది. ఉగ్గబట్టుకోలేక బెనర్జి గదికి వచ్చి కృష్ణారావు.

"ఏంటి గురూ, మరీ అవస్థపడి డ్రెస్ అవుతున్నావ్? ఏంటి కథ? అప్పుడే ఎప్పుడేం అవసరం వస్తుందో ఏమో, అన్నింటికీ జాగ్రత్తపడి వెళ్ళాలి ఆడపిల్లల హాస్టల్‌కు వెళ్ళేవాడు!" అన్నాడు.

బెనర్జికి కృష్ణారావు మాటలు నచ్చలేదు. పైగా అసహ్యంగా ఉన్నాయనుకున్నాడు. పూర్వంఅంటే ఏడాదిరెండేళ్ళఅడాలో పెన్స్ తం నచ్చినట్టిప్పుడు నచ్చటంలేదు. ఏడాది ఏడాదికితను పెద్దవాడు అవుతున్నాడు. పెద్ద మనిషి తరహా వస్తోంది. అడాలోపెంపే కుతూహలం పోయి గాంభీర్యం వస్తోంది. మొదటో కృష్ణారావు, హీరోలాగా కనిపించినా పోను పోను అతిస్తుట్టి నోటిదురదగా అనిపించసాగింది.

"నువ్వెళ్ళి ఎప్పుడల్లాగే వెళ్తూనే" అన్నాడు బెనర్జి.

"మా బాగా చెప్పావ్" అన్నాడు విశ్వనాథం.

"నన్నెవడు పిలుస్తాడు తప్పు! తప్పు! నన్నెవత్తి పిలుస్తుంది. బెనర్జి అయితే

ఎర్రగా బుర్రగా ఉంటాడు కనుక పిలుస్తారు" అన్నాడు నిస్పృహగా కృష్ణారావు. "ఏ ఖర్మ" అన్నాడు విశ్వనాథం. బెనర్జి నవ్వుకుంటూ వెళ్ళిపోయాడు.

లేడీస్ హాస్టలంతా కోలాహలంగా ఉంది. మెకులో రికార్డులు హోరెత్తిపోతున్నాయి. హాస్టలు గేటు దాకా వచ్చాక బెనర్జి బిగుసుకుపోయాడు. అతనికి హఠాత్తుగా ఓ సత్యం గోచరించింది. అక్కడ ఎక్కువ మంది మొగపిల్లలు లేరు. మొత్తం పది పదిహేను మంది ఉన్నారు అందులో ఇద్దరు ముగ్గురు రికార్డైన సెక్రెటరీలుగా అతనికి తెలుసును. మిగిలిన వాళ్ళు అమ్మాయిల అన్నదమ్ములు, బాయ్ ఫ్రెండ్స్ వగైరాలు. బెనర్జికి తన్ని ప్రపంచం అంతా చేరి ఒకటి చేసినట్లనిపించింది.

హాస్టల్ సెక్రటరి వచ్చి "రండి" అంది నమస్కారం పెడూ. "నమస్కారం" అని ఇకిలించాడు బెనర్జి. అతనోని యువకుడు పారిపోయి. ఎక్కిత్వం ఎర్పాటని బాలుడు చోటు చేసుకున్నాడు. బెనర్జి ఆ ఇకిలింపు మరిపోయి రెండు సంవత్సరాలైంది. కాని ఈ రోజున అది వాసంతబదే వచ్చింది. ఆశ్చర్యపోయాడు. ఈ ఎర్రని బుర్రని అబ్బాయి చాలా మాట్లాడాడని ఊహించిన అమ్మాయి హతాశురాలైంది.

"ఇంకా భోజనాలకి ఆలస్యం ఉంది. అక్కడ కుర్చీలో కూర్చోండి" అంది పొడి పొడిగా. అలాకూర్చోపెట్టి ఆ అమ్మాయి వెళ్ళిపోయింది.

బెనర్జికి ఆకాశం ఊడి మీద పడాలని. సముద్రం పొంగి ముంచెయ్యాలని కనీసం భోజనాలు తొందరగా అయితే తిరిగివెళ్ళి తన రూమ్‌లో పడాలని కోరుకున్నాడు. ఇదే పరిస్థితిలో కృష్ణారావుంటే ఏం చేసేవాడని ఆలోచించాడు.

"పరవాలేదెందుకు. అదే మంచిది. మీతో కాస్సేపు మాటాడే అవకాశం వచ్చింది" అంటారు కాబోలు కథల్లో చెయ్యనొక్కుతూ మాట్లాడారు కదా తనకి మాటాడాలంటేనే ఇంత భయంగా ఉందేం! మాట్లాడాలనే కోరికేమో బలంగా ఉంది. బెనర్జి కుర్చీలో ఒక మూలగా ఉన్న కుర్చీలో కూలబడి సిగ్గుగా తలొంచుకుని ఆలోచిస్తున్నాడు తలెత్తితే ఎవరు కనిపిస్తారో అని భయంగా ఉంది. బహుశ మగపిల్లలమధ్య తక్కువ సంఖ్యలో ఉన్న ఆడపిల్లల పరిస్థితికూడా ఇల్లాగే ఉంటుంది కాబోలు! పైగా మగపిలలు కావాలని వాళ్ళని అల్లరిపెడుతు ఉన్నప్పుడు.

"బెనర్జిగారూ!" అని ఇంతలో ఒక అమ్మాయి రాలూకు పిలుపు వినబడి అటు చూశాడు బెనర్జి పిలిచింది రుక్మిణి. ఆశ్చర్య



పోయాడు. ఎవరికోసమైతే ఈ రోజు ఆడపిలల హాస్టలుకు వచ్చాడో ఆ అమ్మాయే తనతో మాట్లాడటానికి రావటం, బెనర్జికి ఆనందం కలిగించింది. తెల్లచీరలో సాదాగా చల్లగా చందమామలా ఉన్న రుక్మిణి వస్తోంది అనుకున్నాడు.

"మీరు ఒంటరిగా కూర్చున్నారని చూసి వచ్చాను. మీకీ హాస్టల్లో ఎవరూ తెలియరేమో" అంది రుక్మిణి వస్తూనే.

"తెలియకేం! మీరు తెలుసు. కాని మీరు తప్పించి ఎవరూ తెలియరు" అన్నాడు. బెనర్జి అన్నాక ఆశ్చర్యపోయాడు. అయ్యబాబోయ్ తను ఫ్రీగా మాటాడేసున్నాడు రుక్మిణితో.

"ఈ మధ్య మెస్ బిల్లులు తగ్గిపోగానే అందరు మిమ్మల్ని పొగడటం మొదలు పెట్టారు. కాని ఆడపిల్లలెవరికి మీతో పరిచయంలేదు. మీతో నాతో ఇంత పరిచయం ఉన్నది నేనొక్కత్తినే. చాలా గర్వంగా ఫీలయ్యాను" అంది రుక్మిణి. ఆమె కళ్ళల్లో ఆరాధన స్పష్టంగా అతనికి కనిపించింది. "ఎల్లా సాధించారు!" అని తిరిగి ఆమే ప్రశ్నించింది.

"అంతా మా మావయ్య రామయ్య చౌదరి శ్రమే. నే చేసిందేమీలేదు" అని నిజం చెప్పాడు.

"మీ నాన్నగారిపేరు వీరయ్య చౌదరియా!" అని అనుమానంగా అడిగింది రుక్మిణి.

"అవును ఏం!" అని ఆశ్చర్యంగా అడిగాడు బెనర్జి

"రామయ్యచౌదరి, మా పినతండ్రి అవుతాడు. మా నాన్న మొన్న మీ కాలేజిలో వీరయ్య చౌదరిగారబ్బాయుండాలి తెల్సా అని అడిగాడు. తెలియదన్నాను" అంది.


"అయితే మీరు నాకేం అవుతారు!" అని అమాయకంగా అడిగాడు. రుక్మిణి బోల్డు సిగ్గుపడింది. తరువాత వాళ్ళిద్దరు తియ్యటి కబుర్లు నంజుకుంటూ భోజనం చేశారు. ఆ రోజు మైకు ముందర రుక్మిణి హాయిగా పాడింది. "మీరు బాగా పాడ్తారు" అన్నాడు బెనర్జి. "మీరు క్రికెట్ బాగా ఆడ్తారు" అంది రుక్మిణి. "మీ రిం(దులు" అంటే "మి రిం(దాబులు" అనుకున్నారు.

హుషారుగా ఈలవేసుకుంటూ రూమ్‌కి వచ్చిన బెనర్జికి తన గదిలో కృష్ణారావు కనిపించాడు.

"నీకోసమే కాసుక్కూర్చున్నాడు కృష్ణారావు" అన్నాడు విశ్వనాథం.

"అక్కడ అమ్మాయిలు పమిటలు జార్చుకుని తిరుగుతూ వుంటారుట!" అని కుతూహలంగా అడిగాడు కృష్ణారావు.

బెనర్జి అవుననలేదు, కాదనలేదు. చిరు



"పాచరకలు"

ఫొటో: ఎ. వి. వి. నరసింగరావు హైదరాబాదు

నవ్వు నవ్వి ఊరుకున్నాడు. కృష్ణారావుతో మాటలు పెంచడం బెనర్జీ కిష్టంలేదు.

## 23

యూనివర్సిటీలో పెద్ద పెద్ద ప్రొఫెసరున్నారు. వాళ్ళకి బోల్డు పనులుంటాయి. నెలకి సగం రోజులు ఊళ్ళో ఉండరు. ఊళ్ళో వున్న రోజుల్లో సగం రోజులు వాళ్ళకి పరిపాలనా కార్యక్రమాలలో తలమునకలయ్యే పనులుంటాయి. అందుకని తీరుబడైనప్పుడల్లా క్లాసులు తీసుకుంటూ ఉంటారు. క్లాసుకు వచ్చే ప్రొఫెసరు రెండు రకాలు. ఇంజినీరింగ్ వాళ్లు, తదితరులు అని. ఇంజినీరింగ్ వాళ్ళకి, క్లాసులు చెప్పలేని పరిస్థితుల్లో ఏం చెయ్యాలో తెల్సు. అందుకని నోట్సులు, ఉదాహరణగా చేసి చూపించిన లెక్కలు విద్యార్థులకిచ్చేవారు. అవి చదువుకుని విద్యార్థులు పరీక్షలకు వెళ్ళేవారు. తదితరులు చెప్పే విషయాలలో లెక్కలు. ఫిజిక్స్. కెమిస్ట్రీ, జియాలజీ. ఇండస్ట్రియల్ ఎకనామిక్స్ వగైరాలు చేర్తాయి.

యూనివర్సిటీలో అంతర్జాతీయ ఖ్యాతి నార్జించుకున్న తదితరులున్నారు. వాళ్ళకి ఆనర్స్ క్లాసులకి పాఠం చెప్పటం అలవాటు. ఆనర్స్ వాళ్ళకి పాఠం చెప్పటం పూర్తిగా గురుకులపు పద్ధతిలో జరిగేది. గురువుగారికి తీరుబడి అయినప్పుడు పాఠాలు చెప్పటం, విద్యార్థులు నేర్చుకోటం. విద్యార్థులకికూడా తీరుబడి ఎక్కువ. అందుచేత ఎప్పుడ్రమ్మంటే అప్పుడే క్లాసులకి వస్తారు. ఉపాధ్యాయులు కుర్రాళ్ళ నరనరాలకి వంటబట్టేలాగా ఫండమెంటల్స్ నూరి పోసేవారు. ఏమన్నా పరీక్షల ముందర పోర్షన్లు మిగిలిపోతే విద్యార్థులే చదువుకోగలిగేవారు.

కాని ఆ పద్ధతి ఇంజినీరింగ్ విద్యార్థులకి నప్పలేదు. అసైన్‌మెంట్స్, డ్రాయింగులు. సబ్మిషన్స్ వీటితో విద్యార్థులకు క్లాసులో విన్నది తప్పించి, చదువుకునే టైముండేది కాదు. అందుకని తదితరులైన ప్రొఫెసర్లు పాఠం చెప్పినప్పుడు వీళ్ళు చాలా ఇబ్బంది పడేవారు. ఆనర్స్ వాళ్ళకి లాగా మూడేళ్ళ తరువాత పరీక్షలు కావు. ఏ యేడాది పరీక్షలు ఆ యేడే వ్రాయాల్సి వచ్చేది.

ఆ యేడు ఓ ప్రొఫెసరుగారు అర్నెల్లు గడిచినా మొదటి ఛాప్టర్ దాటలేదు. పరీక్షలు మరో మూడు నెలలు వస్తున్నాయి అందుకని విద్యార్థులు పరీక్షలకి కావాల్సిన ట్రెయినింగు ఇమ్మన్నారు. "అది ఘోరం. పరీక్షలు కాదు ముఖ్యం. జ్ఞానంకావాలి.జ్ఞానం విషయంలో తొందరపనికిరాదు" అన్నారాయన.

పరీక్షలో వచ్చిన మార్కులు బట్టే వస్తు క్లాసులు, ఆపైన ఉద్యోగాలు వస్తాయని అంతేకాని జ్ఞానంబట్టికాదనివిద్యార్థులన్నారు విషయం తేలలేదు. విశ్వనాథం విద్యార్థుల్ని రెచ్చగొట్టాడు. ఆ చదువుకి తను ఎంత కటకటపడి చదువుతున్నాడో ఆతనికి తెలుసును. అందుకని అతను నిజంగా బాధపడి, ఆపైని విద్యార్థుల్ని కూడకట్టుకున్నాడు విద్యార్థులు అతను ఎప్పుండేదో నావెల్టీగా ఉంది, చేస్తూ స్టేపోలా అని సరేనన్నారు.


ఆ తరువాత ఓనెలకి ప్రొఫెసరి క్లాసుకు వచ్చాడు.ఆయన ఎటెండెన్సు తీసుకున్నాడు ఆయన ఆసక్తెక్కువలో తను పరిశోధించి కనుక్కున్న ఒక్క సత్యాన్ని నోరూరించేలా చెప్పటం మొదలు పెట్టారు. "మా కది వద్దు పరీక్షల్లో ఏ ప్రశ్నకి ఏ జవాబు వ్రాయాలో చెప్పండి, లేకపోతే సిలబస్ ప్రకారం చెప్పండి" అన్నారు విద్యార్థులు.

"మీకు చిన్న తనం. అల్లా అనకూడదు. తప్పు!" అన్నాడాయన,

'మేము అల్లాగే అంటాం" అన్నారు వాళ్ళు,

"నాకోపం వస్తే నేను పాఠం చెపను' అని ఆయన శాంతంగా బెదిరించాడు.

"మీరే విధంగా చెప్పినా వినం" అంటూ విద్యార్థుల నాయకత్వం వహించిన విశ్వనాథం క్లాసు బయటికి నడిచాడు. అతని వెంట మిగిలిన విద్యార్థులందరు నడిచారు. ప్రొఫెసర్ దిమ్మెరపోయాడు. ఆయన ఇన్నేళ్ళ సర్వీసులో ఇదే ఇలాంటి మొదటి అనుభవం.ఆయన ప్రిన్సిపాల్‌తో చెప్పాడు.




అందుకని మరుసటి క్లాసుకి వాళ్ళిద్దరు కలిసి వచ్చారు. అయినా విద్యార్థులు బయటికి వెళ్ళిపోయారు. అందుకని మరుసటి రోజు విశ్వనాథాన్ని ప్రిన్సిపాల్ సస్పెండ్ చేశారు. నాలుగు సంవత్సరాల విద్యార్థులు బెనర్జీ నాయకత్వంలో స్ట్రైక్ చేశాడు. అనవసరంగా అవకాశం పోనివ్వకోడం ఎందుకు-ఎప్పుడో అయిదారు సంవత్సరాల క్రితం ఆంధ్రరాష్ట్రంకోసం సమ్మె చేసాక మళ్ళీ ఇన్నాళ్ళకి మనకవకాశం వస్తే వదులుకోటం ఏం తెలివితేటలు. అంటూ యూనివర్సిటీ విద్యార్థులందరు సమ్మె చేశారు.

ఆ దెబ్బతో ఇంజినీరింగ్ విద్యార్థులకున్న తదితర పాఠాలకి, వేరే కుర్రకారు ఉపాధ్యాయుల్ని వేసి "మీరు సిలబస్ ప్రకారం పరీక్షలకి పనికొచ్చే విధంగా పాఠాల్చెప్పండి అంతేగాని మా ప్రాణాల మీదకు తేకండి" అంటూ యూనివర్సిటీ అధికారులు గట్టిగా చెప్పారు వాళ్ళతో. విశ్వనాథం మీద పెట్టిన ఆంక్షలు తొలగించారు అధికారులు.

ఆ తరువాత విశ్వనాథం పేరు కూడా అందరికి తెలిసింది. మరికొన్నాళ్ళకి.విశ్వనాథం గురించి మరొక విషయం బయటికి వచ్చింది.

## 24

ఒక రోజు బెనర్జీ మెస్సు పనులు పూర్తి చేసుకుని వచ్చేసరికి కృష్ణారావు విశ్వనాథంతో ఘోరంగా దెబ్బలాడుతున్నాడు.

"నువ్వు చాలా లోతు మనిషివి" అంటున్నాడు కృష్ణారావు.

'అయితే?" అన్నాడు విశ్వనాథం దానికి జవాబుగా.

"నువ్వు కనీసం స్నేహితులకైనా చెప్పకపోవటం అన్యాయం' అన్నాడు కృష్ణారావు

"అందరోను టాం టాం వేసుకోవాల్సిన పని నాకులేదు' అన్నాడు విశ్వనాథం.

బెనర్జీని చూడగానే కృష్ణారావు ఫిర్యాదు చేశాడు. "గురూ! నువ్వు, విశ్వనాథం ఒక గదిలో ఉంటారుకదా! కనీసం నీకైనా చెప్పాడా?"

"ఏమని?" అని అడిగాడు నవ్వుతూ బెనర్జీ.

"తను కథలు వ్రాసాడని" అని అసలు విషయానికి వచ్చాడు కృష్ణారావు, బెనర్జీ ఆశ్చర్యపోయాడు. నిజానికి అతనికి విషయం తెలియదు. మొన్న మొన్నటి వరకు విశ్వనాథం అనవసరమైతే ధైర్యంగా మేష్టర్లతో పోట్లాడగలడని కూడా అతనికి తెలియదు. విశ్వనాథం నిజానికి చాలా లోతు మనిషి అనుకున్నాడు బెనర్జీ. తనూ ఉన్నాడు. తనకి రుక్మిణి అంటే ఇష్టం అని చాలామందికి తనే చెప్పాడు. తనకి రహస్యం అన్నది లేదు. తనలోతు ఇతర్లకి తెలియకుండా ఉండటం నేర్చుకోవాలి. విశ్వనాథం దగ్గర నేర్చుకోవాలి.విశ్వనాథం తను బీఏవాడినికూడా ఎవర్తోను చెప్పకోడు.

బెనర్జీ అపునా అన్నట్లు చూశాడు విశ్వనాథంకేసి.

"అవును బెనర్జీ కాని అదినా స్వంత విషయం, నాకు ప్రచారం,ప్రశంసలు అంటే

ఇష్టం ఉండదు. అందుకే ఎవరికి చెప్పలేదు అంతేగాని నీ దగ్గర్నుంచి దాస్తే నాకేదో లాభం ఉండికాదు" అన్నాడు.

అందులో క్షమాపణ కోరటంలేదు. ప్రతి విషయం ప్రతివాడితోను తను చెప్పుకో అక్కరలేదని. అతి సన్నిహితులతో కూడా అన్నీ చెప్పక్కర్లేదని తన అభిప్రాయం అన్న ధోరణి ఉంది. నిజానికిది చాలా బాధ కలిగించింది కాని తప్పు కనపడలేదు. "ఎందుకు చెప్పాలి?" అన్న ప్రశ్నకు జవాబులేదు. ఆ విషయం తప్పిస్తూ "నీకెలా తెలిసింది కృష్ణారావ్?" అని అడిగాడు బెనర్జి

"నేను వచ్చేసరికి విశ్వనాధం రూమ్‌లో లేడు. టేబుల్ క్లాత్ కింద నుంచి తెలుగులో రాసిన కాయితపు అంచులు కనిపించాయి చివరి లైనులో ఏదో "జాకెట్టు ఫర్ మంది" అని ఉంటె కుతూహలం కొద్దీ తీసి చూసాను" అన్నాడు కృష్ణారావు.

"ఇంకొళ్ళ కాయితాలు నువ్వు తీసి చూడటానికి సిగ్గులేదూ?" అన్నాడు విశ్వనాధం. అతనామాట అనే వరకు కృష్ణారావు చేసిన పని తప్పు పని అని బెనర్జి అనుకోలేదు.




"అయినా జాకెట్టు ఫర్ ర్ ర్ మని చిరుగుతుంటే చదవకుండా ఎలా గురూ? ఇంతకు ఎవరిది గురూ!" అంటూ మాటమార్చాడు కృష్ణారావు. బెనర్జికి ఆ టాపిక్ చాలా ఉత్సాహం కలిగించింది. అప్పటికెన్నోసారు కృష్ణారావు మాటలు విషయం మార్చి తను ఉత్సాహం తెచ్చుకో కూడదని లెంపలు వేసుకున్నా మరిపోయి –

"చెప్పవోయి విశ్వనాధం! ఎవరిదీ? ఎందుకిన్నది ఫర్ ర్ ర్ ర్ ర్ మని" అని అడిగాడు బెనర్జి. తమాషాగా అంటున్నట్టుగా అన్నాడు కాని అందులో నిజమైన కుతూహలం ఉంది.

"కృష్ణారావ్! నిజం చెప్పు. అందులో నేనేమని వ్రాసాను?" అంటూ విశ్వనాధం నిలదీసాడు.

"జాకెట్టు ఫర్ర్ మన్నదని రాశావు. దాని గురించి ఏం వ్రాశావో చదివే లోపల నువ్వు వచ్చేసావు" అన్నాడతను.

"ఈ లోపల ఆ కాయితం లాగేశావుగా! అది బయటికి తియ్యి అందరం ముందో చదువుదాం" అన్నాడు విశ్వనాధం.

"నువ్వు కధలు వ్రాస్తున్నట్టు నాతో చెప్పనందుకు అది ఫైన్" అని ఆ కాయితం బయటికి తీశాడు. అది విశ్వనాధం లాక్కోపోయాడు. ఈ గొడవలో అది చిరిగిపోయింది.

కిందపడ్డ ముక్క బెనర్జి తీశాడు – అందులో "ఆమె పేదది. ఉన్న ఒక్క జాకెట్టు చిరిగిపోయింది. అదే కుట్టుకుని కాలేజీకి వెళ్ళింది" అని వ్రాసి ఉంది.

కృష్ణారావెప్పుడూ ఇంతే ప్రతిదానికి పెడర్ధాలు తీస్తాడు అనుకున్నాడు బెనర్జి.

"ఇంతకు నీ కలంపేరు ఏమిటి గురూ!" అన్నాడు కృష్ణారావు.

"నే చెప్పను" అన్నాడు విశ్వనాధం.

"నే చెప్పనా! జాకెట్టు ఫర్" అన్నాడు కృష్ణారావు. విశ్వనాధం ఊరుకున్నాడు. కాస్సేపు ఊరుకుని తరువాత ఏదో గుర్తుకు వచ్చి :


రంగనాయకమ్మ రచన :

# "రామాయణ విషవృక్షం"

(రెండవ భాగం)

**వెలువడింది వెల : రు. 16-00, పేజీలు : 702**

పీఠికలో —

* మొదటి భాగం గురించి కొంచెం
* కల్పనా ప్రాసనం
* ప్రక్షిప్తాల ఘోష
* పవిత్ర రామాయణం
* రామాయణం సాహిత్యం కాదా?
* కొన్ని ప్రశ్నలూ—కొన్ని సందేహాలూ—కొన్ని వ్యతిరేక విమర్శలూ—
* కొన్ని అనుకూల విమర్శలు

7 కథలు —

* అతినికంటె ఘనుడు!
* రావాదంటే ఏమన్నదా?
* కామశాస్త్రీలు
* తోడు దొంగలు (రాముడూ-సుగ్రీవుడూ)
* స్నేహ బండారం
* సీతా రావణులు
* కాటి ఖరు లేని బహుమానం


ఇవిగాక- 5 లింకులూ. వందల కొద్దీ ఫుట్‌నోటూ.

రు. 16-00 లు M. O. చేసిన పుస్తకము రిజిష్టర్డ్ పోస్టులో పంపబడును

ప్రతులకు ;

**అరుణా పబ్లిషింగ్ హౌస్**

ఏలూరు రోడ్డు, విజయవాడ-2.




"నీకో ఉత్తరం వచ్చింది బెనర్జీ" అంటూ ఓ ఉత్తరం తీసి యిచ్చాడు.

"ఎక్కడ్నుంచి" అంటూ ఆ ఉత్తరం అందుకుని చించాడు బెనర్జీ. దస్తూరి పరిచయంలేదు. సంతకం చూశాడు. రుక్మిణి రుక్మిణి! రుక్మిణి-తనకి వ్రాసింది! రుక్మిణి తనకి ఉత్తరం వ్రాసింది! చదవటం మొదలు పెట్టాడు.

"ప్రియమైన బెనర్జీ గారికి"

బెనర్జీకి కితకితలు పెట్టింది ఆ సంబోధన చిన్నగా నవ్వుకున్నాడు.

"ఎక్కడ్నుంచి గురూ! నవ్వుకుంటున్నావ్! మీ మావకూతురా!" అని అడిగాడు కృష్ణారావు. బెనర్జీ "ఇంటి దగ్గర్నుంచి" చెప్పి మళ్ళీ చదవటం మొదలుపెట్టాడు.

"నాకు మీరంటే చాలా ఇష్టం. మీరు స్కాండల్ పాయింట్ దగ్గర రేపు ఆదివారం పొద్దున్న ఆరున్నర గంటలకి కలుసుకోగలరా!

ఇటు.
మీ రాకకై ఎదురు చూసే మీ
'రుక్మిణి'

అని ఉంది. రేపే ఆదివారం. రేపొద్దున్న. తన కసలు పొద్దున్న నిద్రలేచే అలవాటు లేదు ఎల్లా? అలారమ్ పెట్టుకుని లేవాలి. కృష్ణారావు వెళ్ళిపోయాడు.

"ఆ ఉత్తరం మీ ఇంటినుంచి కాదు. కాని ఎక్కడ్నుంచి అని నేను అడగను. ఎందుకంటే ప్రతీ వాళ్ళకీ కొన్ని అంతరంగిక విషయాలు. అందరికీ చెప్పడానికి ఇష్టపడనివి ఉంటాయి" అన్నాడు విశ్వనాథం అలారమ్ పెట్టుకుంటున్న బెనర్జీతో.

బెనర్జీ విశ్వనాథంకేసి కృతజ్ఞతతో చూశాడు. అరగంట క్రితం తనకు కలిగిన బాధ తల్చుకుని సిగ్గుపడ్డాడు. విశ్వనాథం దగ్గర నేర్చుకోవాల్సినవి చాలా ఉన్నాయి.

## 25

అయిదున్నర అవగానే అలారమ్ కొట్టింది. బెనర్జీ బద్ధకంగా అలారం ఆపాడు అంత పొద్దునే ఆదివారంపూట లేవటం బెనర్జీ కిష్టంలేదు. అందుకని అటుతిరిగి పడుకున్నాడు. విశ్వనాథం లేచి 'ఏదో పనుందని అలారం పెట్టుకున్నవాడివి లేవవేం?' అంటూ బెనర్జీని లేపాడు.

"పనా!" అని ఎం ఎనో గురకపెట్టి బెనర్జీ కొట్టుకున్నాడు. గురుతు వచ్చాక "అవును పని" అంటూ అమాంతం లేచి కూర్చున్నాడు.

"అవునవును" అన్నాడు మరోసారి పళ్ళు తోముకుని. మొహం సబ్బుతో రుద్దుకున్నాడు. ఎవరికి అనుమానం రాకుండా టెన్నిస్ షూస్ వేసుకున్నాడు. బయల్దేరుతుంటే-

"ఇంత పొద్దున్నే ఎక్కడికి గురూ!" అంటూ అడగనే అడిగాడు పక్క రూమ్ లోంచి బయటకు వచ్చిన కృష్ణారావ్.

'మార్నింగ్ వాక్‌కు వెళుతున్నాను వస్తావా?

"నే నెందుకులే గురూ! పానకంలో పుడకలాగా వెళ్ళిరా" అన్నాడు కృష్ణారావు.

బెనర్జీ కృష్ణారావు కేసి అనుమానంగా చూసి బయల్దేరాడు.

బీచ్‌కు చేరుకునే సరికి ఆరుంపావు అయింది. ఇంకో పావుగంటలో రుక్మిణి వస్తుంది! అందుకని ఒడ్డు వారే నడవటం మొదలు పెట్టాడు. తలవంచుకుని నడుస్తున్న బెనర్జీ, "నమస్కారం బెనర్జీగారు" అన్న ఆడ గొంతుక వినిపించి తలెత్తాడు. ఇంకా ఆరూ ఇరవైయే అయింది, రుక్మిణి ఉండదు అనుకుంటూ తలెత్తాడు. ఆశ్చర్యం-రుక్మిణే.

"నమస్కారం రుక్మిణిగారూ!" అన్నాడు.

"ఏమిటలా వచ్చారు?" అని అడిగింది.

ఇల్లా అడుగుతుందేమిటి! తను అమాయకంగా లోతు తెలియనివ్వకుండా మాట్లాడాలి.

"ఏదో పొద్దున్నే వ్యాయామం ఒద్దామని మరి మీరేమిటిలా వచ్చారు?"

"ఇవాళ నాకు పెందరాళే మెలకువ వచ్చింది. అందుకని ఇలా బయల్దేరాను. తొందరగా మెలుకువ వచ్చి, పెద్ద పని లేకపోతే ఇలా వస్తూ వుంటాను."

"మరే! పొద్దున్న వేళ చాలా అందంగా ఉంటుంది."

"అవును." అవును మరి ఆడపిల్ల సిగ్గు పడుతుంది. అసలు విషయం చెప్పటానికి తనే మగవాడు కనుక మొదలు పెట్టాలి.

"ఉషఃకన్య చాలా అందమైంది."

"అవును.

"మీ అంత అందమైంది."

"..." ఏమిటీ అబ్బాయి ఇల్లా తెగించి మాటాడుతున్నాడు.

"క్షమించాలి! మీ అంత కాదు. కాని అందమైందే!"

"బాగున్నాయి పొగడలు" అంది సిగ్గుగా రుక్మిణి.

"మీ అంత బాగున్నాయా!"

"కాదు మీ అంత బాగున్నాయి" అంది. అన్నాక అర్థం తెలిసి నాలిక్కరుచుకుంది.

"అయితే నేను నచ్చానన్న మాట. అదృష్టవంతుణ్ణి"

"...." సిగ్గు పడింది.

"మీరు సిగ్గుపడుతుంటే ఎంతో అందంగా ఉంటుంది."

"పడకపోతే?...."

"పడకపోతే ... పడకపోయినా బావుంటారు. సిగ్గు అందరు ఆడపిల్లలు పడగలరు. సిగ్గు పడకుండా మాట్లాడగలిగితే అది గొప్ప."

"మీరు మాటకారులు-నాకు మాటకారులంటే ఇష్టం"

"కాకపోతే?... నేను సాధారణంగా తెలియని వాళ్ళని చూస్తే బిగుసుకుపోతాను"

"ఆయినవాళ్ళతో సరదాగా మాట్లాడలేనివాడు కట్టుకున్నదాంతోను మాటాడలేడు అందరిదగ్గర అల్లా మాట్లాడితే దానికి విలువేముంది! చక్కగా మిగతా ఆడవాళ్ళదగ్గర గంభీరంగా ఉంటేనే నా కిష్టం."

ఇల్లా పొగడ్తలు ఇచ్చి పుచ్చుకుని ఇష్టాయిష్టాలు తెలియజెప్పుకున్నారు.

"మీరంత ధైర్యం చేసి ఉత్తరం రాసారనుకోలేదు. నా కంటే మీకే ధైర్యం ఎక్కువ" అన్నాడు బెనర్జి.

"నేను ఉత్తరం రాసానా? నేను ఇంటర్ వే మూడెన్నెల్లకోట రాస్తానే" అంది ఆ అమ్మాయి.

"మరి ఇది..." అంటూ జేబులోంచి తీసాడు. అది చూసి "ఈ రాత నాది కాదు" అంది అమ్మాయి.

బెనర్జి తనతో ఎవరో సరసమాడారని అర్థమైంది. విశ్వనాథం కాదు: కృష్ణారావు అయి ఉండాలి. ఇటూ అటూ చూశాడు- దూరంగా గుట్టమీద కృష్ణారావు లాంటి ఆకారం కనిపించింది. బెనర్జి చూడగానే కంగారుగా హోస్టలు వైపు నడవటం మొదలుపెట్టింది. బెనర్జికి కోపం రాలేదు. ఆ ఉత్తరం వల్ల తను రుక్మిణి మనస్సు విప్పి చూసుకోడం జరిగింది.

"వెళ్తాను బెనర్జీ!"

"వెళ్తాను రుక్మిణీ!"

ఇద్దరు గుండెల మీద చెయ్యి వేసుకుని చూసుకున్నారు, ఆకాశం కొత్తగా అనిపించింది. అనిపించదు మరీ! ఇద్దరూ వాళ్ళ దగ్గరున్నవి అవతలవాళ్ళ కిచ్చేసి అవతలవాళ్ళవి పుచ్చుకుని బయల్దేరారు.

హాస్టల్ దగ్గర కృష్ణారావు కనిపించి "రుక్మిణి నిజంగానే కనిపించిందే!" అందా



మనుకుని తేలుకుట్టిన దొంగలాగా ఊరుకున్నాడు. కృష్ణారావుకు కృతజ్ఞత చెప్పుకుందామని అనుకుని "ఎందుకులే! నిన్న నేగా నేను చాలా లోతుగా వుండాలని అనుకున్నాను" అని మళ్ళీ నిర్ణయం మార్చుకుని కృష్ణారావుని చూసి గంభీరంగా నవ్వాడు.


గదిలోకి వెళ్ళాడు విశ్వనాథం కథ వ్రాసుకుంటున్నాడు.

ఇంక చాటుగా చెయ్యాల్సిన అవసరం లేదుకదా! బెనర్జి నవ్వాడు.

"మా అన్నయ్యకు కొంతైనా నా ఖర్చు తగ్గిద్దామని కథలు రాస్తూ ఉంటాను. కథలకి వచ్చిన పారితోషికాలు మా అన్నయ్యకి పంపమని పత్రికలకి రాస్తాను. అందుకనే మీ కెవరికి తెలియలేదు" అని అడక్కుండానే విశ్వనాథం చెప్పాడు.

"రుక్మిణి నన్ను ప్రేమిస్తోంది. ఆ మాట నాతో చెప్పింది. కాని నిన్న ఉత్తరం రాసింది రుక్మిణి కాదు కృష్ణారావ్!" అన్నాడు బెనర్జి విశ్వనాథం అడక్కుండా.

ఇద్దరూ నవ్వుకున్నారు.




## 26

ఓపెన్ ఎయిర్ ఆడిటోరియమ్‌లో యూత్ ఫెస్టివల్‌కి సెలెక్షన్స్ అవుతున్నాయి వెనక బెంచీలో కృష్ణారావు విశ్వనాథం, బెనర్జి కూర్చుని ఉన్నారు.

"ఏం అక్కు చసపారేస్తోంది గురూ ఆ పిల్ల! ఆ చూపు చూడు నా గుండెల్లో తూపులా దిగుతోంది. ఆ వయ్యారం చూడు!" అంటూ బెనర్జికి కృష్ణారావు రన్నింగ్ కామెంట్రీ ఇవ్వటం మొదలు పెట్టాడు.

"కృష్ణారావ్! వాళ్ళ చుట్టాలెవరైనా మన చుట్టుపట్ల కూర్చుని ఉంటే తోలొలుస్తారు జాగ్రత్త!" అని బెనర్జి బెదిరించాడు.

"నేనేం తిట్టడం లేదుగా! పొగుడుతున్నాను! పొగడటంకూడా తప్పేనా!" అన్నాడు కృష్ణారావు. సరిగ్గా ముందుసీట్లలో మెరుపు కనిపించింది "ఆహా... ఆ కుర్చీ ఏం అదృష్టం చేసుకుందో!..." అంటూ కృష్ణారావు విజృంభించాడు.

విశ్వనాథం, బెనర్జి అక్కడ నుంచి కృష్ణారావుకి దూరంగా పోవటానికి లేచారు.

మీకెందుకు శ్రమ - నేనే పోయి నా మెరుపుకి దగ్గరగా కూర్చుంటాను ఇక్కడ్నుంచి ఆ పిల్ల అందచందాలు, పంపు సొంపులు సరిగా కనిపించి చావటం లేదు" అంటూ లేచి వెళ్ళిపోయాడు కృష్ణారావు

"అమ్మయ్య అనుకున్నారు మిగిలిన ఇద్దరూ కూర్చుంటూ. ఇక్కడేదో గొడవ జరుగుతోందని చాలా సేపట్నుంచి నాటకాల పెద్దాయన గమనిస్తూనే ఉన్నాడు. అయితే ఆయన విశ్వనాథం, బెనర్జి అల్లరి చేస్తున్నారని. కృష్ణారావు ఆ బాధ పడలేక ముందుకు పోయాడని అర్థం చేసుకున్నాడు. వెంటనే పరిగెత్తుకుంటూ వచ్చి, "ఏ ఊరి వాళ్ళు?" అని అడిగాడాయన. బెనర్జి, విశ్వనాథం జవాబు చెప్పారు.

"దట్ ఎక్స్‌పెయిన్స్ యువర్ బిహేవియర్. యువార వర్ దాన్ డాంకీస్. యు మస్ట్ బి ఎషేమ్డ్" అంటూ తిట్టి వెళ్ళిపోయాడు.

ఇనుము, నిప్పు సామ్యంలో ఉన్న నిజం, బెనర్జి, విశ్వనాథంలకు ఆ క్షణంలో అనుభవపూర్వకంగా తెల్సింది.

## 27

విశ్వనాథం జీతం కట్టడానికి ఇంటినుంచి తెప్పించుకున్న డబ్బు పోయింది. విశ్వనాథం మళ్ళీ పంపమని ఇంటికి వ్రాయలేదు. వ్రాసినా వాళ్ళ అన్నయ్య పంపలేదు. అప్పటికే తనఖాలో ఉన్న ఇంటి మీద అప్పు ఎవరూ

ఇవ్వరు. విశ్వనాథం వాళ్ళ ఎదిరి వంటిమీద నగలు లేవు వాళ్ళన్నయ్య తెగనమ్మటానికి. ఇంతవరకు ఎప్పుడైనా అన్నయ్య డబ్బు పంపటం ఆలస్యం అయితే విశ్వనాథం బెనర్జి దగ్గర అప్పు చేసేవాడు కాని. ఎవరిని యాచించలేదు. డబ్బు రాగానే బెనర్జీ అప్పు తీర్చేసేవాడు ఇప్పుడేం చెయ్యాలో విశ్వనాథానికి తోచలేదు. బెనర్జి తనదగ్గర అప్పు తీసుకోమన్నాడు.

"తీర్చలేను' అన్నాడు విశ్వనాథం బాధగా.

"తీర్చద్దు" అన్నాడు బెనర్జి.

"తీర్చలేనిది తీసుకోవటం తప్పు" అన్నాడు విశ్వనాథం.

"ఉద్యోగంలో చేరాక వడ్డీతో తీర్చుదువు గాని."

"ఉద్యోగమే రాకపోతే"

"ఎందుకురాదు?

"ఏమో! నాకు కృష్ణారావులాగా అందరికి ఋణ పడటం నచ్చదు.'


"ఆగు విశ్వనాథం. మనం ఆ రోజు నాటకం అయిన రోజున కృష్ణారావుతో దెబ్బలాడాంకదూ?'

"అవును'

"ఆ తరువాత అతను మన గదికి రావటం మానేసాడు కదూ?"

"అవును. ఎందుకిదంతా?"

"ఇందాక నేను బాత్ రూమ్ నుంచి వస్తూ చూసాను. కృష్ణారావు మన రూమ్



లోంచి వస్తున్నట్టు అనుమానం కలిగింది.'

"అతనికి మన గదిలో ఏం పని?"

"సరిగా నా ఉద్దేశం అదే!"

"అంటే....?

"నీ డబ్బు అతనే తీసాడని నా అనుమానం"

"ఛ. అనుమానానికి కూడా హద్దుండాలి."

"లాస్టియర్ సిరిపురం హాస్టల్స్‌లో పని చేస్తున్న అమ్మాయిని రమ్మంటూ అతను జూపిన రెండుపాయలనోటు [illegible] లో ఉంది అంటేను అల్లాగే అన్నావు. ఇవాళా అలాగే అంటున్నావు. ఇంతవరకు నా డబ్బు చాలాసారు ఒకటి రెండూ పోయినట్లు అనుమానం కలిగినా నా జాగ్రత్తమీద. నా ఎకౌంటింగ్ మీద నాకే నమ్మకం లేక నేను కృష్ణారావుని అనుమానించలేదు. కాని ఈ సారి నాకు చాలా అనుమానంగా ఉంది. అతను వెనకబడిన జాతికి చెందిన వాడు అవునా?"

"అవును. అతనికి ఆ స్కాలర్‌షిప్ కూడా ఉంది."

"బీదవాడు కక్కూర్తిపడి ఉంటాడు."

"బీదవాడు కష్టపడతాడు కాని కక్కూర్తి పడడు అన్నాడు విశ్వనాథం. బెనర్జి బీద వాళ్ళనందరిని డబ్బుకి కక్కూర్తి పడేవారిగా అనుకుంటున్నాడని విశ్వనాథం బాధ పడ్డాడు. తను కూడా బీదవాడే!

"సారీ! విశ్వనాథం నేను నిన్ను అనలేదు" అని మౌనం వహించాడు. తన ఆలోచన విశ్వనాథంకి చెప్దామను కున్నాడు. కాని ఊరుకున్నాడు. కాస్సేపట్లో కృష్ణారావు సినిమాకి పోవడం గమనించి అతని రూమ్‌లో దూరబడ్డాడు. కృష్ణారావు

దీపావళి శుభాకాంక్షలతో

నాదెళ్ల సూరయ్య & కం.,

పేపరు & పేపరు బోర్డ్సులో డీలర్లు

సామారంగం చౌక్ విజయవాడ-1

గ్రామ్సు : "KAGHAZ" ఫోన్సు : ఆఫీసు : 73692
రెసి : 73931
72031

మంచి నాణ్యతకు మరియు తక్షణ సప్లయిలకు ఆధార పడదగిన డీలర్లు.

రూమ్మేటు జనార్ధనరావారి అడ్డు వస్తున్నా వినిపించుకోకుండా కృష్ణారావు పెట్టె తాళం బద్దలుకొట్టి తెరిచాడు.

అందులో మూడు తాళం చెవుల గుత్తు లున్నాయి. (ఫ్రెంచి లెటర్స్ వున్నాయి) బూతు సాహిత్యం ఉంది. రూమ్మేట్లు నోరు తెరుచుకు చూస్తున్నారు. ఐదు వందల రూపాయల డబ్బు ఉంది. విషయం హాస్టల్ అంతా పాకిపోయింది. అందరూ గుమిగూడారు. కృష్ణారావు రోజూ ఆలస్యంగా వచ్చేది భోగం కొంపల నుంచన్నమాట అనుకున్నారు.

"ఆ వాచీ నాది."

"ఆ టేబుల్ గడియారం నాది."

"స్లైడ్ రూల్ పోయిందనుకున్నాను. కృష్ణారావు తీశాడన్నమాట" అనుకున్నారు.

బెనర్జీ విశ్వనాధం డబ్బు విశ్వనాధం కిచ్చాడు. ఆపైన వార్డెన్‌కీ, ప్రిన్సిపాల్‌కీ కబురు వెళ్ళింది. వాళ్ళు వచ్చారు. సంగతి తెలుసుకున్నారు. కృష్ణారావు కోసం చూస్తున్నారు. రాత్రి పదింటికి వచ్చాడు. జనాన్ని చూసి సంగతి అర్థం చేసుకుని వెనక్కి తిరిగి పరిగెత్తటం మొదలుపెట్టాడు. వెంటపడి పట్టుకున్నారు మిగిలినవాళ్ళు.

"సిగ్గులేదురా" అని తిట్టారు. ఆ పైన వినంగా లేనని తీర్మానించారు. కొంతమంది చెయ్యి చేసుకున్నారు. విశ్వనాధంలాంటి పేదవాడి డబ్బు దొంగిలించటం క్షమించరాని నేరమన్నారు. ఫీజు కట్టనే వాడికి రోజుకో సినిమా రెండ్రోజులకో ముండా అన్నారు. అదన్నారు ఇదన్నారు- ఏదీ అననివాడు కృష్ణారావే.

ప్రిన్సిపాల్, వార్డెను కేకలు వేశారు. స్కాలర్‌షిప్ ఆపేస్తా మన్నారు. అతని తండ్రికి ఉత్తరం వ్రాశారు. కృష్ణారావుతో అందరు మాట్లాడటం మానేశారు.

కృష్ణారావు తండ్రి వచ్చాడు. ఆయన గవర్నమెంటుద్యోగి-డబ్బున్నవాడే. కొడుకుకి ప్రతి నెల డబ్బు పంపుతున్నా నన్నాడు. స్కాలర్‌షిప్పు కాకుండా తండ్రి డబ్బు పంపుతున్నా కొడుకు దొంగతనాలకి దిగటం ఆశ్చర్యం కలిగించింది అందరికీ. అయితే అన్నిటికంటే బాధ కలిగించిన విషయం, డబ్బు ఉండికూడా పేదవాళ్ళ నుద్దేశించి పెట్టిన వెనుకబడిన జాతులవారి స్కాలర్‌షిప్ కృష్ణారావు సంపాదించడం దానికి తండ్రి సహకరించటం. షెడ్యూల్ కాస్ట్ వారికోసం కలిగించిన సౌకర్యాలు డబ్బున్న షెడ్యూల్డ్ కాస్ట్‌వారి పాలవుతున్నాయన్నమాట అనుకున్నారు.



తండ్రి అందరి కాళ్ళావేళ్ళా బడ్డాడు- "మూడోయేడు అయిపోవచ్చింది. మరో యేడు చదివితే తెగ్గి వస్తుంది. వాడు మీలో వాడు- మీ తమ్ముడి లాంటివాడు. వాడి తప్పు మీరు కాయాలి. వాడు దొంగ కాదు. క్లెప్టో మానియాక్" అన్నాడు.

సరేనన్నారు. కాని ఆ రోజు నుంచి ఎవరు కృష్ణారావుని మనస్ఫూర్తిగా పలకరించలేదు. కృష్ణారావు చెప్పే పంచదార బిళ్ళలలాంటి కబుర్లు ఎవరూ వినలేదు. కృష్ణారావుకి సింగిల్ రూమ్ ఇచ్చారు. కృష్ణారావు గుంపుల వెలివేయబడ్డాడు. కృష్ణారావు అన్ని అవమానాలు భరించాడు.

## 28

రుక్మిణి కనిపించినప్పుడలా బెనర్జీ ఆగి మాట్లాడుతున్నాడు. యేడాది చివర లేడీస్ హాస్టల్‌లో జరిగిన డిన్నర్ పార్టీకి వెళ్ళాడు. ఈసారి బెనర్జీ నెర్వస్‌గా ఫీల్ అవలేదు. ధైర్యంగా రుక్మిణి ఉన్న చోటుకి వెళ్ళి కూర్చున్నాడు.

"రూపాయి బిళ్ళంత బొట్టులో రుక్మిణి బావుంటుంది" అనుకున్నాడు.

"ఏమిటాలోచిస్తున్నారు?" అని ప్రశ్నించింది రుక్మిణి.

"పరీక్షలు దగ్గరపడ్డాయి. మిమ్మల్ని మళ్ళీ పరీక్షలయ్యే వరకు కలుసుకోవడం పడదు"

"బాగాచదివి ఆనర్స్ మార్కులు (60% పైన) తెచ్చుకోండి. నాకూడా సబ్సిడరీస్ ఉన్నాయి."

"బాగా చదవండి"

"అలాగే- బాగా చదవండి"

"తప్పకుండా మీరుగూడా."

ఇల్లా పరస్పరం బాగా చదవాలని చెప్పుకుని పరీక్షలయ్యేవరకూ అవతల వాళ్ళని డిస్టర్బ్ చెయ్యరాదని ప్రమాణాలు చేసుకున్నారు. రుక్మిణి తన పరీక్ష అయిపోయినా బెనర్జీ పరీక్ష అయ్యేదాకా ఆగింది. వచ్చే యేడు పైనలియరు చదువుకోవాల్సిన విషయాలు బోల్డు ఉన్నాయని ఉత్తరం వ్రాసింది.

పరీక్షలయిపోయాక అంతా సినిమాకి వెళ్దా మన్నారు. బెనర్జీ "నాకు వేరే పనుంది" అన్నాడు.

"రుక్మిణి దగ్గరేనా?" అని అడిగాడు కృష్ణారావు. కృష్ణారావు జరిగినదంతా మర్చిపోయాడు. లేక దులిపేసుకున్నాడు. ఏమీ జరగనట్టు మళ్ళీ అందరితో కలవాలని ప్రయత్నిస్తున్నాడు.

"ఏదైతే నీ కెందుకు?" అని కోపంగా అన్నాడు బెనర్జీ.

"అంత కోపం ఎందుకు గురూ? పోనీ చెప్పకు" అన్నాడు కృష్ణారావు.

"మరోసారి నా విషయంలో జోక్యం కలిగించుకుంటే ఊరుకోను" అని బెదిరించాడు బెనర్జీ. కృష్ణారావు అప్పటికి ఊరుకున్నాడు.

ఆ రోజు గరల్స్ హాస్టల్ కేసి వెళ్ళాడు. పై మేడమీద పిట్టగోడ దగ్గర నిలబడి వీధి రోడ్డుకేసి చూస్తున్న రుక్మిణి, బెనర్జీ రావటం దూరంనుంచే గమనించింది. పరిగెత్తుకు కిందకు వచ్చింది. సరిగ్గా ఆ సమయంలో బెనర్జీ గేటు దగ్గరకు వచ్చాడు.

"ఎల్లా రాశారు పరీక్షలు?"

"బాగా రాశాను- మీరో?"

"[illegible]"



"బావికి వెళ్దామా?"

"పదండి."

ఇద్దరు వెళ్ళి ఇసుక తిన్నెల మాటున కూర్చున్నారు. "నువ్వు చాలా చిక్కిపోయావ్" అన్నాడు బెనర్జీ.


"మీరీ మధ్య కనిపించ(లే)దు" అంది రుక్మిణి చిలిపిగా.

"నేనంటే మీకంత ఇష్టమా?"

"పిడతకింద పప్పంత"

అనగానే బెనర్జీకి గుర్తొచ్చింది. తాను దారిలో కట్టించుకు వచ్చిన పిడతకింద పప్పు పొట్లం రుక్మిణి చేతిలో పెట్టాడు సంతోషంగా తీసుకుంది.

"మీరేమీ అనుకోనంటే...." అంటూ జేబులోంచి మరో పొట్లం తీసాడు. అందులో సింహాచలం సంపెంగలున్నాయి. రుక్మిణి ఆశ్చర్యపోయింది. ఈ అబ్బాయికింత సున్నితమైన భావాలు. వాటిని ఆచరణలో పెట్టటానికి కావల్సిన ధైర్యం ఉన్నాయా అని.



రుక్మిణి చూపుని బెనర్జీ తప్పుగా అర్థం చేసుకున్నాడు తను పూలు ఇవ్వటంవల్ల రుక్మిణికి కోపంవచ్చిందనుకున్నాడు. అందుకని తల్లో పెడ్తావనీ ఊహించి చేసుకున్న [illegible] తిలోదకాలు వదిలేశాడు. అవి చేతిలో [illegible] "అం కాదు రుక్మిణి గారూ"...

"ఏదికాదు"

"అయ్యబాబోయ్! నిజంగానే కోపం వచ్చింది" అనుకున్నాడు బెనర్జీ

"నేను పూలు.."

"మీరు పూలు " బెనర్జీ గుండెలాగిపోయాయి. ఊపిరి బిగపట్టి గబుక్కున—

"నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను పెళ్ళి చేసుకుంటాను" అనేసి ఊపిరితీసుకున్నాడు. రుక్మిణికావిషయం తెలిసినా అతనోట వినడం అదే మొదటిసారి.

రుక్మిణికి ఆ అబ్బాయిని చూస్తుంటే ముచ్చట వేసింది. కనీసం ఇల్లాంటి సమయంలో అయినా ఆ పూలు అతని చేత్తో తన తలలో పెట్టడేమో? అని బాధపడింది. కాని తనలాంటి అమ్మాయిని ప్రేమిస్తున్న అతని అభిరుచిమీద గురి కుదిరింది ఇతనికి అమ్మాయిల్తో ధైర్యంగా మాట్లాడే అలవాటులేదు కనుక ఇతన్ని పెళ్ళాడితే ఇరవై నాలుగు గంటలూ ఇతను ఇతర్ల వెంట పడకుండా చూసుకోవల్సిన శ్రమ తగ్గుతుంది అని అనుకుని అతని చేతిలో పూల కేసి చూసింది. బెనర్జీ పూలు రుక్మిణి చేతిలో పోయబోయాడు. రుక్మిణి వెనక్కి తిరిగి జడ చూపించింది. రుక్మిణి తన ప్రేమను స్వీకరిస్తున్నానని ఎంత అందంగా చెప్పింది అని ముచ్చటపడాడు బెనర్జీ.

"రేపు బయల్దేరి ఇంటికి వెళ్ళాలి" అంది రుక్మిణి.

"వెళ్దాం. నేను అదే రైల్లో వస్తాను. మీ ఊరు దాకా కలిసి ప్రయాణం చెయ్యొచ్చు" అన్నాడు బెనర్జీ.

రైలు ప్రయాణం మనం కావాలనుకున్నప్పుడు సుదీర్ఘాలుగా వుండవు. కొంపలంటుకుపోయినట్టు స్టేషను వచ్చేస్తాయి. తన స్టేషన్‌కి తనకోసం వచ్చిన తండ్రితో "వీరయ్యచౌదరిగారి అబ్బాయి. రామయ్య బాబాయి వాళ్ళ ఊరు. బెనర్జీ" అని పరిచయం చేసింది రుక్మిణి.

రుక్మిణి తండ్రి బెనర్జీని అంచనా వేస్తూ ఒకసారి తేరిపార చూశాడు "రామయ్య ఇంకా ఈ కుర్రాడికి ఏమీ చెప్పినట్టులేదు" అనుకున్నాడు. "ఏం అల్లుడూ! బాగా చదువుతున్నావా?" అని అడిగాడు. బెనర్జీ పాత అలవాటుకొద్దీ ఇకిలించాడు.

## 29

సెలవులు నెమ్మదిగా గడుస్తున్నాయి. బెనర్జీ నిరుత్సాహంగా ఉన్నాడు. మాటిమాటికి రుక్మిణిని గుర్తుకు తెచ్చుకుంటున్నాడు. కొడుకు వైఖరి చూసి తల్లి బెంగపెట్టుకుంది. అందుకని పినతల్లి కొడుకు రామయ్య చౌదరికి కబురు పెట్టి "అన్నయ్యా! వీడు మరీ ఎలాగో ఉన్నాడు ఏంటో బెంగ కనుక్కో" అని బతిమిలాడింది. రామయ్య చౌదరికి మేనల్లుడంటే ప్రేమ. బెనర్జీ ఎప్పుడో వెళ్ళి కేంద్రంలో పడ్డాడని రామయ్యచౌదరి నమ్మకం. అందుకు తగ్గ ట్రెయినింగు ఇన్నాళ్ళుగా ఇస్తూవచ్చాడు. బెనర్జీ తండ్రికి, అంటే వీరయ్యచౌదరికి పిల్లల్ని కసురుకోడమే గాని లాలించటం, బుజ్జగించటం తెలియదు. అందుకని ఆ బరువు బాధ్యతలు రామయ్య చౌదరి మీద వేసుకున్నాడు.

అలుడితో పొలాల్లోకి షికారు వెళ్ళి "మెస్సు బాగానే నడిపావంట" అన్నాడు.


"ఆఁ" అన్నాడు బెనర్జీ.

"ఎంత ఖర్చు తగ్గిందేం?"

"నెలకి పది పదిహేను తగ్గింటుంది"

"రేపు సంసారంలో కూడా అలాగేరా అల్లుడూ! నాలుగు కొట్లూ విచారించుకుని ఇంటికి సవగ్గా సామాను తెచ్చిపెయ్యాలి. ఇంట్లో ఆడకూతురు దాన్ని పొదుపుగా ఖర్చు చెయ్యాలి. అప్పుడే...."

బెనర్జీ డ్రీమ్ సీక్వెన్సులోకి వెళిపోయాడు. తను బియ్యం. కూరలు చవగా తెచ్చి గుట్టలు పోస్తున్నాడు. రుక్మిణి వండి పారేస్తోంది. తనప్పుడు కొంచెం పొదుపుగా వాడమని అంటాడు. "మనకేం ఖర్మండీ" అంటుంది రుక్మిణి. "కోడలు ఏ మంత్ర



రాలు" అంటుంది అమ్మ. "ఆలా కాదే! చదువు కుంది కూడాను" అంటాడు నాన్న.

"ఏంటా అల్లుడూ! ఏటాలోచిస్తున్నావ్ పెళ్ళి గురించా?" అనడిగాడు రామయ్య చౌదరి.

ప్రశ్న హఠాత్తుగా అడగబడటంతో బెనర్జీ నిజం చెప్పేశాడు.

"అవును... అట్టే .... కాదు ... ఏమి టిసిగావ్"

"అద్సరేగాని అల్లుడూ! ఏ పిల మీదకైనా మనసోయిందట్రా" అని లాలించాడు.

బెనర్జీ లేదన్నాడు. ఆపైన మరో పది సార్లు రామయ్య చౌదరి అడిగినప్పుడు కూడా లేదన్నాడు. పదకొండోసారి మాత్రం రుక్మిణి సంగతి చెప్పేశాడు. తేలికపడ్డ మనసుతో రామయ్య చౌదరి చెల్లెమ్మ చెవిలో వేసి "నెమ్మదిగా కెలాగో నాన్నా తుర్ని కట్టబెట్టేసాం. బెనర్జీ కెలాగూ పైసంబంధాలెత్తు క్కోవలసిందే. ఆకాడికి ఆపిల్లనే పిల నే చేసేస్తాం" అని బెనర్జీకి భరోసా యిచ్చాడు. ఆ విషయం అక్కడ్నుంచి వీరయ్య చౌదరి చెవిలో పడింది.

"ఆడపిల్లలొచ్చి మనో ఆ మాటెత్తితే ఎప్పటి సంగతి కదా" అన్నాడు వీరయ్య చౌదరి.

ఆ విషయం రామయ్య చౌదరి ద్వారా తెలుసుకుని బెనర్జీ రుక్మిణికుత్తరం వ్రాశాడు.

# విభావ కవిత్వం

మూగవోయె గళము, మూసినాడ  
కలము;  
గోడ గోడకిపుడు కోటి చెవులు;  
నేను మీటు పాట నెచ్చెలీ! కొనగోట  
గుండె గోడమీద గండలింతు.

వీణ బ్రద్దలాయె; వేణువు చిల్లైను;  
నాగసారము కాల నాగమాయె;  
వేసుకొన్న బొమ్మ వెక్కిరించెడి వేళ  
చిత్రశిల్పి కుంచె శత్రువాయె;

మునుపటి మధుశాల మనకింక చెర  
సాల,  
తొల్లిటి విరిబాట ముళ్ళదారి;  
చీడ పురుగు దొలిచి చెట్లన్ని కృశి  
యించె  
చల్లని పొదరిల్లు పల్లకాదు;

కొమ్మ మీద యిపుడు కోయిల కన  
రాదు  
గండు తేటికూడ కానరాదు;  
పురిని విప్పి నెమలి పులకించి ఆడదు;  
కర్ణ పేయమగునె కాకిగోల?

పిల్లగాలులన్ని విషపూరితములాయె  
శ్వాస పీల్చవిపుడు నాసపుటలు  
పుస్తకాలలోన పుటలన్ని తెల్లన  
నల్లనాయె చెలియ కల్లబ్రతుకు

ఎవ్వడెవ్వడెవ్వడెవ్వడో రాకాసి  
చెలియ గొంతునిపుడు నులుముచుండె;  
స్వేచ్ఛగళము తాను ఛేదించగా లేక  
వెలితి మెడను త్రెంపివేగిడ దండ

బావురన్నది మది భావవీచిక లేక;  
దేవులాడె చెలిమి దేవిలేక;  
ఎడపకుమిలె నిన్ను ఎడబాయగాలేక;  
సకియ వాడుచుంటి చావలేక!

అపవోయి అపు ఆరుద్ర ఈకైత  
అభ్యుదయ కవితల నాలపించు  
విప్లవమ్ము నీదు వెలలేని ప్రేయసి  
పట్టినావ దేల భావ కవిత

మంచి కవితయొక సమస్యగా మారెను  
దీని భావ మేల తిరుమలేశ"  
అనుచునిన్ను పీవు అడుగుట మేలయా  
విశ్వదాభి రామ వినుర వేమ.

—ఆరుద్ర



ప్రియమైన రుక్మిణిగారూ,

నేనీ మధ్య మీమీద బెంగతో నెల రోజులపాటు మెస్సుకో జవాబు తప్ప మరేమీ తినని వాడిలా చిక్కిపోయాను. కారణం తెల్సా! నన్ను ప్రేమాగ్ని కాల్చేస్తోంది. దాని మంటలు డన్లప్స్ నోపంత ఎత్తుకు లేస్తున్నాయి. మన ప్రేమ ఫలించకపోతే నా హృదయం బీచి ఇసకలా అయిపోతుంది. కన్నీళ్ళు బంగాళాఖాతా లైపోతాయి. ఇదంతా మీకు నచ్చదని తెలుసు. కనుక మీ నాన్నగార్ని అర్జెంటుగా మా యింటికి పంపండి. అన్ని విషయాలు మాట్లాడు కోటానికి అదృష్టం కలిసివస్తే మరుసటి ఉత్తరంలో "నా రుక్మిణీ" అని ఎంతో పిస్తాను. మీ నాన్నగార్ని ముందర మా రామయ్య మావని కల్సుకో మనండి.

కేవలం బెనర్జీ.

(మరుసటి సారికి) మీ బెనర్జీ!"

* * *

రుక్మిణి ఆ ఉత్తరం చదివి కరిగి పోయింది. అంతగా ప్రేమించే అబ్బాయిని తనని ప్రేమించటంలాంటి మంచి అభిరుచి ఉన్న అబ్బాయిని పెళ్ళి చేసుకోలేకపోతే జన్మ వ్యర్థం అనుకుంది. ఆపైన ఆ మాటే తండ్రితో చెప్పింది. అతగాడు బెనర్జీని రైల్లో చూసినప్పుడే అనుకున్నాడు "ఈ కుర్రాణ్ణి తరచూ చూస్తే అమ్మాయిని బుట్టలో వెట్టేట్టున్నాడు" అని. రుక్మిణి తండ్రి బెనర్జీ వాళ్ళ ఊరు బయల్దేరాడు.

ఓ మంచి రోజున వీరయ్య చౌదరి ఇంటి ముందు జీపు ఆగింది. అందులోంచి ఓ కాశాయవదిగాడు ఆనతో పాటు రామయ్య చౌదరి కూడా దిగాడు. రామయ్య మామ మర్చిపోకుండా మేలని "నా రుక్మిణీ... ఏ బెనర్జీ" అంటూ వ్రాసిన ఉత్తరంలో బెనర్జీ రుక్మిణికి వ్రాయడం వల్ల రుక్మిణి తండ్రి ముందంగా రామయ్య చౌదరి ఇం[illegible] "నువ్వు రా రామయ్యా" అం[illegible] వచ్చాడు.

పరిచయాలయ్యాయి కబురు [illegible] పరస్పరం బజార్లు, ఆస్తులు, రాజకీయా[illegible] అర్థంచేసుకున్నారు. రామయ్య చౌదరి పెత్తండ్రి కొడుకే రుక్మిణి తండ్రన్న విషయం రామయ్య నెమ్మదిగా బయట పెట్టాడు.

"ఆ మధ్య మా అన్న కూతుర్ని ఓ ఇంజినీరబ్బాయి కిద్దామని నైతే, వాళ్ళ ఆశ చూడండి యాభై వేలిస్తామన్నా ఒప్పుకో లేదు" అన్నాడు రుక్మిణి తండ్రి - యాభై వేలకి మించి ఆశించినవాడు ఆశపోతన్న ధోరణి వ్యక్తపరుస్తూ "ఏం చేస్తారు మరీను! ఈ రోజుల్లో లక్షన్నా లేందే మనలో డాక్టర్లు, ఇంజినీర్లు యాడ దొరుకుతుంటారు" అని రేటు తేల్చి చెప్పాడు వీరయ్య చౌదరి. కావ్య

పెదరు బిగుసుక్కూర్చున్నారు. రామయ్యా మధ్యలో కల్పించుకుని వీరయ్యచౌదరిని పక్కకి పిల్చి "ఆ పక్క ఎవరి బలంలేదు ఈ పెళ్లితో మన కటుకేసి కూడా పరపతి పెరుగుదీ. బెనర్జి పార్లమెంటుకి నిలబడ్డా గెలుపుఖాయమే" అని చెప్పి ఒప్పించి

"పిల్లాడు ముచ్చట పడుతుండాడు కదా అని నువ్వుమరి రేటు తగ్గించపోక" అని రుక్మిణి తండ్రితో అని "బావా బెనర్జీకి సంబంధమే కాని మరొకటి పనికిరాదనుకదా, నువ్వు కొంచెం గుర్రంగు" అని వీరయ్య చౌదరితో చెప్పి బేరం బెబ్బె అయిదు వేలకి కుదిర్చాడు. "నువ్వేల్లాగూ ఆడపెళ్లివారి పక్షమే" అని వీరయ్యచౌదరి రామయ్యచౌదరితో అన్నా సంతోషంగానే ఒప్పుకున్నాడు.

శుభం అనుకున్నారు తాంబూలాలు పుచ్చుకున్నారు అయితే ఇంకో సంవత్సరంలో చదువులై పోతాయి కనుక అప్పటికి పెళ్ళి వాయిదా వేశారు.

ఆ మరుసటి నెలలో నెహ్రూ పెళ్ళి జరిగింది. రుక్మిణి తండ్రి రామయ్యచౌదరి పెళ్ళివెంట నడుం కట్టాడు రుక్మిణి "అక్కయ్యా!" అంటూ కాబోయే తోటికోడలు వెంట తిరిగింది. రుక్మిణిని పెళ్ళిలో అందరికి చూపి "మా చిన్నోడికి చేసుకోబోయే అమ్మాయి. యమ్మే చదువుతోంది" అని బెనర్జి తలిదండ్రులు అందరితోను చెప్పారు.

పెళ్ళయిన మర్నాడు జీడిమామిడి తోటలో చెట్టుకొమ్మమీద కూర్చున్న రుక్మిణితో ఎదురు కొమ్మమీద కూర్చున్న బెనర్జి "వచ్చే యేడు ఈ పాటికి ......" అన్నాడు.

"ఈ పాటికి...." అని కుతూహలంగా అడిగింది రుక్మిణి



"నెహ్రూ అన్నయ్యా వాళ్ళలాగా...."

"వాళ్ళలాగా ..."

భార్యా భర్తలం అయిపోతాం"

అయితే ...?"

"ఒకరి కౌగిలిలో ఒకరం ఒదిగిపోయి చందమామను చూస్తూ"

ఆ మాట అన్నాక బెనర్జికి, ఇప్పుడు మాత్రం "ఎందుకూడదు" అనిపించింది అనిపించి చెట్టుకిందికి దిగి "రుక్మిణీ, ఒకసారి చెట్టుదిగమ్మా!" అన్నాడు. రుక్మిణి దిగింది. బెనర్జి హఠాత్తుగా రుక్మిణిని కౌగలించుకుని ముద్దు పెట్టుకున్నాడు. రుక్మిణి బుగ్గల్లో గులాబులు పూశాయి. పెదిమలు తడిశాయి

"ఛీ వదలండి" అంది ఇంకొంచెం వరిగిపోతూ -

"వచ్చే ఏడాది వరకు ఇల్లాంటి అవకాశం రాదుకదా" అని బెనర్జి మరింత దగ్గరకు తీసుకున్నాడు.

జీడిమామిడి చెట్లమధ్య చందమామ ఉదయించాడు.

## 30

కాలేజీలు తెరిచారు బెనర్జి రైలెక్కాడు తుని స్టేషన్లో కళ్ళింత చేసుకుని వెతికాడు. అమ్మయ్య ఆఖరికి రుక్మిణి వచ్చింది ఎదురు వెళ్ళి రుక్మిణిని ఆ పల్లె సామానుని తన పెట్టెలో ఎక్కించాడు. కిటికీ పక్కగా ఎదురెదురుగా ఉన్న సీట్లలో కూర్చున్నారు. గాలి రివ్వున కొడుతోంది మెడచుట్టూ తిప్పి కప్పుకున్న పమిట కొంగు ఉండుండి ఎగిరి మొహంమీద పడుతోంది రుక్మిణికి ముచ్చటగా ఉంది. గాలికి చెదిరి జుట్టు బెనర్జి మొహంమీద పడటం రుక్మిణికి ముద్దుగా ఉంది. అసలు ఆ క్షణంలో అవతలవాళ్ళలో ఏం కనిపించినా ఇవతలవాళ్ళు మురిసే మూడ్లో ఉన్నారు. వీళ్ళైనా నెహ్రూలా కాళీ చేతులు వేళ్ళు గిలిచుకుంటున్నారు. బెనర్జి అమ్మకానికి వచ్చినవన్నీ రుక్మిణికి కొని పెడుతున్నాడు. ఇప్పుడివన్నీ కొని పెడ్తున్న బెనర్జి రేపు పెళ్ళయితే ఎన్ని చీరలు కొంటాడో. ఎన్ని నగలు చేయిస్తాడో అని ఆలోచిస్తూ కూర్చుంది రుక్మిణి.

"చక్కగా మంచి మంచి చీరలు కట్టుకుని బెనర్జి స్కూటరు వెనకాతల కూర్చుని, హాస్టలు కెదురుగా ఉన్న ఇంట్లో పంజాబి ఆవిడ మొగుడి భుజంమీద చెయ్యి వేసి నిటారుగా వేసి .. ఆవిడ మరీను... మోటారు సైకిల్ మీద మరీ మొగుణ్ణి కావలించుకు కూర్చుంటుంది...."

"బెనర్జీగారూ, మీరు స్కూటర్ కొనరా?" రుక్మిణి హఠాత్తుగా ముద్దుగా అడిగింది.

"ఎందుక్కొనను. నువ్వు దానిమీదెక్కి నాతో షికారు కొడతానని ప్రామిస్ చేస్తే తప్పకుండా కొంటాను... కొననా రాణీ!"

"నా పేరు రాణి కాదు."

"నీ పేరు రాణి అని ఎవరన్నారు?"

"నువ్వన్నావ్?" అంది రుక్మిణి. బెనర్జికి రెలే యూనివర్సిటీలో జేరటానికి వెళ్ళింటే తగిలిన బుంగమీసాలాయన వేసిన యక్ష ప్రశ్నలు గుర్తుకువచ్చాయి.

"నీ పేరు అది కాకపోతె నేనెందుకల్లా పిలుస్తాను?"

"నేను పెట్టుకోలేదు."

సంభాషణ ఆ ధోరణిలో కాస్సేపు నడిచాక రుక్మిణి కోపం తెచ్చుకుంది. బెనర్జి అప్పుడు రుక్మిణి బుంగ మీసాలాయన కథ, సుబ్బారెడ్డి, నెహ్రూ... లా స్టూడెంట్లు.... ఆయనతో వేగలేక, వాదించలేక ఊరుకోటం చెప్పాడు.

రుక్మిణి కథంతావినికూడా నవ్వలేదు.

"స్కూటర్ కొంటాను. వచ్చేనెలే కొంటాను. మీ నాన్నగారికి రాసి .... డబ్బు వచ్చాక కొంటాను"

మధ్యలో మా నాన్న ప్రసక్తెందుకు."





"మానాన్న ఇవ్వడు కనుక"

"మీనాన్నగా రివ్వకపోతే మానాన్న ఇస్తాడా?"

"ఇవ్వరా?"

"ఇవ్వరు"

"మరెల్లా?"

"ఏమో? ఆ మాత్రం చిన్న కోరిక తీర్చలేవా?"

బెనర్జి ఆలోచనలోపడ్డాడు రుక్మిణి కోర్కె తనెల్లాగైనా తీర్చాలి గాంధి అన్నయ్యకు వ్రాస్తే డబ్బు పంపుతాడు.

"బెనర్జిగారూ!"

"ఊఁ"

"ఈ యేడు మీరు స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్‌గా నిలబడకూడదూ" రుక్మిణి మరో కోరిక కోరింది. బెనర్జి అదిరిపడ్డాడు. తను యూనివర్సిటీకివచ్చింది మొదలు నెహ్రూ, సుబ్బారెడ్డిలు ప్రతిదానికి "ఇల్లా అయితే నీకు యూనియన్ ప్రెసిడెంట్ అయ్యే అవకాశంలేదు... అల్లా అయితే నువ్వు ప్రెసిడెంట్ వసే అవలేవు"

అంటూ బెదరగొట్టారు. పైగా ఆ రోజున ప్రెసిడెన్షియల్ డిబేట్‌లో ఎవరు బాగా మాట్లాడితే వాళ్ళకే ఎమూలుగా ఓట్లు పడ్తాయి.

"నేను ఆడపిల్లల ఓట్లన్నీ మీకు వేయిస్తాను" అని రుక్మిణి భరోసా ఇచ్చింది.

"ఈ యేడు ఫైనలియరు కదా? రాజకీయాలకి దూరంగా ఉందామనుకుంటున్నాను."

"ప్రెసిడెంట్‌కి పెద్ద పనుండదుకదా? సెక్రటరీ అయితే పన్చెయ్యాలి. ప్రెసిడెంట్ అయితే హాయిగా కుర్చీలో కూర్చోటమే... మీరు నిలబడరా? ప్లీజ్! నిలబడరా" అంటూ రుక్మిణి బతిమాలింది. సరేనన్నాడు.

ఇల్లా రుక్మిణి కోరినవన్నీ చేస్తూపోతుంటే తను భార్య చేతిలో కీలుబొమ్మ అయిపోతాడని బెనర్జి భయపడ్డాడు.

"ఇవాల్టి నీ కోరికల కోటా పూర్తి అయింది" అన్నాడు బెనర్జి.

"రేపు మళ్ళీ కోటా ఉంటుందిగా" అంది రుక్మిణి ఉత్సాహంగా. రైలు వాల్తేరు స్టేషన్‌కి చేరింది.

## 31

బెనర్జి యూనియన్ ప్రెసిడెంట్‌గా నిలబడి పోటీ లేకుండా నెగ్గాడు. మెస్సుద్వారా "అతను వాగ్బాదుడు కాదు. కార్యశూరుడు" అనే పేరు సంపాదించుకున్నారు. అందుచేత అతని మీద ఎవరు పోటీ చెయ్యలేదు. బెనర్జి నెగ్గాడని విశ్వనాధం, రుక్మిణి సంతోషించారు.

ఇనాగరల్ ఫంక్షన్‌కి బెనర్జి నానా ఆర్భాటం చేశాడు. ఉపన్యాసాలు, పాటలు, ఏకపాత్రాభినయాలు. ఒకటేమిటి. అన్నీను అధికారుల్లో ఒకరి దగ్గర్నుంచి బెనర్జికి కబురు వచ్చింది అధికార్ల తాలూకు ఎవరో ఆ రోజు ప్రోగ్రామ్ ఇవ్వాలని ఉత్సాహపడుతున్నారని బెనర్జికి తెలుసు ఆ ఎవరోకి శక్తి లేదని ఏం చెయ్యాలో తోచలేదు. విశ్వనాధం అప్పుడు "నీ సొమ్మేం పోయింది. నువ్వు ఆ ప్రోగ్రామ్ పెట్టు ఆ పైది నేను చూసుకుంటాను" అన్నాడు.

అంతవరకు సవ్యంగా సాగి, ఇనాగరల్ ఫంక్షన్, సదరు కార్యక్రమం దగ్గరకు వచ్చింది. "ఎవరో" వచ్చి మైకుముందు నిలబడ్డారు. ఒక అయిదు నిముషాలసేపు విద్యార్థి ప్రజ ఓపిక పట్టారు వీళ్ళ ఓపికను ప్రోత్సాహంగా తీసుకుని మైకు ముందర వ్యక్తి ఉత్సాహం పుంజుకోగా. భరించలేని విశ్వనాథం ఓపెన్ ఎయిర్ ఆడిటోరియమ్ దద్దరిల్లేలాగా "బోర్" అని అరిచాడు. ఎవరు వత్తాసు రాలేదు. అందుకని మరో రెండుసార్లు బోర్ అని అరిచాడు. దాంతో విద్యార్థి ప్రజ సహనం కట్టలు తెంచుకుని "బోర్. బోర్" అంటూ అరవటం మొదలు పెట్టింది. అయితే అధికారులు విశ్వనాధం మూడుసారు బోర్" అని అరిచే వ్యవధిలో అతనెవరో వేగులవాళ్ళని పంపి ఆచూకీ తెల్సుకున్నారు.

మైకు ముందర వ్యక్తి మైకును వదలేదు విద్యార్థులునయా పైసలు అర్ధణాలు విసరటం మొదలు పట్టారు ఇది విద్యార్థులు, ఎవరికోగాని చెయ్యని సన్మానం. కనకాభిషేకం అనుకున్నాడు. కాని ముష్టివాడి బోర్ భరించలేక అర్ధణానో అణానో ఇచ్చి పంపేయటం అనుకున్నారు సరే! సరిగ్గా అదే సమయంలో డబ్బులేనందుకు చింతిస్తున్న ఓ చిటితండ్రి ఓ చిన్నరాయి విసిరాడు. ఆ రాయి స్టేజీమీదకి అప్పుడే వచ్చిన బెనర్జి నుదురుకి తగిలింది. "ఈరోజు కార్యక్రమం ఇంతటితో ముగిసింది" అని బెనర్జి ప్రకటించాడు రక్తం తుడుచుకుంటూ.

రుక్మిణి సానుభూతి తెల్పింది. అది బెనర్జికి ఉపశమనం కలిగించింది. "నావల్లే ఇల్లా అయింది" అని బాధపడ్డాడు విశ్వనాధం. దెబ్బ అంత పెద్దది కాకపోటంతో బెనర్జి విశ్వనాధం మెస్సులో భోంచేసి రూమ్‌కి పోయారు. బెనర్జి దెబ్బకొంచెం సపొడరద్దాడు. అయితే పొద్దున్నే లేచి తయారయి క్లాసులకి వెళ్ళాక ఆ దెబ్బపోటు పెట్టటం మొదలుపెట్టింది బెనర్జి డిస్పెన్సరీకి బయలుదేరాడు. బెనర్జి డిస్పెన్సరీకి వెళ్ళేసరికి విశ్వనాధంక అధికారుల నుంచి పిలుపు వచ్చింది.



బెనర్జి డిస్పెన్సరీలో తన వంతుకోసం నిరీక్షించాడు ఓ అరగంట పోయాక పిలుపు వచ్చింది. లోపల పులి లాగా డాక్టరున్నాడు. ఆయన ఎదురుగా స్టూలుంది. బెనర్జి అది ఈడ్చుకుని కూర్చున్నాడు.

"ఆ స్టూలు నువ్వెందుకు ఈడ్చావ్? అక్కడుంటే నాకు వీలుగా ఉంటుందని కదా వేశాను. నువ్విటు ఈడ్చి. మరొకడు అటు కేసి ఈడిస్తే ప్రతి పేషెంటు ఈడ్చిన ప్రకారం నా కుర్చీ మార్చుకోనా? నేను వేసిన స్థలంలో స్టూలుంటే. పేషెంటు




వచ్చి సరిగ్గా దాని మీద కూర్చోవాలంటే కాస్త శ్రమపడాలి. నిజమే. కాని రోజుకి నేను ఏ రెండు వందలసార్లో శ్రమపడేకన్నా ప్రతీ పేషెంటు ఒక్కసారి కాస్త శ్రమ పడితే పోలా?" అన్నాడు డాక్టరు

"అవును" అని ఒప్పుకున్నాడు బెనర్జి బెదిరిపోయి.

"ఇంతకు ఏమిటి నీ కంప్లైంటు?"

"నిన్న ఎవరో విసిరిన రాయికి నాకు నుదురుమీద దెబ్బ తగిలింది ఇవాళ బాగా సలుపుగా ఉంది. ఏమన్నా ఇంజెక్షన్ ఇస్తారేమోనని."

"డాక్టర్‌వి నువ్వా? నేనా?"


"మీరే."

"మరి నువ్వు ఇంజెక్షన్ ఇవ్వమని సూచించటంలో అర్థం. డాక్టర్ కంటే నీకు ఎక్కువ తెల్సుననా? అయితే నా దగ్గరికి రావటం ఎందుకు? కాంపౌండర్ దగ్గరికే తిన్నగా వెళ్ళి కావల్సింది తీసుకోవచ్చుగా?"

"సారీ సర్."

"ఫరవాలేదు. పేషెంట్లు వాళ్ళ బాధ డాక్టర్‌కి చెప్పి ఊరుకోవాలి డాక్టర్ చెప్పిన మందు తీసుకోవాలి. అంతే కాని నాకిదివ్వు డాక్టర్. అది వ్వు డాక్టర్ అని వనారు. అందులో చాలామంది విలేజెస్ నుంచి వస్తారు. వాళ్ళకి అయినానికి కానానికి ఇంజెక్షన్స్, కంపౌండర్ డాక్టర్లు అని ఉంటారు. వాళ్ళదగర పుచ్చుకునే అల వాటుంటుంది. రోజూ కంటే ఒకటి రెండు సార్లెక్కువ ఉచ్చ పోసుకొన్నా ఇంజెక్షనే తక్కువ పోసుకున్నా ఇంజెక్షనే' డాక్టరీ ఉపన్యాసం ఆపి మందు వేసి ఆపైన ఇంజెక్షన్ చేసి పంపించాడు.

సరిగ్గా అదే సమయంలో విశ్వనాథం అధికార గదిలో ఉన్నాడు. అధికార్లకి విశ్వనాథాన్ని పిలవటం ఇషంలేదు తన్ని అధికార్లు పిలవటం విశ్వనాధానికి నచ్చలేదు. మొహటో విశ్వనాథం. అధికార మొహం చూసి వీళ్ళెప్పుడూ ఇలా ఆముదం తాగినట్టే ఉంటారు కాబోసు అనుకున్నాడు. కాని వాళ్ళ మధ్యలో బయటకివెళ్ళి లోపలికి వచే టప్పుడు నవ్వు ముఖంతో వచ్చి తన్ని చూసి ఆముదం తాగినట్టు మొహం పెట్టు



'నా గ రా జు'

ఫొటో : ఉమామహేశ్వరరావు, నందిగామ

న్నారని గ్రహించాడు. ప్రిన్సిపాల్ విశ్వనాథంకేసి చూడ్డం ఇష్టంలేక బయటికి చూడటం మొదలుపెట్టాడు. బయట వరండాలో ఆయన్ని ప్రతిఘటించే ప్రొఫెసరున్నాడు. అదృష్టం అంతటా వుండలేదని అంతకంటే విశ్వనాథం మొహమే నయమని లోపలికి చూసి "మీ క్లాసువాళ్ళు కొత్త లెక్చరర్‌ని ఏడిపించటంలో పేరు సంపాదించినా ఏమన్నా అన్నానా?"

"అనలేదు సార్."

"మీరు లావాళ్ళు చిన వాలేరులో దెబ్బలాడుకుని ఆపైన పోలీసు సబిన్‌స్పెక్టర్‌ని మురికి గుంటలోకి తోసి దాని మూలంగా లాకప్పులోకి వెళ్తే విడిపించానా లేదా?"

'విడిపించారు సార్! కాని మేము ఇన్‌స్పెక్టర్ని మురికి గుంటలోకి తొయ్యలేదు సార్.

"ఏదైనా.. నేను మిమ్మల్ని మాపైనా అన్నానా,"

'లేదు సార్"

"అదే ఏడు మీరు పెళ్ళి వారితో ఘర్షణ పడ్డప్పుడు నేనొచ్చి రాజీకుదర్చానా లేదా?"

"కుదర్చారు సార్!

"గత సంవత్సరం మీరు ఒక ప్రొఫెసర్‌ని క్లాసు లోంచి బయటికి పంపించి చేస్తే క్షమించి ఆ సబ్జెక్ట్‌కి మరో మేష్టర్ని వేశానా లేదా?"

"వేశారు సార్."

"అంటే ఇంతకు ముందెన్నో సార్లు మీద ఎన్నో కంప్లైంట్స్ ఉన్నా నేను యాక్షన్ తీసుకోలేదు. నిజమేనా?"

"కంప్లైంట్స్ ఉన్నాయి. నా వైపున న్యాయం వుంది. అందుకని న్యాయమూర్తులైన మీరు నామీద చర్య తీసుకోలేదు.

"నేను న్యాయంగా పోతానని ఒప్పుకున్నావ్ కదా? సరే నిన్న నువ్వు మీటింగ్ చెడగొట్టాలన్న ఉద్దేశంతో అల్లరి చేశావా లేదా?"

"మీటింగ్ చెడగొట్టాలని నాకు ఏకోశానా లేదు. బెనర్జి నాకు ప్రాణస్నేహితుడు. అయితే నిన్న ఆ ప్రోగ్రామ్ బోర్ కొట్టగానే బోర్ కొట్టిందన్నాను. అంతే."

"ప్రోగ్రాం ఎరేంజ్ చేసిన వాళ్ళకి ఏ ప్రోగ్రాం పెట్టాలో ఎంతసేపు పెట్టాలో తెలియదా? బోరైతే ఎందుకు పెడారు?"

"బోర్ కొట్టే వ్యక్తి అధికార్లకి అయినా వ్యక్తి అయితే పెడారు" ప్రిన్సిపాల్ కాస్సేపు మాటాడలేదు.

"పోని నువ్వన్నదే నిజం అనుకుందాం అంతమంది విద్యార్థులలో సునువ్వే ఎందుకు అరవాలి."

'అందరికీ లీడ్ చేసే ధైర్యం ఉండదు'

"ఎందుకుండదో తెల్సా! పనిష్‌మెంటు భయం వల్ల."

"నాకా భయం లేదు"

"ఐ హేవ్ సస్పెండెడ్ యూ ఫర్ ఏ వీక్. గెటౌట్" అని అరిచాడు ప్రిన్సిపాల్.




"భయం లేదుట అదీ చూదాం" అనుకున్నాడు.

విశ్వనాథం నెమ్మదిగా కాళ్ళీడ్చుకుంటూ హాస్టలుకు వెళ్లాడు. మనస్సు బాగాలేదు క్లాసులకి వెళ్ళే గీత ఎల్లాగో కాసు. మధ్యాహ్నం లంచ్ సమయంలో బెనర్జి కనిపించాడు.

"ఎలాగుంది నీ దెబ్బ"

"నొప్పి తగ్గింది. మన డాక్టర్ కి. కొంచెం లోకం మర్యాద చెయ్యాలన్న కోరికుంది. తప్పించి, శక్తివంతుడే" అన్నాడు బెనర్జి

బెనర్జి ఎవతల వాళ్ళలో మంచిని మెచ్చుకోడం చూసి బెనర్జి చాలా ఎగాడు అనుకున్నాడు విశ్వనాథం.

"నిన్ను అథారిటీస్ పిలార్రు కదా ఏమైంది?" అని అడిగాడు బెనర్జి.

"నిన్న బోర్ కొట్టిన ప్రోగ్రామ్ బోర్ కొట్టిందని అరిచానని నన్ను ఓ వారం రోజులు సస్పెండ్ చేశారు హాయిగా రూమ్‌లో కూర్చుని పాఠాలు చదువుకుంటాను" అన్నాడు విశ్వనాథం.

బెనర్జి ఆలోచించాడు. యూనియన్ కమిటీలో డిస్కస్ చేసి స్ట్రైక్ చేయించాలి. కాని ఆ మాట విశ్వనాథంతో అని ఆ పైన తను స్ట్రైక్ చేయించలేకపోతే అనవసరంగా ఆశ కల్పించిన వాడవుతాడు. అందుకని నోరు విప్పలేదు. విశ్వనాథం భుజం తట్టి క్లాసులకి వెళ్ళిపోయాడు. ఆ సాయంత్రం ఎగ్జిక్యూటివ్ కమిటీలో ఈ విషయాన్ని కదిపాడు. వాళ్ళకి స్ట్రైక్ చెయ్యాలని సరదాగా ఉంది. అందుకని వెంటనే ఒప్పుకున్నారు. అధికారులకి సమ్మె నోటీస్ అందింది.

అధికారులు ఊరుకున్నారు. పూర్వం అన్ని సార్లు క్షమించాం అంటే కారణం. పోయింది ఊళ్ళో వాళ్ళ పరువు కనుక. ఇప్పుడు పోయేది కేవలం స్వంత పరువు. అందుకని కోపంగా ఉన్నారు. మర్నాడు లేడీస్ హాస్టల్ నుంచి బస్సులన్నీ ఖాళీగా వచ్చాయి. ఆడపిల్ల లేని యూనివర్సిటీ వెలాతెలాపోయింది. అందుకు అబ్బాయిలు క్లాసులకి రాలేదు. హడావిడిగా క్లాసుకి బయలేరుతున్నా జూనార్కా-రాటారిలాంటి వాళ్ళని మిగిలిన వాళు తంతామని బెదిరించారు. మర్నాడు నిరాహారదీక్షలు మొదలయ్యాయి.

ఏడు రోజులు హడావిడిగా గడిచిపోయాయి. ఎనిమిదో రోజు విశ్వనాథం క్లాసులకి రావచ్చునని అధికార్లు ప్రకటించారు. విద్యార్థులు "విజయం మనదే" అన్న నినాదాలతో సమ్మె విరమించి క్లాసులకి వెళ్లారు. "మేము విశ్వనాథాన్ని సస్పెండ్ చేసింది ఏడు రోజులే. అందుకనే ఎనిమిదో రోజు నుంచి అతను క్లాసులకి రావచ్చునని ప్రకటించాం" – అందుకని విజయం మాదే" అన్నారు అధికారులు.

సమస్య ఉభయ పక్షాల గౌరవాలకి భంగం వాటిల్లకుండా తేలిపోయింది.

## 32

కృష్ణారావుకి భోజనం మధ్యలో చాలా దాహం వేసింది. బల్లమీద చూసే తనకి సర్వర్ మంచినీళ్ళ గాసు పెటలేదు. సర్వర్‌ని పిలిచి చెప్పాడు. చాలాసేపు సర్వర్ పట్టించుకోలేదు. అయిదు నిమిషాలు పోయాక బల్లమీద గ్లాసు పెట్టి పోయాడు. అందులో మంచినీళ్ళు పొయ్యాలి. కృష్ణారావు దాహంతో రెచ్చిపోయి బల్లమీద ఆ గాసు కొట్టి చప్పుడు చేస్తూనే ఉన్నాడు. సర్వర్ మంచినీళు తేలేదు.

"ఇందాకట్నుంచి చూస్తున్నాను. మంచినీళు ఇవ్వదలుచుకోలేదా?" కృష్ణారావు మండిపడుతూ అడిగాడు.

"నాకు మాత్రం పది చేతులున్నాయా? ఆగాలండి"

"ఎవడు?"

"ఏమో?"

"కళ్ళు నెత్తికెక్కాయా?"

"మాటలు జాగ్రత్తగా రానీ"

"రాస్కెల్!"

"నేనూ మాటలొగ్గగలను"

"ఎంత పొగరురా"

"నీకేగాని నాకుండకూడదేటి?"

కృష్ణారావు సర్వర్ చెంప ఛెళ్ళుమనిపించాడు. సర్వర్ చెయ్యెత్తాడు. మెస్సులో సర్వర్‌లు అతన్ని పట్టుకుని ఆపారు. కృష్ణారావుని క్షమాపణ చెప్పమన్నారు కృష్ణారావు చెప్పనన్నాడు. మెస్సు పనివాళ్ళంతా వడ్డనలు మానేశారు.



సాయంత్రం అయ్యేసరికి అన్ని మెస్సుల్లోను వంటలాగిపోయాయి. విద్యార్థుల్లో జమిందారీ వ్యవస్థకి చెందిన వాళ్ళంతా సర్వర్ల కింత పొగరు పనికిరాదన్నారు. పట్టణాలలో పెరిగి కమ్యూనిస్టు భావాలు ఒంటబట్టించుకున్న వారంతా కృష్ణారావుదే తప్పన్నారు. అధికార్లు ఆందోళన చెందారు. కృష్ణారావును క్షమాపణ చెప్పమన్నారు. చెప్పనన్నాడు. సర్వర్‌ని శాంతపరచటం కోసం కృష్ణారావుకి పది రూపాయలు ఫైన్ వేశారు. పని వారంతా శాంతపడి పనులలో కి దిగారు. కృష్ణారావు అది తను కట్టడం విద్యార్థులకే అవమానం అని అందుకని వాళ్ళు సమ్మె చెయ్యాలని అన్నాడు.

"నీ సమస్యలు నీ వర్గం సమన్వయం చెయ్యకూడదు" అన్నాడు బెనర్జి.

"అవునవును. విశ్వనాథం, కృష్ణారావు ఒకటి కారు. ఇదే విశ్వనాథం అయ్యుంటే నువ్వు నాయకత్వం వహించి మరీ సమ్మె నడిపించేవాడివి" అన్నాడు కృష్ణారావు.

"ఇదే విశ్వనాథం అయ్యుంటే సర్వర్‌ని కొట్టుండేవాడుకాదు" అన్నాడు బెనర్జి.

కృష్ణారావు స్టూడెంట్ యూనియన్‌కి చేసిన విజ్ఞప్తులు పనిచెయ్యలేదు. ఫైను కట్టుకున్నాడు.

* * *

హాస్టలంతా గొడవ గొడవగా వుంది. ఎవరో సర్వర్ ఇంజినీరింగ్ హాస్టల్‌లో దొంగతనం చేసి దొరికిపోయాడని చెప్పుకున్నారు. అతన్ని చితకతన్ని, అన్నం నీళు లేకుండా ఒక గదిలో పారేశారని, ప్రాణాపాయంగా ఉందని అధికారులకి తెలిసింది. పరిగెత్తుకుంటూ వెళ్ళి ఆ సర్వర్‌ని బయటికి తీయించి హాస్పిటల్లో చేర్పించారు.

"ఇదే పని కృష్ణారావు చేసినప్పుడు క్షమించి ఊరుకున్న విద్యార్థులు సర్వర్ చేశాడనగానే అతని ప్రాణం తీసినంత పని చేశారు మనది పూర్తిగా ఫ్యూడల్ మనస్సు" అన్నాడా రాత్రి విశ్వనాథం.

"తమాషా ఏమిటో తెలుసా: అతన్ని తన్నించిన వాళ్ళలో కృష్ణారావున్నాడు.

(153 వ పేజీ చూడండి)

# బంగారు రోజులు

(148వ పేజీ తరువాయి)

తనను తన్ను అసహ్యించుకోలేక తన లోటుపాటే కలిగి వున్న, మరో మనిషిని అసహ్యించుకోడం మానవత్వం" అన్నాడు వేదాంతిలాగా బెనర్జి

"అతను మొత్తుకుంటూనే వున్నాడు. ఇదే మొదటిసారి కాని పిల్లా, ఇంకా ఏమేమి తిశావ్?" అంటూ చావబాదారు. "పొలాల్లో పనిచేసే వాళ్ళను కొట్టే చేతులు ఊరుకోవు ఇలాంటి సంఘటనలు చూడటం నాకు బాగా అలవాటే" అన్నాడు బెనర్జి.

ఆ రాత్రి అధికారులు, విద్యార్థులు కూడా ఆందోళనపడ్డారు. ఆ సర్వెంట్ చచ్చిపోతే లేబర్ లీడర్స్‌తో చాలా పేచీలున్నాయి. వాళ్ళు మొయ్య పరివారిచేత సమ్మెలు చేయిస్తారు. అదృష్టం కొద్దీ మర్నాటికి ఆ సర్వెంట్ తేరుకున్నాడు. అతను పని మాను కున్నాడు. గొడవ చెయ్యకుండా పని మాను కున్నందుకుగాను. అధికారులు అతనికి లోపాయికారిగా కొంత డబ్బు ముట్ట చెప్పారు.

"విద్యార్థులు దౌర్జన్యాలు చెయ్యటం మానేదెప్పుడో!" అని అధికారులు తలలు పట్టుకున్నారు.

## 33




ఇంజినీరింగ్ వాళ్ళకోసమని. కరకు చెటుసిధికి. ఆసీళ్ళమెట్ట మీదుగా పోయే వెషనల్ హైవేకి మధ్యగా కట్టిన హాస్టల్స్ తయారయ్యాయి. చుట్టూ కొండలు, తాటి చెట్లు చాలా అందమైన పరిసరాలు ఆడు కోడానికి బోల్డుడు స్థలం. చక్కగా ఒంటి గదులు. ఇటాలియన్ దొర డిజైన్ చేశాడని చెప్పుకున్నారు అందులోకి మారిన వారం రోజుల్లో కళ్లా కొన్ని ఇబ్బందులు పొడ చూపాయి. గది తలుపులు వేసుకుంటే కిటికీ తెరుచుకున్నా గాలిరాదు. వెంటిలేటర్లు లేవు. ఆ గుండటి హాస్టలుమధ్య ఏయిద్దరు చేరి గొడవచేసినా, అందరికీ చదువుకోడం కష్టం అవుతుంది. విద్యార్థులందరినీ ఒక నిర్ణీతకాలానికి వారి వారి గదుల్లోకి చదువు కోడానికి తోలేసే కాలేజి లాంటి వైతేచరవా లేమగాని. సర్వస్వతంత్రులైన విద్యార్థుల హాస్టల్స్‌గా అవి ఇబ్బందిగా ఉన్నాయి అన్నిటికన్నా పెద్ద ఇబ్బంది ఆ నార్త్ కాంపస్‌నుంచి క్లాసులకోసం మెయిన్ కాంపస్‌కి నడవటం భోజనానికి దానికి మళ్ళీ నార్త్ కాంపస్‌కి నడవటం.

బెనర్జికి తిరుగుడు మరింత ఎక్కువైంది స్టూడెంట్ యూనియన్ ప్రెసిడెంట్‌గా చూసుకోవాల్సిన విషయాలు చాలా ఉంటు న్నాయి. ఈ లోగా రుక్మిణి స్కూటర్ కొనమని మరోసారి అడిగింది. అందుకని బెనర్జి గాంధీకి ప్రాసి డబ్బు తెప్పించాడు. అక్కడ్నుంచి ఎవరైన స్కూటర్లు అమ్ము తారేమో అని గమనించటం మొదలు పెట్టాడు డాబా గార్డెన్స్‌లో ఎవరో అమ్ము తారంటే అక్కడికు వెళ్ళాడు. వెస్పా స్కూటర్ నిగనిగలాడుతూ ఆహ్వానిం చింది. యజమాని బయటకు వచ్చాడు.

"ఈ స్కూటర్ నాకు చాలా అచ్చొచ్చిన స్కూటర్. మా యింట్లో వాళ్లు కారు కొన మంటున్నారు. అందుకని అమ్మాల్సి వచ్చింది. లేకపోతే అమ్మక పోదును. ఎవ రైనా చూడటానికి వస్తే ఏమిటో మనస్సుకి




"దీపాల్ని వెలిగించు తల్లీ!– తిమిరాన్ని తొలగించు మళ్ళీ!?"

చిత్రం : వెల్లటూరి పూర్ణానందశర్మ, వెల్లటూరు

బాగా ఉంటుంది" అన్నాడు "నువ్వు వినలేదు. నా బంగారు స్కూటరుని. ఎత్తుకు పోవాలని చూస్తున్నావ్" అన్న ధోరణిలో.

"ఎంతకిస్తారు?" అని అడిగాడు బెనర్జి.

"దీనికి ఎంతిచ్చినా సరిపోదు. లీటరుకు పాతిక మైళ్ళిస్తుంది. నడవడం కంటె దీని మీద వెళ్ళటం చవక. చూడండి, నడిస్తే జోడాల ఖర్చు. సిగరెట్ల ఖర్చు" అని చమత్కరించి నవ్వేశాడు.

"ఇంతకూ...."

"నేను మూడు వేలకి కొన్నాను. కనీసం మూడు వేలైనా వస్తేగాని అమ్మను. కాని ఏడాదే అయింది. ఒక ఏడాదిపాటు పనిచేసిన స్కూటర్ మరో పదేళ్ళు ఏ ఢోకా లేకుండా పనిచేస్తుంది"

"అయినా మూడు వేలు ..

"మూడు మూడు వేలు. బంగారం లాంటి స్కూటర్ ఛాన్సుపోతే మళ్ళీ రాదు. ఈ మధ్యేడు స్కూటర్ కొంటానని వచ్చి బేరమాడాడండి. నాకీ బేరమాడే వాళ్ళంటే పరమ చిరాకు. స్కూటర్లేమన్నా వంకాయలా ముల్లంగా? చెప్పండి"

"మరే."

"చిన్న రైడ్‌కి వెళ్దామా?" అంటూ బెనర్జినెక్కించుకుని ఎల్లమ్మ తోటలోకి దారితీశాడు.

"మీకు డ్రైవింగ్ వచ్చా? ఓహో రాదా! నేను నేర్పుతాలెండి" అంటూ కాస్సేపు నేర్పి "చూశారా కంప్రెషన్ ఎంత బాగుందో!" అంటూ తన వాహనాన్ని మెచ్చుకున్నాడు.

స్కూటర్ డ్రైవింగ్ కూడా నేర్పిన ఆయన స్కూటర్ తను కొనకపోతే పాపం ఏదేమో అని భయపడ్డాడు బెనర్జి "ఒకటి రెండ్రోజుల్లో చెప్తానండి" అన్నాడు అతనికి ధైర్యం చెప్తూ.

"మీ ఇష్టం. వెస్పాలెన్నో బజార్లోలేవు. ఊరునిండా లాంబ్రెట్టాలె. ఆ పలీటరకి ఇరవై మైళ్ళే ఇస్తాయి. ఫుల్ తక్కువ. ఇల్లాంటి మంచి స్కూటర్ మీకు కావాలన్నా మరొకటి దొరకదు. నేనేదో అవసరం బట్టి అమ్ముతున్నాను మీరంతట మీరు కావాలి అని తిరిగితే మరో అయిదు వందలు పెట్టినా మీ కెవరు ఇల్లాంటి బండి అమ్మరు."

"నిజమేననుకోండి మా ఫ్రెండ్స్‌ని కూడా అడిగి...."

"నిరభ్యంతరంగా అడగండి కాని ఇల్లాంటి విషయాలో అయ్యేవరకు అమావాస్య ఆగదు ఎవరు ముందర డబ్బు ఇస్తే వాళ్ళకే స్కూటర్ అమ్మేస్తాను. ఆపైన నన్ను అనుకుని లాభం ఉండదు" అన్నాడు.

బెనర్జి ఆ యుపద్దు మర్నాడు యూనివర్సిటీకి స్కూటర్ తెస్తే డబ్బుతో సిద్ధంగా ఉంటానన్నాడు.

మర్నాడు బెనర్జి వెస్పా స్కూటర్ కొన్నాడు నాలుగు రోజులు శ్రమపడి స్కూటర్ డ్రైవ్ చెయ్యటం నేర్చుకున్నాడు ఆపైన ఆర్టీవో వారి కార్యాలయంకి వెళ్ళి పర్మనెంటు లైసెన్స్ తెచ్చుకున్నాడు. ఆ అప్పు కూడా తీరగాక ఓ రోజు రాత్రి రుక్మిణిని సినిమాకి తీసుకువెళ్ళాడు.

తిరిగి వస్తుంటే రుక్మిణి పక్కకి తిరిగి కూర్చుని. వయ్యారంగా ఒక చెయ్యి అతగాడి నడుం చుట్టూవేసి. అతని మీద మెత్తగా వాలి కూర్చుంది. అప్పుడా పిల్ల నోటంటి "భల్ మోహనరంగ" అన్న పాట కూనిరాగంగా వచ్చింది. అయితే బెనర్జికి స్కూటర్ కొత్త పైగా వంటికి తగులుతున్న మెత్తని వళ్ళు అతనికి గిలిగింతలు పెట్టింది. "కొంచెం దూరంగా కూర్చో రుక్మిణీ"



అని బతిమాలాడు. ఆ పిల్ల మరింత గట్టిగా వాటేసుకుంది చీకట్లో "ఎవరు చూడ వచ్చారులే" అన్న ధైర్యంతో,

రుక్మిణి కవ్వింపుకతో బెనర్జి తూకం తప్పింది. అసలే కొత్త పైగా రాత్రి డ్రైవింగ్. తూకం తప్పిన స్కూటర్ని ఏ విధంగా అదుపులోకి తెచ్చుకోవాలో బెనర్జికి తెలియలేదు. అందుకని దాన్ని దాని మానానికి వదిలివేశాడు. అదికాస్తా పక్కకి పడింది. రుక్మిణి వెలకితలా పడింది, అందుకని దెబ్బలేవీ తగలేదు. బెనర్జి గంటకి అయిదు మైళ్ళ వేగంతో పోతూ వుండటం చేత రక్షించింది, కాని స్కూటర్ ఒరిగిన వైపు బెనర్జి కాలొకటి ఉండిపోయింది. అది మెలితపడింది. ఆ క్షణంలో నొప్పి తెలియలేదు. అందుకని రుక్మిణిని హాస్టల్లో దింపి తన హాస్టల్‌కి వెళ్ళిపోయాడు.


మర్నాడు బెనర్జి కాలు మోపు చేసింది. నడవలేకపోయాడు. రూములోనే వుండి పోయాడు. ఇంట్లో అయితే వాళ్ళ అమ్మ చింతపండు. బెల్లం, సున్నం ఉడికించి పట్టు వేసేది. కాని హాస్టల్లో అవన్నీ ఎల్లా వస్తాయి? విశ్వనాథం అయొడెక్స్ కొనికి రాసి క్లాసుకి వెళ్ళాడు. పదింటికి బస్సులో యూనివర్సిటీకి వచ్చిన రుక్మిణికి విశ్వనాథం బెనర్జి సంగతి సమాచారం చెప్పాడు.

రుక్మిణి క్లాసు మానేసి నార్ కాంపస్‌కి వెళ్ళింది. హాస్టల్ అంతా నిర్మానుష్యంగా వుంది. బెనర్జి రూమ్‌లో పడుకుని ఉన్నాడు. వచ్చేపోయే వాళ్ళకి తలుపు తీసే ఓపికలేక తలుపు తీసే పడుకున్నాడు. రుక్మిణికి ఎదురుగా అయొడెక్స్ సీసా కనిపించింది. అది చేతిలోకి తీసుకుని మెల్లిగా అతని కాలికి రాయడం మొదలుపెట్టింది. బెనర్జికి ఎవరో ఉపచారం చేస్తున్నట్టు తెలిసింది. ఎవరో తెలియక పోయింది. అందుకని మూలుగు దానంతట అదే వచ్చేసింది. "అమ్మా... అమ్మా ..." అంటూ.

"ఏమండి ఎలా ఉందండి"

"ఎవరు నువ్వా? రుక్మిణి ఎలా వచ్చావ్? క్లాసు లేవా? నా కోసం మానుకుని వచ్చావా?" అన్నాడు ఆనందంతో బెనర్జి.

"పాపిష్టిదాన్ని. మీ చేత స్కూటర్



కొని పెంచాను. పద్దెటున్నాడికి జరిగి పడేశాను. ఆ దెబ్బలు నాకు తగిలినా బావుండును. నా పాపానికి నిష్కృతి లేదు" అంటూ అతని గుండెమీద తల పెట్టుకుని బావురుమని ఏడిచింది.

"స్కూటర్ అమ్మేయండి.... అమ్మరా? నా కోసం అమ్మరా?" అంటూ అమ్మేస్తానని అతనిచేత అనిపించింది.

కాలు స్వాధీనమయ్యాక బెనర్జి రుక్మిణి కిచ్చిన మాట గురుంచుకుని స్కూటర్ అమ్మటానికి ప్రయత్నాలు మొదలుపెట్టాడు. పది మందికి చెప్పాడు. ఒక ఆదివారం స్కూటర్ చూడ్డానికి కాకి లాగు. దానిమీద హాండ్‌లూమ్ చొక్కా వేసుకున్న వాడు ఒకతను వచ్చాడు. చూడానికి మెకానికల్ ఇంజనీర్‌లాగానో. లేక పెద్ద మెకానిక్ లాగానో కనిపించాడు.

"ఇదేనా మీరమ్మే స్కూటర్ అంటూ పరీక్ష మొదలుపెట్టాడు. "ఏమిటి పెయింట్ మరీ ఇంత ఎక్కువగా వుంది ముసలానికి పౌడర్ వేసినట్టు స్కూటర్స్ ఈ సముద్ర తీరాల్లో తుప్పు పట్టిపోతాయి. మీ దానికి తుప్పుందా?" అని అడిగాడు "లేదు" అన్నాడు బెనర్జి

"అందరు అల్లాగే అంటారు తుప్పుంటే రబ్బర్ మాట్స్ కింద ఉంటుంది" అంటూ రబ్బరు చాపలు ఎత్తి చూపాడు. రెండుచోట తుప్పుంది బండి పడుకోబెట్టాడు స్కూటర్ అడుగు భాగంలోను తుప్పు ఉంది. "చూశావా? అబద్ధం చెప్పావ్" అన్నట్టు బెనర్జికేసి చూశాడు. బెనర్జి కంగారుపడ్డాడు అతనికి నిజానికి అంత తుప్పున్నట్టు తెలియదు.

"నాకు తెలియదు.... ...నేను కొని నెలే అయింది"

"ఎవడో వెధవ మీకిది అంటగట్టాడు. స్మోక్‌లో కార్బన్ వస్తోందా?" అని ఆడిగాడు ఈసారి ఎందుకైనా మంచిదని బెనర్జి జవాబు చెప్పలేదు. వచ్చినవాడు స్కూటర్ స్టార్ట్ చేసి సైలెన్సర్‌నుంచివస్తున్న స్మోక్‌కి ఎదురుగా తెల్లటి గుడ్డ ఉంచాడు దానిమీద నల్లటి మచ్చలేర్పడ్డాయి. "ఇన్‌కంప్లీట్ కంబషన్" అన్నాడు బెనర్జి కేం చెప్పాలో తెలియలేదు.


ఆపైన ఇగ్నిషన్ ఆపి స్పార్క్‌ప్లగ్‌ఊడ దీసి సిలెండర్ కన్నంకడ్డంగాచెయ్యిపెట్టి. కిక్ స్టార్టర్‌నికిక్ చేశాడు. 'కంప్రెషన్ చాలా తక్కువగా ఉంది. మీరూ చూడండి' అని అక్కడ బెనర్జి చెయ్యిపెట్టి స్టార్టర్ తొక్కాడు బెనర్జికి ఏమీ తెలియలేదు. కాని తనూ ఇంజనీరే! తెలియదనటం నామోషి అయి "కొంచం తక్కువగానే ఉంది" అన్నాడు.

"మంచివారే కొంచెం తక్కువేమిటండీ బాగా తక్కువగా ఉంది. రింగు మార్పించాలి." అన్నాడు అతను బెనర్జి భుజంమీద తట్టి నవ్వేస్తూ.

"పెట్రోలు ఎన్ని మైళ్ళొస్తోందన్నారూ?" అని అడిగాడు.

"లీటర్‌కి పాతికమైళ్లు"

"గేజ్ చేశారా?"



"లేదు అమ్మినాయన చెప్పాడు

"కోసేసి ఉంటాడు. చాలా మందికి గేజ్ చెయ్యటం రాదు పైగా అన్నీ అబద్ధాలు చెప్తారు పోనీలెండి ఇరవై మైళ్లైనా వస్తుందనుకుందాం ఇంతకు ప్రైస్ ఎంత చెప్తున్నారు?"

"మూడు వేలు"


# మా దీపావళి కానుక

సొగసైన భాషలో, సొంపైన తెలుగు నుడికారంతో మీలో ఒకరుగా మీతో ముచ్చటిస్తున్నట్టు శ్రీ నార్ల "అత్తా కోడళ్ళు" నుంచి "కాకి కోయిల" వరకు "గొడుగుల" నుంచి "మతిమరపు" వరకు, "ఇడ్లీ దిగ్విజయం" నుంచి "కవుల ఢంకా" వరకు వ్రాసిన 42 వ్యాసాల సంపుటి

## కొత్తా - పాతా

వెల : పది రూపాయలు

ఈ పుస్తకం గురించి

"ఇవి 1935-1965 సంవత్సరాల మధ్య అప్పుడప్పుడు ఏదో ఒక తక్షణ ప్రేరణతో వ్రాసిన వ్యాసాలు. ఈ వ్యాసాలలో మొదటి పధ్నాలుగు పుస్తక రూపంలో వెలువడడం ఇదే ప్రథమం. తక్కినవి "మాటా - మంతీ", "పిచ్చా-పాటీ" అనే పేర్లతో 1951లో వెలువడ్డాయి. కొత్త వ్యాసాలతో పాటు పాతవి కూడా వున్నాయి గనుక ఈ సంకలనం పేరు "కొత్తా-పాతా"

నవోదయ పబ్లిషర్స్ విజయవాడ-2 గుంటూరు-2

# బంగారు రోజులు రచయితతో పరిచయం



మా అత్తవారు నందూరివారు, శ్రీవైష్ణవులు. అందుకని నేను మా ఆవిడతో "మీరు తమిళులకి దగ్గర చుట్టాలు" అంటాను. దానికావిడ "మద్రాసులో పుట్టిన మీరే తమిళులకి దగ్గర చుట్టాలు" అంటుంది.

"నువ్వీ యింట్లో అడుగు పెట్టాక ఈ యిల్లు రణరంగంగా మారింది" అని నేనంటే "పుట్టుకతోనే రెండవ ప్రపంచ మహాసంగ్రామాన్ని వెంటబెట్టుకొని వచ్చిన మీరు దేశాన్నే రణరంగంగా మార్చారు" అంటుంది. నేను మా ఊరైన విశాఖపట్నం గురించి మాటాడితే "పోమురూ! మరీ బడాయిలు, మీ తాతలది బందరుకదా! ఆ బడాయిలింకా పోలా!" అంటుంది. అల్లాఅని నన్ను తణుకు గురించి నోరెత్తనిస్తుందా అంటే అదీ లేదు.

"మా ఊరి జోలెందుకు మీకు!" అంటూ కళ్ళెర్ర చేస్తుంది.

"సివిలింజినీర్లంటే ఏమనుకున్నావ్? మా రోజుల్లో ఆడపిల్లలు పెంటపడేవారు" అంటే - "మీ వెంట, పాపం! ఎవరూ పడలేదేమో. మీరు మా బాటనీ డిపార్ట్మెంటు చుట్టూ ప్రదక్షిణలు చేసేవారు!" అంటుంది.

నేను, ఆవిడ ఉద్యోగరీత్యా బెంగుళూరులో ఉంటున్నామనటుంది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సులో సివిలింజనీరింగ్ శాఖలో ఏదులు, కాలువల విభాగంలో, అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉంటున్న నా పరువేంగాను!

నేను ఎప్పుడైనా ఆవేశంలో "నేను కథ వ్రాస్తాను తెల్సా!" అని భయపెడే "తెలియకేం! ఈ విజయలక్ష్మి వరించాకేగా, కథల విషయంలో విజయలక్ష్మి మిమ్మల్ని వరించింది. నేను ప్రోత్సహించకపోతే మీరు కథలు రాయగలిగేవారా! నేను ఇంటిపనుల్లోను, వంటలోను సహాయం చెయ్యబట్టీ, మన పిల్లల్నిద్దర్నీ ఆడించి పెట్టడంవల్లా కదా, మీరు కథలురాస్తున్నది. పైగా పన్నెండేళ్ళుగా కథలు రాస్తున్న మీకు "బంగారు రోజులు" మొదటి నవల. అందుచేత మరీ బడాయిలు కొట్టకండి!" అని ఝాడించేసిందో రోజు.

ఆఖరికి విసిగి "నిన్ను విడిచిపెట్టేసానంటే" నన్ను విడిచి, రెండేళ్ళపాటు విదేశం వెళ్ళలేక వెంటబెట్టుకుపోయిన మీరు నన్ను విడిచిపెట్టడమేమిటి! మీమొహం" అని కొట్టిపారేసింది.

నవల పంపితే "ఆంధ్రజ్యోతి" లో పరిచయం పడుతుంది. తిరుపు చించుకొంటే కాళ్ళమీద పడుతుంది.

ఉందుల వరాహ నరసింహ శర్మ

"సరే ... మూడువేలు చెప్తున్నారు.... ఎంత కిస్తారు?"

"మూడు వేలు."

"అది చెప్తున్న ఖరీదని మీరే ఒప్పుకున్నారుకదా!"

"అవును."

"ఇచ్చే ఖరీదెంత ? అని అడుగుతున్నాను."

"రెండూ ఒకటే."

"రెండూ ఒకటే ఏమిటండీ! ప్రపంచంలో ఇది ఎక్కడా లేదు. వచ్చిన వాడెల్లాగో బేరమాడకపోతాడా అని ఖరీదెక్కువ చెప్పడం మామూలే. మరో మాట చెప్పండి."

బెనర్జీ మొహమాటపడ్డాడు "ఒక వంద తగ్గించుకోండి."

"రెండువేల రెండొందలిస్తాను."

"ఆ ఖరీదుకు అమ్మను.

"చూడండి ఆఖరిమాట చెప్తున్నాను. రెండువేల అయిదువందలు చేసుకోండి. ఇంతకంటే వెస్పాకి ధర పలకదు. దీనికి ఇంజన్ పక్కనుంటుంది, తూకం సరిగ్గా ఉండదు, ఈ బండిలో ప్రమాదం ఎక్కువ. వీటిలో ఆక్సిడెంట్స్ ఎక్కువ, అవుతాయి అందుకని లాంబ్రెట్టాకున్న ఖరీదు వీటికి లేదు.... పెయింటింగిసుక పోయినట్టుంది.... ఏమన్నా ఆక్సిడెంట్స్ చేశారా!" అంటూ ఊదరకొట్టేశాడు.

బెనర్జీ నిజానికి ధర అంత కంటే ఉండదేమో అని అనుమానించాడు. ఈ సారి వచ్చినవాడు ఇంతకూడా ఇవ్వడేమో లేక అసలు రానేరాడేమో అని భయపడ్డాడు. బెనర్జీ ఒప్పుకున్నాడు, స్కూటర్ అమ్మకైపోయింది.


"చూశారా? చెప్పే ధర వేరు. ఇచ్చే ధర వేరు" అంటూ కొన్న అతను స్కూటర్ తీసుకువెళ్ళిపోయాడు.

## 34

యూనివర్సిటీ అంతా కోలాహలంగా ఉంది. ఎగ్జిబిషన్ మొదలైంది. ఊళ్ళో ఉన్న విద్యార్థినులు, వాళ్ళతోపాటు విద్యార్థులు అందరూ ఆ ఎగ్జిబిషన్ జరిగి నన్నాళ్లు అక్కడే ఉన్నారు. పలకరించుకోడాలు, గుండెలు ఝల్లు మనడాలు, బెదురుతీరి చిరునవ్వులు నవ్వుకోడాలు అయిపోయి బ్రూక్ బాండ్ వారు పెట్టిన టీ. కాఫీ స్టాల్‌లో కలిసి టీ తాగడంద్వారా పరిచయాలు పెరిగిపోయాయి యూనివర్సిటీ అమ్మాయిలు కొందరు ఇంగ్లీషు డిపార్టుమెంటు లోపల, మరి కొందరు ఎకనామిక్స్ డిపార్టుమెంటు దగ్గర, ఇంకొందరు బాటనీ డిపార్టుమెంటు చుట్టుపక్కల సర్దుకున్నారు. లోపల ఏం ఎగ్జిబిట్ చేస్తున్నారన్న దానికన్నా ఎగ్జిబిట్ దగ్గర ఏ అమ్మాయుందో ఆ పిల్లనుబట్టి జనం పోగవుతున్నారు. మరి కొంతమంది నాలుగైదు టికెట్లు కొనుక్కొని అందమైన ఆడపిల్లలెవరైనా తోడు తీసుకురాకుండా ఎగ్జిబిషన్ చూడ్డానికి ఊళ్ళోనుంచి వస్తే వాళ్ళు ఏ డిపార్టుమెంటుకి వెళ్తే వాళ్ళ వెనుక అదే డిపార్టుమెంటుకు వెళ్తూ అక్కడున్న వాలంటీర్ల చేత "ఇదివాళ మూడోసారి మీరు మా డిపార్టుమెంటుకి రావటం" అనిపించుకుంటున్నారు.

"ఆ నల్ల వోణీ పిల్ల నాదిరోయి నువ్వు కాస్తేపసింటా ఉండు" అంటూ వాలంటీరు వాళ్ళకి నచ్చిన వాళ్లు తెలిసిన వాళ్ళు వచ్చే సరికి రంగంలోకి దిగిపోతున్నారు.

రమ, ఉమని గిల్లింది. ఉమ "ఏమిటి!" అన్నట్టు చూసింది. "ఆ నల్ల ఫాంట్ తెల్ల చొక్కా కుర్రాడు మన సెక్షన్‌కి రావటం ఇవాళ అయిదోసారి. మా బస్సులో నే వస్తాడు నాకు విసినికట్టి" అంటూ రమ గర్వంగా చెప్పుకుంది, "అతను నా కోసం




వసే తనకోసం అనుకుంటోంది రమ" అనుకుంది ఉమ.

'ఇదేమిటండీ?" అని తెలిసినవే అబ్బాయిలు అడిగి అడిగి మళ్ళీ మళ్ళీ అమ్మాయిలచేత చెప్పించుకుంటున్నారు.

"ఇది... ఇది" అంటూ చూడానికి వచ్చిన అమ్మాయిలు తెలుసుకొని మొత్తుకుంటున్నా వినకుండా వాళ్ళని కేకేసి అబ్బాయిలు ఉత్సాహంగా చెప్పేస్తున్నారు

జూదం ఆడదల్చుకున్నవాళ్లు స్టాటిస్టిక్స్ వాళ్ల 'ఛాన్స్' గురించి ఎప్పున్న ఉపన్యాసం పెడచెవిని పెట్టేసి ఎడాపెడా ఆడేసున్నారు "ఆడింది చాలు జరగండి" అంటూ వాలంటీర్లు గోడవపెడ్తున్నారు.

కొందరు సర్వజ్ఞులు ప్రతీ ఎగ్జిబిట్ దగ్గరకు వెళ్ళి అదేమిటో వాలంటీర్లను చెప్పనీయకుండా "ఇది ... ఇదికదూ" అంటూ చెప్పేసుకుంటూ ముందరికి పోతున్నారు.

మేష్టరు మరీ విద్యార్థులంత బరితెగించకుండా. కాస్త దూరంనుంచి చైలు, కోట్లు వేసుకుని పోజులు కొడ్తున్నారు అధికార్లకి తామే స్వయంగా దగ్గరుండి చూపిస్తున్నారు.



ఇంజినీరింగ్ వాళ్ళకి పెద్దగా ఎక్విప్మెంటు లేదు. ఉన్న మెషీన్సు పెట్టారు. వాళ హాస్టల్స్ తాలూకు మోడల్స్ పెట్టారు. డామ్ మోడల్స్ పెటారు. అన్నిట్లోకి ఒక మాట్లాడే కుక్క ప్రజల్ని ఆకర్షించింది. అది విశ్వనాధం పెట్టాడు, ఆ కుక్క బొమ్మ అడిగిన ప్రశ్నలకి జవాబులు చెప్తుందిట అని తండోపతండాలుగా జనం ఆ కుక్కని చూడ్డానికి వస్తున్నారు.

"ఇదేమిటి?"

"పెన్ను"

"నా చొక్కా రంగు."

"ఎరుపు."

"నా పేరేమిటి?"

"కృష్ణారావ్."

ఇందులో కొన్ని ప్రశ్నలు వాలంటీరే కొత్త వేషాలలోవచ్చి అడుగుతున్నారు. జవాబు చెప్పేవాడు దూరంనుంచి చూసే ఏర్పాటుంది. క్రమంగా ఆ కుక్కకి మహత్యం ఉన్నట్లు ప్రచారం జరిగింది. కొబ్బరికాయలు కొట్టడం డబ్బులు వెయ్యటం మొదలు పెట్టారు.

"నాకుద్యోగం వస్తుందా?" "నా కూతురు పెళ్ళెప్పుడవుతుంది?"

"మా అబ్బాయి పరీక్ష ఈసారైనా పాస్ అవుతాడా?"

ఇల్లాంటి ప్రశ్నలు వెయ్యటం మొదలు పెట్టారు. అక్కడ క్యూ మరీ పెద్దదయి మనుషులు తిరుపతిలోలాగా తమ వంతు కోసం గంటలు గంటలు నిలబడటం సాగించారు. మొదటో సరదాగ ఉన్నా చదువుకుని కూడా అశాస్త్రీయంగా ఆలోచిస్తున్న ప్రజానీకాన్ని ఆడవారిని, వాళ్ళ బలహీనతలనాధారంగా చేసుకుని మోసగించటానికి మనస్సు ఒప్పుకోక విశ్వనాధం అదెలా పనిచేస్తోందో వివరించి చెప్పటం మొదలు పెట్టాడు.

"అంతా మోసంట...." "అలాంటి మోసమేదో ఉందని ముందు నుంచి అనుమానిస్తూనే ఉన్నాను" ఇల్లా తలాఓ అభిప్రాయం వ్యక్తం చేసూ గుంపు కరిగిపోయింది. ఎప్పుడైతే కుక్క మహత్యం అబద్ధం అని తేలిపోయిందో అక్కడకి జనం ఆపే రాలేదు.

"దేశంలో మహాత్ములదే ఉన్నత స్థానం. శాస్త్రందే సాధారణ స్థానం. శాస్త్రజ్ఞులు కూడా మహాత్ముల వెంటపడే దేశం మనది" అనుకుంటూ విశ్వనాధం బాధపడ్డాడు.

బెనర్జీ ఈ చుట్టుపట్ల లేడు. మొత్తం ఏర్పాట్లు చూసుకుంటూ హడావిడిగా తిరుగుతున్నాడు. ఎప్పుడైనా కాస్త తీరుబడి దొరికితే మాథమాటిక్స్ డిపార్ట్మెంటుకి పరిగెత్తేవాడు. అక్కడ రుక్మిణి "సమస్యలతో ... రణం' పెట్టింది. మొదటసారి పెట్టిన సమస్యలకి సమాధానాలు తెలుసుకుని వెళ్ళేసరికి సమస్యలు మారిపోయాయి. రెండోవాడికి జవాబులు తెలిసేసరికి మూడో తోరణం పెట్టింది రుక్మిణి. అన్ని తోరణాలు కడుతున్న రుక్మిణిని చూసుంటే బెనర్జీకి ముచ్చటవేసింది. గర్వం కలిగింది. "రుక్కూ! నువ్వు నాకంటే తెలివైనదానివి. నువ్వు నా కొక్కటో యే భార్యవన్న ఆలోచన నాకు గర్వం కలిగిస్తోంది.' అన్నాడు బెనర్జీ ఆ సందర్భంలో.

రోజూ రుక్మిణిని బెనర్జీ కాఫీకి తీసుకుపోయేవాడు. వాళ్ళుతిరిగి వచ్చేసరికి కనీసం గంటయ్యేది. ఈ లోపల ఎగ్జిబిషన్ చూడటానికి వచ్చిన జనం "ఇక్కడెవరూ లేరా అండీ?" అంటూ అడిగితే "లేరు" అని చెప్పటం ఇష్టంలేక. ఆ డిపార్టుమెంటులో మేషరే నిలబడి వాటిని బోధపర్చాడు. అయితే రోజుకి రెండు సార్లు చొప్పున రెండ్రోజుల్లో నాలుగు సార్లు అయ్యేసరికి, రుక్మిణి. బెనర్జీల సమస్యతో, రణం తప్పదని తేలుకుని ఆ ఉపాధ్యాయుడు.

'ఏమిటమ్మా! ఆ తిరుగుళ్లు! ఆ కాడికి తొందరగా పెళ్ళి చేసుకోరాదూ! పెళ్ళి నిశ్చయం అయిందని కూడా చెప్పికదా! నీకేమైనా రాయటానికి సిగ్గైతే నాకు చెప్పు నీ పెద్దవాళ్ళకి రాసాను"అన్నాడు కోపంగా.

"పెళ్ళయాక రొమాన్సేమిటి మాష్టారూ? రొమాన్సేమన్నా ఏదిసే ఆ పెళ్ళయేదాకే! అందుకే మిరుచూస్తూ, చూడనట్టు ఊరుకుంటే... మా తిప్పలు మేం పడ్తాం" అని బతిమాలాడు బెనర్జీ


"రోజుకి పది నిమిషాలైతే పరవాలేదు. కాని మరీ ఇంత పేపా? పోనీ నువ్వు ఇక్కడే నిలబడు అంతేగాని ఆ అమ్మాయిని పట్టుకుపోకు!" అన్నాడు మేష్టరు కాస్త ఉదారంగా.

మిగిలినరోజులు బెనర్జీ మాథమాటిక్స్ డిపార్ట్మెంటులో పొద్దున్నో రెండుగంటలు సాయంత్రం ఓరెండుగంటలు నిలబడుతూ వచ్చాడు. చివరిరోజుకి అన్ని తోరణా

సమాధానాలు కంఠస్థం వచ్చాయి బెనర్జీకి. అందుకని రుకీ జీవి ఎక్కికి తప్పుకుని తనే అందరికీ విడమర్చి చెప్పటం మొదలు పెట్టాడు.

# 35

ఇంజినీరింగ్ కాలేజి జీవితంలో ఎడ్యుకేషనల్ టూర్ ఒక పెద్ద అనుభవం. అందులో చూసిన సాంకేతిక విషయాల కన్నా కలిగే ప్రపంచజ్ఞానం ముఖ్యమైంది. విద్యాంతంలో దేశాటన చాలా ముఖ్యాంశం. ఈ టూర్‌కి రైల్వే కన్సెషన్ ఉంటుంది.



అందుకని ఒక నెల పాటు విద్యార్థులు డామ్స్, హార్బర్స్, సూయేజి ట్రీట్‌మెంట్ వర్క్స్, సిటీ వాటర్ సప్లై సిస్టమ్స్ చూస్తూ దేశాటనం చేస్తారు. చాలా మంది కది దేశంలో ఆంధ్ర రాష్ట్రం కాకుండా వేరే రాష్ట్రాలున్నాయని అక్కడ కూడా మనుష్యులుంటారని తెలిసివచ్చే కాలం.

ఆ రోజు సివిలింజనీరింగ్ ఫైనలియరు విద్యార్థులు ఉత్సాహంగా ఉన్నారు. టూరుకి తీసుకువెళ్ళే మేష్టరుగారు టూర్ గురించి మాటాడ్తామన్నారు. అందుకని ఆయన రాక కోసం వెయ్యి కళ్ళతో ఎదురు చూశారు. "ఆయన రాగానే ఎటువేపు వెళాం? అని అడుగుతారు. అప్పుడు మనమంతా ఉత్తరం వేపు అందాం" అని కూడ బలుక్కున్నారు. కాని ఆయన "సౌత్ వేపు వెళ్దాం ఈ ఏడు" అన్నారు. కుర్రాళు ఘొల్లుమన్నారు. వాళ్ళకి ఢిల్లీ, కలకత్తా, బొంబే వెళ్ళాలని ఉంది. అందుకని చెవులు కొరుక్కోటం మొదలుపెట్టారు. గుసగుసలు మొదలయ్యాయి. "ఏమిటీ శబ్దం" అని మేష్టరు బెనర్జీని అడిగాడు.

"మా కందరికీ నార్త్‌కి వెళ్ళాలనిఉంది" అన్నాడు బెనర్జీ.

"నాకు సౌత్‌కు వెళ్ళాలని ఉంది. లాస్టియరు నార్త్‌కి తీసుకువెళ్ళాను. అక్కడ తిండీ తిప్పలూ కష్టం. ఇప్పుడు చెప్పండి ఎంతమందికి నార్త్‌కి వెళ్ళటం ఇష్టమో?" అన్నాడాయన.

"అందరికీను" అన్నాడు బెనర్జీ.

"నువ్వెందుకు అందరి తరపున మాట్లాడావు. నార్త్‌కి వెళ్ళదల్చుకున్నవాళ్లు చేతులెత్తండి" అన్నాడు మేష్టరు

విద్యార్థులకి మేష్టరుకి కోపం తెప్పించే ధైర్యం లేకపోయింది. బెనర్జీ విశ్వనాథం చేతులెత్తారు, అది చూసి కృష్ణారావు చెయ్యెత్తాడు. అది చూసి మిగిలిన వాళ్ళు చేతులెత్తారు. జునార్కరాచారి, మరో ఇద్దరు తప్ప అంతా ఎత్తారు. మేష్టరు తన అభిప్రాయానికి వ్యతిరేకంగా అందరు విద్యార్థులు చెయ్యెత్తేసరికి ఏమనాలో తెలియక ఒక సంధి మార్గం సూచించాడు. "కలకత్తా, మద్రాస్, బొంబాయి, హైదరాబాదు, మద్రాసు, బెంగుళూరు మైసూరు చూద్దాం" అన్నాడు. విద్యార్థులు ఒప్పుకున్నారు.

ఒక బోగీబోగీ అంతా రిజర్వ్ చేయించుకున్నారు. అందులో డెభ్భైనాలుగు పెట్లుంటే అన్నింటికీ డబ్బు కట్టారు. అందుచేత ఏ ఊళ్ళోను హోటలు ఛార్జీలు పెట్టుకోక్కర్లేకుండా బోగీలోనే ఉండవచ్చునని వీళ్ళు ఆగిన ఊళ్ళో బోగీ విడదీసాని మళ్ళీ బయల్దేరే రోజున రైలుకు తగిలిస్తారని మేష్టరు అన్నాడు. టూర్‌కోసం విద్యార్థులు కోటు కుట్టించుకున్నారు. పైలు కొనుక్కున్నారు. అనుకున్న రోజుకి ప్లాట్‌ఫారమ్ మీదకి చేరారు.

వీడ్కోలివ్వటానికి వచ్చిన తండ్రులు హితబోధలు చేస్తుంటే, స్నేహితులు "బొంబే రెడ్‌లైట్ ఏరియా ఫలానా చోటుంది. కలకత్తాలో మెట్రో సెంటర్ దగ్గిరగా ఉంటుంది" లాంటి టిప్స్ ఇస్తున్నారు. బోగీ రైలు రావటానికి ముందే ప్లాట్‌ఫారమ్‌కి ఒక కొనకి వచ్చి ఆగింది.

రెండు చిన్న పెట్టెలు. ఒక పెద్ద పెట్టె ఉన్నాయి. మేష్టరు ఓ చిన్న పెట్టెలో ఎక్కాడు. అందులో ఎక్కటానికి విద్యార్థులెవరు ఇష్టపడలేదు. జునార్కరాచారి మరో కొన్ని పకోడీలు అందులోకి ఎక్కాయి మిగిలిన వాళ్ళు మిగతా వాటిలో సర్దుకున్నారు. బెనర్జీ విశ్వనాథం, కృష్ణారావు రెండో చిన్న పెట్టెలో మరి ఆరుగురితో కలిసి ఎక్కారు.

దేస్కాలర్స్ తాలూకు పెద్దలు "కిటికీ దగ్గర కూర్చోకు. అర్ధరాత్రి వరకు రోడ మీద తిరగకు. డబ్బు జాగ్రత్త" అని పిల్లల్ని హెచ్చరించి ఆ పైన వాళ్ళ పిల్లల్ని మిగతా విద్యార్థులకి జాగ్రతగా చూడమని చెప్పారు. అప్పు చెప్పడాలు సంతృప్తికరంగా పూర్తికాకుండానే రైలు కదిలింది.

రైలు విజయనగరంలో ఆగింది. అందరు పోలోమని రైలుదిగి, మిగిలిన పెట్టెలన్నీ సర్వేచేసి అందమైన అమ్మాయిలున్న పెట్టెల్ని నోట్ చేసుకున్నారు. అక్కడ్నుంచి రైలాగిన చోటల్లా ఆ పెట్టెల వేపు పరిగెత్తటమే. కృష్ణారావు ఏకంగా నిర్మొహమాటంగా ధైర్యంగా అక్కడే మకాం పెట్టేయడం మొదలుపెట్టాడు.

బాలాసూర్ స్టేషన్లో పెట్టిన భోజనంలో పెరుగులేదు విద్యార్థులు గొడవచేసారు. మరి నార్ నార్ అన్నారు, అని మేష్టరు ఒప్పి పొడిచాడు. దారి పొడుగునా సెనగ దాలు అమ్మేవాళ్ళే. విద్యార్థులు ఎగబడి తిన్నారు పొద్దున్న రైలు పూరీ చేరింది. స్నానాలు చేసుకుని గుడికి వెళ్ళారు వెంట పడిన పండాల్ని తప్పించుకుని దేవాలయం మీదున్న బూతు బొమ్మలన్నీ తాపీగా చూశారు బెనర్జీ వాటిని చాలా ఆశ్చర్యంగా చూశాడు.

"ఏంటి బెనర్జీ! మరీ లొట్టలేసుకు చూస్తున్నావ్" అంటూ కృష్ణారావు వచ్చాడు.



"ఎందుకు చెక్కారంటావ్ ఇలాంటి బొమ్మలు?" అని అడిగాడు బెనర్జీ.

"నీలాంటి అమాయకులు చూసి నేర్చుకుంటారని" అన్నాడు కృష్ణారావు

"పూర్వం దేవాలయాలు ఎడ్యుకేషనల్ సెంటర్స్ ఇప్పుడిప్పుడు అందరు అంటున్న సెక్స్ ఎడ్యుకేషన్ ఇంపార్టెన్స్ ఆరోజుల్లోనే మనవాళ్ళు గుర్తించి ఉండవచ్చు." అన్నాడు విశ్వనాథం.

రెల్లో పడుకున్న బెనర్జీకి ఆ బొమ్మలే కలల్లోకి వచ్చాయి. రైలు కలకత్తా చేరింది. హౌరాబ్రిడ్జి చూసుకుని, పార్క్‌కి వెళ్ళారు. ఆ మర్నాడు కుర్రాళ్ళని కలకత్తా చూడమని మేష్టరు వదిలేశాడు. ఆయన, జునార్కరాచారి, కాళీఘాట్, దక్షిణేశ్వర్ చూడటానికి వెళ్ళాడు. బెనర్జీ వాళ్ళు విక్టోరియా మెమోరియల్ మెట్రో సెంటర్ చూడ్డానికి వెళ్ళారు విక్టోరియా మెమోరియల్ చూస్తుంటే ఆ క్రితం సంవత్సరం జియాలజీ మేష్టరు, "తాజ్‌మహల్, విక్టోరియా మెమోరియల్ ఒకే రాయితో కట్టారు. అయితే తాజ్‌మహల్‌కున్న అందం రెండో దానికి లేదు, షాజహాన్‌కి ముంతాజ్ మహల్ అంటే ఉన్న ప్రేమ కర్జన్‌కి విక్టోరియా అంటే లేదు" అనటం గుర్తుకు వచ్చింది.

మెట్రో సెంటర్ దగ్గర కృష్ణారావు కొత్త కార్యక్రమం మొదలుపెట్టాడు. జన సమ్మర్దంలో అమ్మాయిల కెదురుగా ఎళ్ళి డాష్ కొట్టడం పక్కనుంచి రాసుకుపోడం అతను చేసి చూపిస్తూ ఉంటే మిగిలిన అబ్బాయిలు చూసి నేర్చుకున్నారు. బెనర్జీకి ఉత్సాహం వచ్చింది. విశ్వనాథం వారించాడు. ఆ క్షణంలో బెనర్జీకి రైలు స్టేషన్‌లో వీడ్కోలివ్వటానికి వచ్చిన రుక్మిణి గురుకు వచ్చింది. ఆ మొహం దీనంగా ఉంది. "నన్నన్యాయం చెయ్యకండి" అంది. బెనర్జీ లోంచి తెల్లచొక్కా బెనర్జీ బయటకు వచ్చి బెనర్జీని ఛెడామడా చీవాట్లు వేశాడు.

రైలు హీరాకుడ్ డామ్ మీదుగా బొంబాయి చేరుకుంది. దాదర్ సూయేజి వర్క్స్ చూశారు. పోర్టు చూశారు. ఆయిల్ రిఫైనరీ చూశారు. ఆ మర్నాడు మళ్ళీ కుర్రాళ్ళకి ఆటవిడుపు. కృష్ణారావు "రెడ్ లైట్ ఏరియా" ఎక్కడో చూసివచ్చి విశ్వనాథానికి బెనర్జీకి చూపించాడు. బెనర్జీకి చూసిన వింత నచ్చలేదు. "పైగా 'అక' లేస్తోంది" అన్నాడు. అతనికాంధ్రదేశం విడిచాక గోంగూర పచ్చడి కడుపులో పడక ఏమీ సయించటంలేదు. కాని ఆకలి దంచేస్తోంది.

"ఇంకా నయం ఇక్కడేమన్నా తిన్నా వంటే జబ్బులు పట్టుకుంటాయి జాగ్రత్త" అని భయపెట్టాడు కృష్ణారావు.

అక్కడనుంచి హైదరాబాద్ వచ్చారు. వాటర్ సప్లై వర్క్స్ చూశారు. సాలార్ జంగ్ మ్యూజియమ్ చూశారు. అక్కడ నుంచి నాగార్జున సాగర్ చూసి వచ్చారు. మళ్ళీ రైల్లో మద్రాసు చేరుకున్నారు. మద్రాస్‌లో బెనర్జీ క్లాసువాళ్ళంతా షూటింగ్ చూస్తామన్నారు. బెనర్జీ వాళ్ళ వాళ్లు ఎవరో సినిమా తీస్తుంటే వాళ్ళ అనుమతితో షూటింగ్ చూడటానికి వెళ్ళారు. కృష్ణారావు అక్కడున్న ఎక్స్‌ట్రాలను చూస్తూ హడావిడిపడటం మొదలుపెట్టాడు.

అక్కడక్కడ వాళ్ళ వంతుకోసం రంగులు వేసుకుని నిద్ర పోతున్న హాస్య నటులు, చమటతో తడిసిపోయిన హీరో హీరోయిను, చెప్పిన డైలాగే పదిసార్లు చెప్పటం చూస్తుంటే సినిమా అంటే ఉన్న గామర్ అంతా ఐదు నిముషాల్లో అందరికీ ఇంకిపోయింది. హీరో హీరోయిన్లు బాగా తాగున్నా, అలవాటుకొద్దీ నటించి పారేస్తున్నారు అని చెప్పాడు కూడా తీసుకు వెళ్ళినవాడు. ఆ వాతావరణం ఎందుకో బెనర్జీకి విసుగు కలిగించింది. అక్కడ అందరు కృష్ణారావులాగా అసభ్యంగా మాట్లాడుతున్నట్టే అనిపించింది. షూటింగ్ చూడటం ముచ్చట తీరాక మెరీనా బీచ్ చూసుకుని రాత్రి బెంగుళూరుకి బయల్దేరారు.

బెంగుళూరులో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, లాల్ బాగ్, కబ్బన్ పార్క్ చూసుకుని ఆ రాత్రి వేరే బోగీలో మైసూర్ వెళ్ళారు. మైసూర్లో మనిషికి అయిదు రూపాయిలిస్తే బస్సువాళ్ళే అన్నీ చూపించి మళ్ళీ స్టేషను దగ్గర దింపుతామన్నారు. సరేనని అల్లాంటి బస్సులో బయల్దేరారు.

బృందావనంలో అందమైన అమ్మాయిలు ఈడైన అబ్బాయిల్తో హనీమూనకి వచ్చి చేటా పట్టాలు వేసుకుని కలల్లో తేలిపోతూ సీతాకోక చిలకల్లా తిరుగుతున్నారు. అది చూస్తుంటే పంచరంగుల కల వచ్చింది బెనర్జీకి. అందులో రుక్మిణి తనూ బృందావనంలో పాటలు పాడుతూ డాన్స్ చేస్తున్నారు.

ఇంజినీరింగ్ కాలేజీ వాళ్ళలాగానే మంగుళూరు నుంచి ఆడపిల్లలు టూర్‌కి వచ్చారు. వాళ్ళకి కృష్ణారావు మరికొందరు



డాష్‌లు కొట్టటం మొదలుపెట్టారు. పదిమంది చేతులు పట్టుకుని వెళ్ళటం. ఒకరిద్దరు ఆడపిల్లలు విడిగా కనిపించగానే రెండుగా విడిపోయి మధ్యలో వాళ్ళకి దారివ్వటం, వాళ్లు సరిగ్గా మధ్యగా పోతే చుట్టుముట్టి నొక్కివేయటం మొదలుపెట్టారు. యువతీ స్పర్శ సుఖం వాళ్ళని వెర్రెక్కించేసింది. ఈ హడావిడిలో ఒక పెళ్ళి బృందంలోని అమ్మాయినిద్దర్ని వీళ్లు మరీ ఏదో మోటుగా చెయ్యటం, ఆ పెళ్ళివారు వీళ్ళని తన్నటం జరిగింది. ఊరుకాని ఊరు, భాషరాదు. ఏమంటే ఏం తంటావో అని మిగిలిన విద్యార్థులు చూస్తూ ఊరుకున్నారు. మేష్టరుకూడా కల్పించుకుంటే ఎక్కడ యూనివర్శిటీ పేరు బయటికి వస్తుందో అని నోరు మూసుకున్నాడు, చూస్తూ ఉన్నవాళ్లే కాస్సేపయ్యాక "బిడిరి బిడి" అని ఎడిపించారు.

కృష్ణారావుతోపాటు ఉత్సాహం పుంజుకున్న ఎడిమందికి కూడా జీవితంలో మళ్ళీ మర్చిపోని పాఠం నేర్చుకున్నారు.

టూర్ పూర్తయి రైలు విశాఖపట్నం చేరుకుంది. బెనర్జీ ఆ సాయంత్రం గదర్ల్స్ హాస్టలుకి వెళ్ళాడు, నెల్లాళ్ల తర్వాత బెనర్జీని చూసినందుకు రుక్మిణి. రుక్మిణిని చూసినందుకు బెనర్జీ సంతోషించారు, కలిసి బీచికి వెళ్ళి ఇసుక తిన్నెలమీద కూర్చున్నారు. చంద్రుడు ఉదయించాడు.

"ఇండియా అంతా తిరిగి అన్నీ చూసేశారుకదా అని నాకు చూపించటం ఎగకొట్టకూడదు అబ్బాయిగారు" అంది రుక్మిణి.

"ఛ ఛ! అలా చస్తే చెయ్యను. అయినా ఆ బృందావనం. మెరీనా బీచి నీతో వెళ్ళేనే




Bapu

ఆశో." అన్నాడు బెనర్జి రుక్మిణి సంతోషించిం.

"అక్కడే అందమైన అమ్మాయిని చూసినా నువ్వే గుర్తుకు వచ్చావ్" అన్నాడు.

"నేనే కాకుండా మీకు ఇంకా కొందరు అమ్మాయిలు అందంగా కన్పిస్తారన్న మాట" అంది ఉడుక్కుంటూ.

"నేనన్నది అదికాదు. అయినా నేను వాళ్ళకేసి చూడలేదు కదా!"

"చూడకుండా వాళ్ల అందమైన వాళ్ళని ఎల్లా తెలిసింది"

వాళ్ల అందమైనవాళ్లు - కారు."

"మరి వాళ్ళను చూస్తే నేనెల్లా గుర్తుకు వచ్చాను!"

"బావుంది" అన్నాడు బెనర్జి. బెనర్జి కోపం చూస్తే రుక్మిణికి ముద్దు వచ్చింది. నవ్వేసింది.

"ఈ యేడు చివరి యేడుకదా-బాగా చదవాలి" అంది.

"బాగా చదువు"

"మీరో"

"మాకు చదవాల్సిన దానికన్నా చెయ్యాల్సిన పనులెక్కువ"

"తొందరగా చెయ్యండి"

"అలాగేనండి"

ఇద్దరు నవ్వారు. చంద్రుడు నవ్వాడు. సముద్రంలో కెరటాలు నవ్వాయి. లైటు హౌసు ఫక్కున నవ్వింది.

## 36

చివరి యేడాది చివరికి వచ్చింది. అందరి మొహాలమీద గడ్డాలు, మీసాలు మొలుస్తున్నాయి గియ్యాల్సిన డ్రాయింగ్ షీటు మేట్లు పడుతున్నాయి. అందరు గదుల్లో ఇటో పుస్తకాల బొత్తి, అటో పుస్తకాల బొత్తి. దానిమీద ఓ గాజుపలక దాని కిందో 60 వాటబల్బు. గాజు పలక మీద ఎవరో గీసిన డ్రాయింగ్ షీటు. దానిమీద ఓ తెల్లని డ్రాయింగ్‌షీటు జి. ఫ. యింగ్ పరిక రాళ్ళన్నా అమర్చుకున్నారు. ఈ పద్ధతిలో ఎవరో గీసిన డ్రాయింగ్ షీటును మరో కరు ట్రేస్ తియ్యవచ్చు. రాముల వారి పట్టాభిషేక సమయంలో అందరు పాల బిందెలు నిశ్చపోసిన కథ వాళ్ళకి తెల్సు. ప్రతి వాళ్ళు అవతల వాళ్ళు బొమ్మగీసారు మనం ట్రేస్ తీదాం అని కూర్చుంటే. అవదుకదా! అందుకని పున్న పనిని తలా కొంచెం పంచుకున్నారు అందరు పూర్తికి తలా ఒక ఒరిజినల్ డ్రాయింగ్ విరాళం ఇచ్చారు. యజ్ఞం దీక్ష సాగింది. పరీక్షలు వారం రోజుల్లోకి వచ్చే సరికి డ్రాయింగులన్నీ సబ్మిట్ చేశారు.



పరీక్షలు వచ్చాయి. జునార్కరాచారి హడావిడించుతున్నాడు. కృష్ణారావు మరో విధంగా హడావిడి పడటం మొదలు పెట్టాడు. ఏ పుస్తకానికీ నామరూపాలు పోల్చుకోలేనంతగా చింపి పోగులు పెట్టాడు. స్లిప్పులు తయారు చేసుకున్నాడు.

పరీక్షలకి రేపు చివరి రోజనగా యముడు వాచర్‌గా వచ్చాడు. వచ్చినవాడు ఊరుకోకుండా కృష్ణారావుని పట్టుకున్నాడు. కృష్ణారావు డిబార్ అవుతాడని తెలిసి అందరు బాధపడ్డారు. "మీ అందరికీ విద్యార్థి దశ ముగిసింది. నాకు మరో మూడేళ్లు పొడిగించబడింది. దేవుడు కరుణామయుడు" అన్నాడు కృష్ణారావు. ప్రాక్టికల్స్ అయ్యేవరకు ఉండకుండా కృష్ణారావు హాస్టల్ వదిలేశాడు. కృష్ణారావు లేకపోవడం బెనర్జి విశ్వనాధాలను ఎక్కువగా బాధపెట్టింది.




నాలుగు సంవత్సరాల చదువు పూర్తయింది. తనకి ఈ కాలేజికి ఋణం తీరిపోయిందని బెనర్జి బాధపడ్డాడు తను ఇక్కడ నిలదొక్కుకోలేనేమో అన్న అనుమానంతో వచ్చాడు తన వేళ్ళక్కడ బాగా పాతుకుపోయాయి ఇప్పుడు వాటిని పెకలించుకుని వెళ్ళిపోవాలి.

"బాధగా లేదూ!" అని అడిగాడు బెనర్జి విశ్వనాధాన్ని. "ఉంది. కాని మా అన్నయ్యను డబ్బు కిబ్బంది పెడ్తూ చదువుకునే రోజులు అయిపోయినందుకు సంతోషంగా కూడా ఉంది" అన్నాడు విశ్వనాధం

మిత్రులందరిదగ్గర సెలవు తీసుకున్నాడు. చివరి రోజున హాస్టల్స్ మధ్య, బీచిలో పిచ్చిగా తిరిగాడు. బంధాలు తెంచుకోవటం అంత సులువుకాదు అనుకున్నాడు. దిగులుగా రైలు స్టేషన్‌కి చేరుకున్నాడు. అక్కడ రుక్మిణి బెనర్జికోసం ఎదురు చూస్తోంది. రుక్మిణిని చూడగానే బెనర్జి దిగులు మర్చిపోయాడు. ముందు గడప బోయే సంతోషపు దినాలు తల్చుకున్నాడు. రైలుస్టేషన్ దగ్గర తనకోసం ఎదురు చూసున్న రుక్మిణిలో తను ఆఫీసు నుంచి ఇంటికి వచ్చేటప్పటికి ఎదురుచూసే గృహిణి రుక్మిణి పోలికలు కనిపించాయి. మెల్లిగా ఇంజనీరింగ్ కాలేజిని, విశ్వనాధాన్ని మరిచి పోయాడు.

విశాఖపట్నం వచ్చినప్పుడు తోడబుట్టిన వాడితో వచ్చాడు. వదిలేటప్పుడు తోడు నీడతో వదుల్తున్నాడు. రైలు కదిలింది. కొత్త ప్రయాణం మొదలైంది.

* * *

మనవి : మీరు పి. జి. ఓడ్ హౌస్ వ్రాసిన "మైక్ ఎట్ రైకిన్" చదివి ఉంటారు. మరికొందరు వ్రాసిన "స్కూల్ డేస్" చదివి ఉంటారు. అప్పుడు మీ మనస్సులో మీ చదువుకునే రోజులు విష్ణుచక్రంలా తిరిగి ఉంటాయి-నాకూ తిరిగాయి! చదువుకునే రోజులు ఆ బంగారు రోజులు. తిరిగిరావు అనిపించింది. ఆ జ్ఞాపకాలే ఈ రచన. కొన్ని సంఘటనలు మీరు చదువుకునే రోజుల్లో జరిగినట్లు మీకనిపించవచ్చు. అది మీ తప్పుకాదు. అల్లాంటి సంఘటనలు ప్రతి సంవత్సరం జరుగుతాయి. ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నవారికి ఈ పునరావృతం సంగతి బాగా తెలుసు. విద్యార్థులు మాత్రం వాళ్ళ బాచ్‌కే అల్లాంటి అనుభవాలు పరిమితం అనుకుంటారు. ★

(సమాప్తం)